




ESTD: 1999

www.voodayam.com

# వుదయం






ఆదిలాబాద్ | 13-01-2026 మంగళవారం | సంపుటి : 13 | సంచిక : 241 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar, Guntur & Warangal

Follow us on

# డీఏ ఫైలుపై సీఎం సంతకం

## ఒక్కొక్క ఉద్యోగికి రూ. కోటి ప్రమాద బీమా



**వుదయ, హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగులకు పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం తీపికబురు చెప్పారు. వారికి సంబంధించిన డీఏ ఫైలుపై ఆయన సంతకం చేశారు. ఆ వెంటనే జీవో అధికారికంగా వెలువడింది. అంతేకాకుండా, ప్రతి ఉద్యోగికి రూ. కోటి రూపాయల ప్రమాద బీమా కల్పిస్తున్నామని, పదవీ విరమణ పొందే వారికి ఇచ్చే బెనిఫిట్స్ కూడా త్వరలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి అమలు చేసే అసలైన సారథులు ఉద్యోగులేనని రేవంత్ రెడ్డి కొనియాడారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఉద్యోగ సంఘాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ సంఘాల చిరకాల వాంఛ అయిన అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. "భవన నిర్మాణం కోసం అసోసియేషన్ ఎంత నిధులు సమకూర్చుకుంటే, ప్రభుత్వం కూడా అంత మొత్తాన్ని గ్రాంట్‌గా ఇస్తుంది" అని వెల్లడించారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై చర్చించడానికి త్వరలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు ఊతం ఊరట

## ఆత్మన్యూనతతో బాధ పడవద్దు • భరోసాగా మేముంటాం : సీఎం రేవంత్‌రెడ్డి

• ఉపకరణాలకు రూ. 50 కోట్లు • పెళ్లి చేసుకుంటే రూ. లక్షల సాయం • క్రీడల్లో ప్రోత్సాహం • ట్రాన్స్ జెండర్లకు మద్దతు ఇవ్వాలి



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** సమాజంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడే విధంగా సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం మానవీయ కోణంలో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దివ్యాంగులు కుటుంబానికి భారమవుతున్నామని ఆత్మన్యూనతతో ఆందోళన చెందవద్దని అభయమిచ్చారు., అలాంటి వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు.. ప్రణామ్ పేరుతో వయోవృద్ధుల కోసం డే-కేర్ సెంటర్లను సీఎం విర్చువల్‌గా ఆవిష్కరించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించి అవసరమైన ఉపకరణాలను అందించి దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు. పోటీ ప్రపంచంలో తాము వెనకబడ్డామన్న ఆలోచన రాకుండా అన్ని రంగాల్లో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. విద్య, ఉద్యోగాల్లో దివ్యాంగులకు అవసరమైన రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా దివ్యాంగులు దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే వారికి ఆర్థికంగా రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.. దివ్యాంగులు క్రీడల్లో రాణించే విధంగా అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్యారా ఒలింపిక్స్‌లో రాణించిన అమ్మాయికి ఉద్యోగం ఇచ్చామన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

మిగతా 12లో.

# రోడ్డు ప్రమాదాలకు చెక్

## విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి.. ఆందోళనకరంగా యాక్సిడెంట్‌లు

చలాన్‌లు వాహనదారుల ఖాతాలనుంచి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలి • ట్రాఫిక్ పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయాలి • సైబర్ క్రైమ్ పై ప్రత్యేక వ్యవస్థ : అరైవ్, అలైవ్ కార్యక్రమంలో సీఎం రేవంత్





**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ప్రతీ చిన్నారికి విద్యార్థి దశలోనే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. అప్పుడే వారికి జీవితం పట్ల బాధ్యత పెరుగుతుంది.. ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేస్తారని ఆయన తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను నివారణకు అవసరమైన ప్రణాళికను చేపట్టిన పోలీస్ శాఖను అభినందించారు. దేశంలో ప్రతీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరగటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో నేరాల విషయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక సమాజంలో సైబర్ క్రైమ్ పెరిగిపోతోందని, అందుకే సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. డ్రగ్స్ మహమ్మారి ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. డ్రగ్స్, గంజాయిని నియంత్రణలో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ లకు గుర్తింపు దక్కిందని ప్రశంసించారు. చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణకు హైడ్రా ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. చెరువులను పునరుద్ధరించుకుని పతంగుల పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తీవ్రమైన సమస్యగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణిస్తోందని, యుద్ధంలో సైనికుల కంటే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రమాదాల్లో ప్రముఖులు కూడా బిడ్డలను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతున్నారని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలాన్ల చెల్లింపులు ఆటోమేటిక్ గా వాహనదారుడి ఖాతా నుంచి కట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ వ్యవస్థ ఆరో వేలుగా తయారైంది.. ఈ విధానాన్ని మార్చాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. సాంకేతిక నైపుణ్యం ఉపయోగించుకుని ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్, హత్యల కంటే ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు అతి పెద్ద సమస్యగా మారాయని వాపోయారు. సిగ్నల్, ట్రాఫిక్ వ్యవస్థపై అవగాహన కల్పించి ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని దిశా నిర్దేశం చేశారు. అందువల్ల ట్రాఫిక్ నియంత్రణకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎపి జల ఉల్లంఘనపై సుప్రీంలో

# తెలంగాణ వాదనలు

• కొత్త ఫార్మాట్ లో పిటిషన్ వేయడానికి ప్రస్తుత వ్యాజ్యం ఉపసంహరణ



**ఢిల్లీ:** పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. విచారణ అనంతరం తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆర్టికల్ 131, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారని తెలిపారు. ఆయన సూచన మేరకు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. "ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై మా అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేశాం. గత సోమవారం కూడా విచారణ జరిగింది. ఇవాళ అదనంగా మరికొన్ని వాదనలను తెలంగాణ ప్రభుత్వం తరపున వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు



ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసిన దానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం'' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# ఇరాన్ దారికి వచ్చినట్టే

## త్వరలోనే టెహరాన్‌తో చర్చలు

### క్యూబాకి వెనెవెజులా ఆయిల్ కట్ : ట్రంప్



**వాషింగ్టన్ :** ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తోన్న వేళ.. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా బెదిరింపులతో ఇరాన్ దిగొచ్చిందని, చర్చల కోసం ఆ దేశ నాయకులు తనకు ఫోన్ చేశారని అన్నారు. అమెరికా చేతిలో దెబ్బలు తినడం వారికి విసుగు తెప్పించి ఉంటుందంటూ టెహ్రాన్‌పై ఎద్దేవా చేశారు. త్వరలోనే ఇరాన్ నాయకత్వంతో సమావేశమయ్యే అవకాశం ఉందని తెలిపారు. "ఇరాన్ నాయకులు నిన్న నాకు ఫోన్ చేశారు. మాతో వారు చర్చలు జరపాలనుకుంటున్నారు. ఆ దేశం తన పరిమితులు దాటినట్లుగా కన్పిస్తోంది. అక్కడి నాయకులు కేవలం హింస ద్వారానే దేశాన్ని పరిపాలిస్తున్నారు. అయితే ఆ దేశ పరిస్థితిని మా సైన్యం నిశితంగా గమనిస్తోంది. సమస్య పరిష్కారం కోసం బలమైన ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నాం. ఇరాన్ నాయకులతో సమావేశానికి ముందే మేం చర్యలు తీసుకోవాల్సి రావొచ్చు కూడా. అయితే, వారితో ఒక సమావేశం మాత్రం జరుగుతుంది'' అని ట్రంప్ వెల్లడించారు. ఈసందర్భంగా ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవల నిలిపివేత పైనా అమెరికా అధ్యక్షుడు స్పందించారు. దీనిపై తాను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌తో మాట్లాడాలనుకుంటున్నట్లు వెల్లడించారు. శాటిలైట్ సేవల ద్వారా ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు, ఇరాన్‌లో ఆందోళనకారుల అణచివేత కొనసాగుతూనే ఉంది. నిరసనకారులు, సైన్యం మధ్య జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య 544కు పెరిగింది.



## జర్మనీ ద్వాకా వెళ్లే భారతీయులకు ట్రాన్సిట్ వీసా అక్కరలేదు

**న్యూఢిల్లీ :** సోమవారం తన విమానాశ్రయాల ద్వారా ప్రయాణించే భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లకు వీసా రహిత రవాణా సౌకర్యాన్నిజర్మనీ ప్రకటించింది. జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ భారతదేశానికి అధికారిక పర్యటన తర్వాత ఒక సంయుక్త ప్రకటనలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. జర్మన్ ఛాన్సలర్ జనవరి 12-13 తేదీలలో భారత్ పర్యటనకు వచ్చారు. ఫెడరల్ చాన్సలర్ అయిన తర్వాత భారత్‌కు, ఆసియాకు రావడం ఇదే తొలిసారి. ఈ సౌకర్యం కింద జర్మనీ విమానాశ్రయాల ద్వారా ఇతర దేశాలకు వెళ్లే భారతీయ ప్రయాణీకులకు ఇకపై ప్రత్యేక ట్రాన్సిట్ వీసా అవసరం ఉండదు. అయితే, వారు విమానాశ్రయంలోనే ఉండాలి,

మిగతా 12లో

## వందే భారత్ స్లీపర్ ఛార్జీలు

**ఢిల్లీ :** కోల్‌కతా.. గౌహతి మధ్య త్వరలో నడువనున్న వందేభారత్ రైలులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. 400 కిలోమీటర్ల ప్రయాణానికి 3ఏసీ ప్రయాణానికి ఈ ఛార్జీ వర్తిస్తుంది. అంటే ప్రయాణికుడు అంతకంటే తక్కువ దూరానికే టికెట్ బుక్ చేసుకున్నా ఈ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుందన్న మాట. గరిష్ఠంగా 3,500 కిలోమీటర్లకు 1ఏసీ ఛార్జీ రూ.13,300గా నిర్ణయించారు. కిలోమీటర్ వారీగా చూసినప్పుడు (కనీస టికెట్ ధర).. 3 ఏసీకి కిలోమీటరుకు రూ.2.4 చొప్పున రూ.960; 2 ఏసీకి కిలోమీటరుకు రూ.3.1 చొప్పున రూ.1,240; 1 ఏసీకి కిలోమీటరుకు రూ.3.8 చొప్పున రూ.1,520 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. దూరాన్ని బట్టి టికెట్ ధరలు పెరుగుతాయి. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయిన వారికే ప్రయాణానికి అనుమతిస్తారు.

మిగతా 12లో

## అమెరికాతో వాణిజ్య చర్చలు నేడే



**న్యూఢిల్లీ :** త్వరలో అమెరికా రాయబారిగా బాధ్యతలు స్వీకరించనున్న సెర్గియో గోర్ సోమవారం నిలిచిపోయిన వాణిజ్య చర్చల గురించి ఆశాభావం వ్యక్తం చేస్తూ, తదుపరి విడత చర్చలు మంగళవారం ప్రారంభమవుతాయని చెప్పారు. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంలో మాట్లాడుతూ, ఇరుపక్షాలు చురుకుగా సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాయి మరియు తదుపరి చర్చలు రేపు జరుగుతాయి అని గోర్ అన్నారు. ఈ వారం చివర్లో గోర్ తన అధికార పత్రాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన తర్వాత అధికారికంగా బాధ్యతలు స్వీకరిస్తారని భావిస్తున్నారు. అమెరికా రాయబార

మిగతా 12లో

# త్వరగా ఐ. రెసిడెన్షియల్ స్కూళ్లు

• బాధ్యత కలెక్టర్లదే • ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు
• అవి దేశంలోనే రోల్ మోడల్, గేమ్ చేంజర్ • నిర్వహణకు పూర్తి క్యాలెండర్ ఖరారు చేయండి • నిధులకు ఇబ్బంది లేదు • 15 రోజులకోసారి బిల్లుల చెల్లింపు
• జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర ప్రభుత్వం డ్రీం ప్రాజెక్టు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో మన పిల్లలు ప్రపంచంతో పోటీపడేలా చేపట్టామన్నారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, చీఫ్ సెక్రటరీ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పూర్తిచేసే బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్ల దేనిని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. టెండర్లు పూర్తి అయినచోట మంత్రి లేదా స్థానిక ఎమ్మెల్యే తో భూమి పూజ చేయించాలని, భవనాల నిర్మాణం పూర్తికి క్యాలెండర్ ఫిక్స్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రగతిపై సమీక్ష జరపాలనీ నెలలో ఒకసారి తమ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ ప్రదేశానికి తప్పకుండా వెళ్లిఅక్కడే సమీక్ష నిర్వహించాలని తెలిపారు. స్కూల్స్ నిర్మాణంలో నిధులకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఇప్పటివరకు విడివిడిగా ఉన్నాయన్న భట్టి.. వీటన్నిటినీ ఒకే చోట చేర్చి తమ ప్రభుత్వం ప్రపంచానికిగొప్ప సందేశాన్ని ఇవ్వబోతుందన్నారు. సమాజంలో వర్గాలుగా విడగొట్టబడి ఉన్న వారందరినీ తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా ఒకచోటకు తీసుకురాబోతుందని తెలిపారు. ఈ పాఠశాలలు దేశంలోనే ఒక రోల్ మోడల్ గా, గేమ్ చేంజెర్లుగా మారనున్నాయని తెలిపారు. అగ్రిమెం ట్ పూర్తి చేసుకున్న 15 రోజుల్లో కాంట్రాక్టర్లు పని ప్రారంభించక పోతే కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అత్యధిక శాతం స్కూల్స్ అందుబాటులో

మిగతా 12లో

## కాశీబుగ్గ ఆలయంలో చోరీ



**కాశీబుగ్గ:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. దేవాలయం వెనుక ద్వారం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి బంగారం, వెండి నగలు చోరీ చేసినట్లు సోమవారం గుర్తించారు. ఈ మేరకు కాశీబుగ్గ పోలీసులకు ఆలయ ధర్మకర్త ముకుందపండా సమాచారం ఇచ్చారు. సుమారు రూ.60లక్షల విలువచేసే ఆభరణాలు చోరీకి గురైనట్లు ఆయన చెబుతున్నారు. ఘటనాస్థలాన్ని కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సహబాజ్ అహ్మద్, సీఐ రామకృష్ణ పరిశీలించారు. ఈ దేవాలయంలో నవంబర్ 1న తొక్కిసలాట జరిగి 9 మంది భక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. తొక్కిసలాట అనంతరం పోలీసుల ఆదేశాల మేరకు దేవాలయంలో దర్శనాలు నిలిపివేశారు. ప్రస్తుతం అక్కడ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

## అమెరికా అదుపులో భారతీయ నేవీ అధికారి

**వాషింగ్టన్ :** రష్యా జెండాతో వెళ్తున్న వెనెజువెలా 'మ్యారినెరా' నౌకతో పాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే. మ్యారినెరా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా ఇప్పటికే వెల్లడించింది. వారు హిమాచల్ ప్రదేశ్, కేరళ, గోవాకు చెందినవారు కాగా.. హిమాచల్‌ప్రదేశ్‌లోనిపాలంపూర్‌కు చెందిన రక్షిత్ చౌహాన్ మర్చంట్

మిగతా 12లో



“భారత్ అద్భుతమైన దేశం. దీని పట్ల ప్రగాఢమైన గౌరవంతో, భారత, అమెరికా అనే రెండు గొప్ప దేశాల మధ్య భాగస్వామ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలనే స్పష్ట మైన లక్ష్యంతో వచ్చాను. రెండు దేశాల మధ్య బంధాన్ని నూతన ఎత్తులకు తీసుకు వెళ్లడం కోసమే నా నియామకం జరిగింది. ఇది ప్రపంచంలోనే పురాతన ప్రజాస్వామ్యానికి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి సంగమ స్థానం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకటి రెండు సంవత్సరాలలో భారత పర్యటనకు వస్తారని ఆశిస్తున్నాను. నేను ఒక ప్రతిష్టాత్మక అజెండాను ముందుకు తీసుకువెళ్లాలని భావిస్తున్నాను.”

– భారత్ లో అమెరికా కొత్త రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్

## వే'మన'పద్యం

సుగుణవంతురాలు సుదతియై ఉండిన
బుద్ధి మంతులగుచు పుత్రులొప్ప
స్వర్గ మేటి కయ్యు సంసారి కింకను
విశ్వదాభిరామ వినుర వేమ!



## సంపాదకీయం

# సైబర్ మోసాల తీవ్రత

సైబర్ మోసాలు రోజీరోజుకీ పెరుగుపోతున్నాయి. ఈ నేరగాళ్లు హద్దు, అదుపు లేకుండా పేట్రేగిపోతున్నారు.మరొక మాటలో చెప్పాలంటే చెలరేగిపోతున్నారు. బాధితులు బతుకంతా పొదుపు చేసి కూడబెట్టిన సొమ్మును సునాయాసంగా కాజేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ ఆగడాలు శృతి మించిపోయాయి.సిబిఐ, ఇ డి వంటి నేరపరిశోధక అధికారులుగా చెప్పుకొని ఫోన్ లో బెదిరించి డబ్బు వసూలు చేయడాన్ని డిజిటల్ అరెస్ట్ గా వ్యవహరిస్తున్నారు.వివిధ సైబర్ నేర ప్రక్రియల ను ఉపయోగించి గత ఆరు సంవత్సరాలలో 52,076 కోట్ల రూపాయలను సైబర్ మోసగాళ్లు స్వాహా చేశారు ఒక్క 2025 లోనే 19812 కోట్లను బాధితులు కోల్పోయారు. ఇందులో 77 శాతం నకిలీ ఇన్వెస్ట్మెంట్ స్కీంల ద్వారా నష్టపోయిన సొమ్మే.మోసం వల్ల డబ్బు కోల్పోయమంటూ గత సంవత్సరం 2177,624 ఫిర్యాదులు అందాయి.ఢిల్లీకి చెందిన వృద్ధ దంపతుల నుంచి రూ 15 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్ళకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన సి బి ఐ మాజీ అధినేత భార్య సైతం 2.58 కోట్ల రూపాయలు సమర్పించుకొన్న వార్త దిగ్భ్రాంతి కలిగించింది. ఆ స్థాయి వ్యక్తులను ముఖ్యంగా సకల నేరాల విషయం వారి దోపిడీల తీరు తెన్నులు క్షుణ్ణంగా తెలిసి ఉండవలసినవారు కూడా సైబర్ వలల కు చిక్కుకోవడం విడ్డూరం!ఈ నేరస్థులు సాధారణంగా విదేశాల నుంచి ఈ మోసాలకు పాల్పడుతుంటారు. నైజీరియా నుంచి మాదక ద్రవ్యాలు వస్తున్నట్టే సాంకేతికత పెరుగుతున్న కొద్దీ ఆ సౌలభ్యాలను వినియోగించుకొంటున్నారు. అలాగే సైబర్ కేటుగాళ్ళు ఆశ చూపే లేదా భయ పెట్టే తీరు లో వారి దుర్బుద్ధి పసి గట్టడం వెంటనే తెలుసుకోవడం కష్ట తరంగా ఉంటుంది. అన్నిటికీ మించి ఫోన్ కాల్స్, ఇ మెయిల్స్,తెలియని యాప్స్ ద్వారా వచ్చే సమాచారానికి వెంటనే స్పందించకుండా ఆగి అలోచించి అడుగేయడం అవసరం. తమకు ఊహించని ప్రయోజనం గాని ముప్పు గాని ఉన్నట్టు ఎవరైనా

## విజ్ఞప్తి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఈసురోమంటున్న యువత

భారతదేశవ్యాప్తంగా 12 జనవరి రోజున యువత ఉత్సాహ భరితంగా తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ “జాతీయ యువజన దినోత్సవం” వేదికలను అదరగొట్టడం చూస్తున్నాం. భరతమాత ముద్దు బిడ్డ ఆధ్యాత్మిక సాధువు, యువతకు మార్గదర్శి, తత్వవేత్త, అపరజ్ఞాని, పాశ్చాత్య ప్రపంచం ముందు భారతీయ హృదయాన్ని ఆసాంతం ఆవిష్కరించిన ప్రఖ్యాత ప్రవచన వేత్త, రచయిత స్వామి వివేకానంద పుట్టిన రోజు సందర్భంగా వారి జీవితం నుంచి ప్రేరణలను పొందుతూ మరో ఏడాది దేశాభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేయడానికి పునరంకితం కావడమే జాతీయ యువజన దినోత్సవంగా గుర్తించబడింది.

### వికసిత్ భారత్ -2047 లక్ష్య సాధనకు ప్రతిబంధకాలు

ప్రపంచానికే యువ కేంద్రంగా నిలిచి భాసిల్లుతున్న భారత్‌కే సొంతమైన అపార యువశక్తి రెక్కలు విచ్చుకొని ఆకాశమే హద్దుగా ముందుకు సాగితే 2047 వందేళ్ల స్వతంత్ర దినోత్సవ వేడుక నాటికి 'వికసిత్ భారత్-2047”గా ఎదిగి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి సగర్వంగా చేరుతుందని ఆశ పడుతున్న వేళ నేటి డిజిటల్ యువభారతాన్ని కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. భారత్‌లో 35 ఏండ్ల లోపు వయస్సు కలిగిన జనాభా 65 శాతం (దాదాపు 80 కోట్లు) ఉండడం ఒక విశేషంగా చెప్పవచ్చు. ఏ దేశమైనా ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించడానికి ఆ దేశ యువత చొరవ అనివార్యం. యువత ఆలోచనలు, శక్తియుక్తులతో పాటు సృజన, విలక్షణ భావనలు పురుడు పోసుకోవడానికి యువత ప్రధాన పాత్రను నిర్వహించాలి. నేటి అత్యాధునిక భారత యువతకు అల్లంతో దూరాన అనేక అవకాశాలు కనిపిస్తున్నప్పటికీ వారిని ముందుకు సాగనివ్వకుండా కొన్ని ప్రధాన సమస్యలు వెనక్కి లాగుతున్నాయని నిపుణులు గుర్తించారు.

### యువతను వెంటాడుతున్న నిరుద్యోగ భూతం

యువభారతాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత ప్రధాన సమస్య నిరుద్యోగం అని మనకు తెలుసు. భారతదేశ జనాభాలో 15 – 34 ఏండ్ల లోపు వయస్సు కలిగిన యువత 36% ఉన్నారని, ఇది దేశానికి ఒక అమూల్య వనరు అని గుర్తించబడింది. నేడు ఐఐటిల్లో చదివిన యువతకు సహితం తగిన ఉద్యోగాలు రాలేదని, ఉద్యోగాలకు ఎంపికైన కొందరు యువతకు కనీస వార్షిక వేతనాలు కూడా లభించడం లేదనే విషయం తెలిస్తే మన దేశంలో ఎంత వరకు నిరుద్యోగ సమస్య ఉందో అర్థం అవుతున్నది. భారత్‌లో ఉన్న శ్రామిక శక్తిలో 80 శాతం వరకు యువత మాత్రమే నిరుద్యోగులుగా లేదా అర్హతకు తగిన ఉద్యోగం దొరక్క సమస్యలకు ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. గత రెండు దశాబ్దాల్లో భారత్‌లో యువత నిరుద్యోగ రేటు 5.7 శాతం నుంచి 17.5 శాతానికి పెరిగినట్లు గమనించారు. దేశ యువతలో 90 శాతం వరకు అసంఘటిత రంగాల్లోనే మగ్గుతున్నారని వివరించబడుతున్నది. అధిక శాతం శ్రామిక శక్తి వ్యవసాయ/వ్యవసాయ అనుబంధ రంగాల్లో పని చేస్తున్నారని తెలుస్తున్నది.

### విద్య ప్రమాణాల లోటు, నైపుణ్యాల కొరత:

కాలానుగుణంగా మన విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం మరిచి పోయాం. మూస పద్ధతిలో పాత పాఠాలే బోధిస్తున్నాం. ప్రయోగశాల సమయం సన్నపూస అవుతున్నది. పరిశోధన స్ఫూర్తిని నింపలేదు పోతున్నాం. విద్యకు తగిన నైపుణ్యాలను అందించలేక పోతున్నాం. నేడు అంతర్జాతీయ విద్య ప్రమాణాలు కలిగిన యువతకు ఆకర్షణీయమైన ఉద్యోగాలు ఆహ్వానిస్తున్నాయి. పరిశ్రమల అవసరాలకు విశ్వవిద్యాలయాల బోధనలకు పొంతన కుదరడం లేదు.





డిగ్రీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. విద్యకు నైపుణ్యం తోడు అవడం లేదు. నైపుణ్య విద్య కలిగిన యువతకు గిరాకీ పెరుగుతోంది. పరిశ్రమల్లో ఉద్యోగాలు ఉన్నాయి. మార్కెట్‌లో నైపుణ్య యువత కనిపించడం లేదు. మన “యువభారతాన్ని” “నైపుణ్య భారతం”గా తయారు చేయగల నూతన విద్యా విధానం కావాలి. విద్యకు నైపుణ్యం తోడవ్వాలి. విద్య, నైపుణ్యం అనబడే రెక్కలు తొడిగిన యువతకు ప్రపంచమే ఆహ్వానం పలుకుతోంది. నేటి డిజిటల్ ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో యువత నిలబడడానికి మన విద్యా వ్యవస్థకు సత్వరమే శస్త్రచికిత్స చేసి ప్రమాణాలతో కూడిన విద్య, విద్యార్థతలకు తగిన నైపుణ్యాల ఔషధాలను అందించాలి. మన యువభారతం నైపుణ్య భారతంగా మారిన క్షణం “వికసిత్ భారత్ 2047” లక్ష్యం సుసాధ్యం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు.

### మోయలేనంతగా ద్రవ్యోల్బణ భారం:

గోరు చుట్టలపై రోకలి పోటు వలె నిరుద్యోగ సమస్య పెరుగుతున్న వేళ నిత్యావసరాల ధరలు పెరగడంతో బడుగుల బతుకులు భారం కావడం, యువతలో నిరాశల సెగలు ఎగిసిపడడం చూస్తున్నాం. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరగడంతో పాటుగా వస్తువులు, వస్తు సేవల డిమాండ్ తగ్గడం వల్ల వ్యాపారాలు, ఉద్యోగ ఉపాధులు తగ్గుతున్నాయని తెలుసుకోవాలి. ధరలు పెరగడంతో యువతలో పునర్వినియోగపరచలేని ఆదాయం తగ్గడం చూస్తున్నాం. ఆహారం నుంచి ఇంధనం వరకు, పండ్ల నుంచి దినసరి సరుకుల వరకు, గుండు సూది నుంచి పిండి గిరిని వరకు అన్ని ధరలు పెరగడంతో నిరుద్యోగ యువత నివ్వెరపోతూ, అశాంతికి లోనవుతున్నారు.

### యువతలో పెరిగిన మాదక ద్రవ్యాల దుర్వినియోగం:

దేశవ్యాప్తంగా 1.58 కోట్ల 10 – 17 ఏండ్ల పిల్లలు మాదక ద్రవ్యాల దురలవాటు కోరల్లో చిక్కారని ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దాదాపు 16 కోట్ల యువత ఆల్కహాల్ సేవనానికి అలవాటు పడ్డారని, 5.7 కోట్ల మంది ఆల్కహాల్ సేవనంతో తీవ్ర అనారోగ్యాలపాలు అవుతూ చావుకు దగ్గరయ్యారని తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల దురలవాటు చికిత్స పొందిన వారితో 63.6 శాతం మందికి 15 ఏండ్ల లోపే ఈ దురలవాటు బారిన పడ్డారు. ఆల్కహాల్, కన్నాబిస్, ఓపియం దురలవాటు ఉన్న వారిలో 18 ఏండ్ల లోపు వారే అధికంగా ఉండడం బాధాకరం.

### సామాజిక మాధ్యమాల తెరల దురలవాటు:

నేటి డిజిటల్ పిల్లలు, యువత నుండి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజలు స్మార్ట్‌ఫోన్/ఐప్యాడ్/ల్యాబ్‌టాప్/టివీ తెరలకు అతుక్కుపోతూ మరో అనారోగ్య విపత్తుకు 'స్క్రీన్ అడిక్షన్'కు ఆజ్యం పోస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలపై దృష్టిని కేంద్రీకరించి రోజుకు 10 గంటల వరకు కూర్చుంటున్న యువత మన ముందే కనిపిస్తున్నారు. వాట్సయాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాల్లో దూరకుండా గంటైనా గడవని దుస్థితిలో యువత ఉండడం విచారకరం. ఈ దురలవాటుతో పలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో పాటు ఏకాగ్రత లోపించడం, ఒంటరితనపు భావనలు, మానసిక స్థిరత్వం తగ్గడం, ఆందోళనలు, ఒత్తిడులు పెరగడంతో చదువులు కుంటుపడడం జరుగుతున్నది.

### యువత మానసిక సమస్యలు – ఆత్మహత్యలు:

18 – 24 ఏండ్ల భారత యువతలో 50 శాతం మంది మానసిక ఆరోగ్య సమస్యల విషవలయంలో చిక్కారని, అంతర్జాల వేదికలు కూడా మానసిక సమస్యలకు ఆజ్యం పోస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కరోనా తర్వాత కాలంలో యువత మానసిక సమస్యలు పెరిగినట్లు కూడా తెలుస్తున్నది. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 41 శాతం ఆత్మహత్యలు 30 ఏండ్ల లోపు యువత చేసుకుంటున్నారని తేలింది. భారతీయ యువతుల్లో అధిక మరణాలకు కారణం ఆత్మహత్యలే అని తెలుస్తున్నది. ఆత్మహత్యలు దేశంలో అతి ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా పెరుగుతున్నది. ప్రతి రోజు దేశవ్యాప్తంగా 35 మంది విద్యార్థినివిద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు సర్వే ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. 2019 నుండి 2022 వరకు ఆత్మహత్యల రేటు 9.9 శాతం నుంచి 12.4 శాతానికి పెరగడం గమనించారు. నేటి పోటీ ప్రపంచంలో కోటా కోచింగ్ కారాగారాల్లో పలువురు యువత ఆత్మహత్యలు చేసుకోవడం చూస్తున్నాం.

### యువతలో స్థూలకాయ సమస్య:

ప్రపంచ ఒబేసిటీ ఇండెక్స్ వివరాల ఆధారంగా తయారు చేసిన 197 దేశాల జాబితాలో భారత్ 180 ర్యాంకులో ఉండగా, భారత మహిళలకు 182వ స్థానం, పురుషులకు 180వ స్థానం లభించడం గమనించాలి. ఈ వివరాల ప్రకారం దేశంలో అధిక బరువు కలిగిన 5 – 19 ఏండ్ల లోపు పిల్లలు 12.5 మిలియన్లు ఉన్నారని, 20 ఏండ్లు దాటిన మహిళల్లో 44 మిలియన్లు, పురుషులు 26 మిలియన్లు స్థూలకాయ సమస్యలతో బాధపడుతున్నారని తెలుస్తున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే – 2022 వివరాల ప్రకారం 33.33 శాతం యువతీయువకుల జనాభా అధిక బరువు సమస్యతో సతమతం అవుతున్నారని తేలింది. యువతలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, కొవ్వులు/షుగర్స్ కలిగిన ఫాస్ట్ ప్యాకేజ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌ను లొట్టలేసుకుంటూ నడి బజారులో తినడం, కూర్చొని పని చేయడం, శీతల పానీయాలనా చప్పరించడం, శారీర క్రమ లోపించడం, వేళపాళ లేకుండా నెమరేయడం ఓ వింత కొత్త పోకడ అయిన వేళ స్థూలకాయమే శాశ్వత బహుమతిగా తిరిగి వస్తున్నదని నేటి యువత తెలుసు కోవాలి.

స్థూలకాయంతో అధిక రక్తపోటు, అధిక మధుమేహం, గుండె జబ్బులు వస్తాయని మన యువతకు తెలుసు. ప్రపంచానికే యువశక్తి కేంద్రంగా నిలుస్తున్న యువ భారతం రానున్న రోజుల్లో అగ్ర దేశాల సరసన నిలవడానికి భరతమాత పల్లకి మోయడానికి దేశ నైపుణ్య యువతీయువకులు బోయలు కావాలని కోరుకుందాం, ప్రపంచానికి మన శక్తియుక్తులను రుచి చూపుదాం.



ఆచార్య బుర్ర మసూదన్ రెడ్డి
9949700037

## శాంతి సౌరభం

గుండెల్లో గూడు కట్టిన గాయాల మధ్య,
ప్రేమ పావురంలా ఎగరాలి శాంతి
యుద్ధకడలి అలల్లో కలిసిన కన్నీటి ధారలు,
మానవత్వం తీరంలో సమైక్యంగా మారాలి

కత్తుల కీచులాటలు మౌనంగా మారిన రోజు,
రక్తపు గాండ్రింపులు పూలమాలలైన రోజు,
భేదాలను బంధాలుగా
మలిచే శాంతి,
ప్రతి గుండెలో తీయని
స్వరమై
మధురగీతమవ్వాలి.



అణువుల విస్ఫోటం నిశ్శబ్దంలో అణిగి,
అహంకార అహం మైనంలా కరిగి,
సమస్త జీవరాశుల సౌందర్య గీతంలో,
శాంతి ఒక స్వర్గ సౌరభంగా విరజిమ్మాలి.

మతాల గీతలు, భాషల సరిహద్దులు,
కులాల కాష్టాలు కాలిపోయిన చోట,
మానవుడు మానవుడిగా కలిసే ఆ క్షణం,
శాంతి పరిమళం ప్రపంచమంతా వ్యాపించాలి.

ఓ శాంతి! నీవు కేవలం కల కాదు,
ప్రతి ఊపిరిలో నీవు సత్యమవ్వాలి.
ఒక్కొక్కరి గుండెలో దీపం వెలిగితే,
ప్రపంచమే నీ చల్లటినీడలో శాంతిమయమవుతుంది.
ఎన్ని వున్నా నీవు లేని ఇల్లు
ఎన్ని వున్నా నీవు లేని ప్రపంచం
ఎవరు కోరుకుంటారు..?

ఓ దేవుడా! నాకేమీ వద్దు.
శాంతిని ఇవ్వు చాలు..!
ఏ యుద్ధాలు..అంతర్యుద్ధాలు లేని
ప్రశాంతత ఇవ్వు చాలు.. !!

(డా.వి. వి శోభ స్మారక కవితల పోటీలో
తృతీయ బహుమతి పొందిన కవిత)

ఎన్. లహరి
9885535506



నాకు అత్యంత బాధాకరమైన దెబ్బలు దూరపు శత్రువుల నుంచి కాక సన్నిహితుల నుంచి పడుతున్నాయి. అంతర్గతంగా పార్టీలో జరుగుతున్న అంతర్గతం యుద్ధంలో నన్ను వెన్నుపోటు మాత్రమే కాదు ముందు నుంచి కూడా పొడుస్తున్నారు. నేను గతంలో మనస్ఫూర్తిగా మద్దతు ఇచ్చినవారే నన్ను బాధపెడుతున్నారు. నేను అత్యంత సాధారణమైన కుటుంబం నుంచి వచ్చాను.నా తండ్రి ఒక మామూలు తాలూకా బోర్డు సభ్యుడు. ఆ స్థాయి నుంచి పోరాటం, రాజకీయాలు, కష్టాల తర్వాత నేను ఇక్కడ కూర్చున్నాను. నా భవిష్యత్ గురించి నా పార్టీ చూసుకుంటుందని ఆత్మవిశ్వాసం ఉంది.

- డికె శివకుమార్
కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి

# బ్యాంకర్లకు పెన్షన్ దగా

సాధారణంగా అయిదేళ్లకోమారు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల సవరణతో పాటు విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ల పెంపు కూడా జరిగిపోతూ ఉంటుంది. పే రివిజన్ అనగానే కొలువుల్లో ఉన్నవాళ్ళ మాదిరే పదవీ విరమణ పొందినవాళ్లు కూడా లెక్కలేసుకుంటుంటారు. ఇలా సవరణల మూలంగా తమ చివరి జీతం కన్నా ఎక్కువ మొత్తంలో పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులను ప్రస్తుతం తెలంగాణాలో చూడవచ్చు. అయితే మన దేశంలో బ్యాంకుల్లో పనిచేసి రిటైర్ అయిన లక్షలాది మంది ఉద్యోగుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. 1990 నుంచి పెన్షన్ రివిజన్ కోసం ప్రభుత్వం ముందు పబ్బతి పట్టిన వీరి పరిస్థితి కడు దయనీయంగా ఉందనవచ్చు. ఐ బి ఏ తో చర్చల్లో పాల్గొనే బ్యాంకు యూనియన్ల యునైటెడ్ ఫోరమ్ ఎజెండాలో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ రివిజన్ ను రెండో డిమాండ్ గా ఉన్నా అది చివరకు అపరిష్కృత అంశంగానే మిగిలిపోతూ వస్తోంది. జీతాల పెంపు పైనే పట్టు పట్టడంతో పెన్షన్ పై చర్చ ఎప్పుడూ వాయిదా పడుతూ చివరకు ఈ వృద్ధ జీవులకు నిరాశనే మిగిల్చుతోంది.

మన దేశంలో ప్రైవేట్ రంగంలో మొదలైన బ్యాంకులు 1969 మరియు 1980 ల్లో జాతీయం కావడంతో అవి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆధీనంలోకి వచ్చాయి. దాంతో 1 జనవరి 1986 నుండి రిటైర్ అయినవారికి పెన్షన్ లభించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. బ్యాంకు యూనియన్లు మాత్రం ముందుగా దీనిని వ్యతిరేకించాయి. ఎందుకంటే ఆ రోజుల్లో పి ఎఫ్ వడ్డీ ఎక్కువ, బ్యాంకు పొదుపుపై ఉద్యోగులకు సుమారు 14 % వడ్డీ లభించేది. పి ఎఫ్ సొమ్మును బ్యాంకులో వేసుకుంటే ప్రభుత్వం ప్రతిపాదించిన పెన్షన్ కన్నా కొంత ఎక్కువ వడ్డీ నెలనెలా రాగా అసలు అలాగే మిగిలేది. దీంతో ప్రభుత్వం ఉద్యోగులకు రెండు ఆప్షన్లు ఇచ్చింది. వృద్ధాప్యంలో నిలకడ గల ఆదాయం కోరుకునే కొందరు పెన్షన్ ను ఎంపిక చేసుకున్నారు. యూనియన్ల సూచన ప్రకారం అత్యధికులు పెన్షన్ కోరుకోలేదు. అయితే అయిదేళ్ళల్లోనే అంతా తారుమారైంది. పి ఎఫ్ మరియు బ్యాంకు వడ్డీలు భారీగా తగ్గడంతో పెన్షన్ లాభదాయకమని ఉద్యోగులకు అర్థమైంది. మాకు కూడా పెన్షన్ కావాలని ఉద్యోగులు కోరితే ప్రభుత్వం మార్చుకొనే అవకాశం ఇవ్వలేదు. పెన్షన్ కోరుకొనేందుకు మరో అవకాశం ఈయమని బ్యాంకర్లు ఆందోళన బాట పట్టక తప్పలేదు. చివరకు 2000 లో ప్రభుత్వం వీలు కల్పించగా దాదాపు ఉద్యోగులంతా పెన్షన్ కోరుకున్నారు. అప్పటి నుండి ఉద్యోగుల జీతాల పెంపు కూడా తగ్గిపోయింది. కంప్యూటర్ల రాకతో ఉద్యోగ సంఘాల ప్రాబల్యం తగ్గిపోయి అన్ని విషయాల్లో ప్రభుత్వందే పై చేయి అవుతోంది.

అయితే ఇన్నేళ్ళుగా బ్యాంకు ఉద్యోగుల పే రివిజన్ జరిగినా రిటైర్ ఉద్యోగుల పెన్షన్ పెంపు మాత్రం పక్కకు పెడుతున్నారు. ఉద్యోగ సంఘాల సమాఖ్య కూడా సర్వీసులో ఉన్నవారి గురించి పట్టించుకొని పింఛనుదారులను గాలికి వదిలేస్తోంది. 2010 తర్వాత ఉద్యోగంలో చేరినవారికి పెన్షన్ లేకపోవడంతో ఉద్యోగ సంఘాల నేతలకు ఇది పట్టింపులేని అంశమైంది. ఇన్నేళ్ళుగా పెన్షన్ లో ఆరు నెలలకోమారు కొద్దిపాటి డి ఆర్ పెంపు తప్ప ఎలాంటి మార్పు లేదు. దీని వల్ల సీనియర్లు విపరీతంగా నష్టపోతున్నారు. 2000 లో రిటైర్ అయిన ఉన్నత అధికారి కన్నా ఈ మధ్య పదవి విరమణ పొందిన క్లర్కు ఎక్కువ పెన్షన్ పొందుతున్నాడు. మూలవేతనంలో సగం పెన్షన్ గా ఇస్తున్నందున పే రివిజన్లు నోచుకోని సీనియర్ అక్కడే ఉండిపోవలసి వస్తోంది. 2000 లో రిటైర్ అయిన అధికారి మూలవేతనంలో సగం రూ.10 వేలు అనుకుంటే ఇరువై ఏళ్ల తరవాత రిటైర్ అయిన క్లర్కు మూల వేతనంలో సగం 20 వేలు ఉంటోంది. ఎలాంటి సవరణలు లేకపోవడంతో సీనియర్ రూ. 10 వేల దగ్గరే ఆగిపోతున్నారు. అధికారుల మధ్య ఈ వ్యత్యాసం ఇంకా ఎక్కువగా ఉంటోంది. వైద్యవసరాలకు కూడా పెన్షన్ సొమ్ము సరిపోవడం లేదని సీనియర్లు అంటున్నారు. దేశంలో బ్యాంకింగ్ రంగానికి రిటైరీలు ఎంతో సేవ చేశారని, వీరి బాగోగులు ప్రభుత్వం చూసుకుంటుందని తీయని కబుర్లు చెప్పి పే రివిజన్ చర్చల్లో ఉద్యోగుల నుంచి వీరిని విడగొట్టే ప్రయత్నం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చేశారు. అయినా ఉద్యోగ సంఘాలు విశ్రాంత ఉద్యోగులను కలుపుకునే పోయాయి. ఆ వేర్పాటు జరిగితే వీరి సమస్యలను చర్చించే ఈ మాత్రం వేదిక కూడా లేకపోయేది. నవంబర్ 2020 లో నిర్మల సీతారామన్ ఓ ఇంటర్వ్యూలో బ్యాంకు పెన్షనర్లకు సమస్య తీర్చేలా ఐ బి ఏ కు సూచించానని అన్నమాట వీరిలో ఆశను రేకెత్తించినా ఆ విషయం ముందుకు సాగలేదు.

బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సవరించే అవకాశం లేనే లేదనేది కేంద్రం వాదన. ఎంప్లాయిస్ పెన్షన్ రెగ్యులేషన్స్, 1995 ప్రకారం అన్ని బ్యాంకుల బోర్డులు తెలిపిన ఆమోదంలో పెన్షన్ రివిజన్ గురించి ఎలాంటి నిబంధన లేదని 31 జులై 2023 నాడు లోక్ సభలో ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరద్ ప్రకటించారు. పెన్షనర్ల తరఫున సుప్రీం కోర్టులో ఉన్నకేసుపై సెప్టెంబర్ 22 న ఐ బి ఏ ఒక అఫిడవిట్ సమర్పించింది. పెన్షన్ ఒప్పందంలో రివిజన్ ప్రస్తావన లేదని, పెన్షన్ పెంచే ఆర్థిక పరిస్థితి బ్యాంకులకు లేదని అందులో ఉంది. అయితే ఉద్యోగులు సమాచార హక్కు ద్వారా పొందిన లెక్కలు వేరే ఉన్నాయి. మార్చి 2022 నాటికే రూ. 3.6 లక్షల కోట్ల పెన్షన్ ఫండ్ పై వడ్డీ ఇతరాలు కలిపి ఏడాదికి రూ. 61900 కోట్ల రాబడి ఉంది. అందులోంచి ఏటా రూ. 25000 కోట్లు మాత్రమే పెన్షన్ చెల్లింపులకు కేటాయిస్తున్నారు. ఇప్పుడున్న పెన్షన్ రెట్టింపు చేసినా నిధుల కొరత ఉత్పన్నం కాదని ఆ లెక్కలు చెబుతున్నాయి. భవిష్యత్తులో పెన్షనర్ల సంఖ్య తగ్గి కోట్లాది రూపాయల మిగులు ప్రభుత్వానికే దక్కుతుంది. చివర్లో ఆ సొమ్మును పెన్షనర్ల కుటుంబాలకు పంచాలనే మాటలో న్యాయముంది.

అయితే 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూయిస్తున్నట్లుగా ప్రభుత్వం 'ఎక్స్ గ్రేషియా'తో ముందుకు వచ్చింది. బ్యాంకర్ల పే రివిజన్ చర్చల్లో భాగంగా 7 డిసెంబర్ 2023 నాడు జరిగిన సమావేశంలో పెన్షనర్లకు 'ఎక్స్ గ్రేషియా' చెల్లింపుపై ఐబీఏ, ఉద్యోగ సంఘాల సమాఖ్య మధ్య అంగీకారం కూడా కుదిరింది. ఉదారంగా ఎంతో కొంత సొమ్మును పెన్షన్ rivijan కు బదులుగా ఇచ్చే ఆలోచన ఇది. మళ్ళీ ఎప్పుడైనా సర్కారు దయతలిస్తే మరోసారి అది దొరకవచ్చు. గతంలోని అన్ని ఒప్పందాల్లో పెన్షన్ సవరణ గురించి స్పష్టంగా ఉన్నా, తగిన నిధులు ఉన్నా ప్రభుత్వ మొండి వైఖరి, ఉద్యోగ సంఘాల సమాఖ్య నిరాసక్తత కారణంగా బ్యాంకు పెన్షనర్లు న్యాయాన్ని పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో కోర్టు తీర్పు ఏనాటికైనా అనుకూలంగా వచ్చినా అది అమలయేదెన్నడో, దాని ఫలం దక్కేది ఎందరికో అనేది విచారకరమైన అంశం.

బి.నర్సన్
9440128169



# ప్రజావాణికి 72 ఫిర్యాదులు

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ



**గద్వాల, (వుదయం ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ



**గద్వాల , (వుదయం ప్రతినిధి) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 అర్జీలను జిల్లా అదనపు ఎస్పీ కె శంకర్ పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా అదనపు ఎస్పీ గారు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి04, గొడవకు సంబంధించి 05, ఇతర అంశాలకు సంబంధించి 02 ఫిర్యాదులు రావడం జరిగింది. అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

# టీ ఎస్ టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి**

**గద్వాల, వుదయం ప్రతినిధి :** జిల్లా విద్యాశాఖ అధికారిని కె విజయలక్ష్మి చేతుల మీదుగా తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ టిఎస్టియు జిల్లా క్యాలెండర్ను, టిఎస్టియు డైరీని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.మల్లికార్జున, గౌరవ అధ్యక్షులు మురళీధర్, ఇమ్మానుయేలు, కేటుదొడ్డి మండల అధ్యక్షులు కే సూర్యప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి రామేశ్వర్ దాస్, తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని పదవ తరగతి ఉత్తీర్ణతలో గద్వాల జిల్లాను ముందంజలో ఉంచాలని ఉపాధ్యాయులను సూచించారు. టిఎస్టియు పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగింది.

# పుల్లూరు టోల్ ప్లాజా వద్ద ఘనంగా రోడ్డు భద్రతా మాస్ ఉత్సవాలు



**ప్రమాదాల నివారణపై వాహనదారులకు విస్తృత అవగాహన**

**అలంపూర్, వు దయం ప్రతినిధి :** జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద సోమవారం ఉదయం పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ఆర్టీవో శాఖలు సంయుక్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, రోడ్డు భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాయి. ఎన్హెచ్-44 మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులను నిలిపి, వారికి రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించకపోతే ప్రాణాలకు ముప్పు తప్పదని అధికారులు వివరించారు. ముఖ్యంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి అలవాట్లు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని స్పష్టంగా తెలియజేశారు. హెల్మెట్ ధరించని కొందరు ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు అందజేయడం ద్వారా భద్రత పట్ల ప్రోత్సహించారు. అలాగే కార్లు, లారీలు, ఆటోలు తదితర వాహనాలకు రాత్రివేళ స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లను అతికించారు. అదేవిధంగా ఎన్హెచ్-44పై విధులు నిర్వహిస్తున్న రోడ్ వర్కర్స్, సిబ్బందికి రిఫ్లెక్టివ్ సేఫ్టీ జాకెట్లు పంపిణీ చేసి వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. కార్యక్రమంలో అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు, ఉండవల్లి ఎస్సై ఆర్. శేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, రమేష్, నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధి శ్రీధర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# స్వామి వివేకానంద ఆశయాలు కొనసాగిద్దాం



**వెల్దండ, వు దయం ప్రతినిధి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వెల్దండ మండల కన్వీనర్ రేణుకుంట్ల శ్రీకాంత్ వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి స్వామి వివేకానంద జయంతి చేయడం జరిగింది . ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పినా వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి అలాగే మన అందరం కూడా స్వామి వివేకానందుని ఆశయాలు కొనసాగిస్తూ అయిన బాటలో నడవాలని పిలుపునిచ్చరూ ఈ కార్యక్రమంలో చరణ్ , అభిలాష్, స్వామి, శివ, మణికంత, చరణ్ చారి పాల్గొన్నారు



# గ్రేటర్ హైదరాబాద్



# జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల, (వుదయం ప్రతినిధి) :** ఔత్సాహిక క్రీడాకారులకు సీఎం కప్ గొప్ప అవకాశమని, జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం గద్వాల ఇండోర్ మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదనపు ఎస్పి శంకర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సీఎం కప్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. చీకట్లో ఏదైనా వస్తువును వెతికేందుకు టార్చ్ లైట్లు ఎలా వినియోగిస్తామో అలాగే ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ టార్చ్ ర్యాలీ దోహదపడుతుందన్నారు. యువతకు తన సందేశాలతో జాగృతం చేసిన స్వామి వివేకానంద జయంతి రోజునే ఈ సీఎం కప్ కార్యక్రమం ప్రారంభించుకోవడం శుభసూచకమని పేర్కొన్నారు. స్వామీజీ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో వ్యసనాలను రూపుమాపి, నవ సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ క్రీడలకు వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని ఆటలు ఆడేందుకు కేటాయిస్తే ఆనందంగా ఉండవచ్చన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రుల వైఖరిలోనూ మార్పు వచ్చిందని పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ చాలామంది ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి జోగులాంబ గద్వాల ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఉక్కు కండరాలు, దృఢమైన శరీరం కలిగిన యువత దేశాభివృద్ధికి అవసరమని పేర్కొన్న స్వామి వివేకానంద సూక్తులను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

అదనపు ఎస్పీ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండడమే కాక మానసికంగానూ ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. గ్రామస్థాయిలో నుంచి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయన్నారు. దేశంలో 140 కోట్లకు పైగా జనాభా ఉండగా అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించే క్రీడాకారుల సంఖ్య తక్కువగా ఉందని, యువత సీఎం కప్ ద్వారా అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఫలితంగా పుట్టిన ఊరుకు, దేశానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉండాలని దాంతో ఏ పని చేసినా విజయవంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు క్రీడాకారులకు సీఎం కప్ టీ షర్టులను అందజేశారు. అనంతరం టార్చ్ ను వెలిగించి ర్యాలీ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, డివైఎస్ఓ కృష్ణయ్య, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి బీసన్న, పలువురు పిఈటిలు, పీడీలు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రిజిస్ట్రీ యాప్‌లో నమోదు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్

**గద్వాల, వుదయం ప్రతినిధి :** రైతులు జనవరి 15వ తేదీకి లోపుల ఫార్మర్ రిజిస్ట్రీలో యాప్ లో నమోదు చేసుకొని పీఎం కిసాన్ లబ్ధిని పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ తెలిపారు. సోమవారం గద్వాల మండలం వెంకంపేట రెవెన్యూ గ్రామంలోని నది అగ్రహారం గ్రామంలో రైతులతో సమావేశమై ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకంలో ప్రతి అర్హ రైతుకు సంవత్సరానికి ₹6,000 నగదు లబ్ధి అందించబడుతుందని తెలిపారు. ఈ లబ్ధిని పొందడానికి రైతులు తప్పనిసరిగా ఈనెల 15వ తేదీకి ముందే ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ ఆధార్ నంబరు లింక్ చేయబడిన ఫోన్ నంబరుతో ఫార్మర్ రిజిస్ట్రీలో పూర్తి హిస్టరీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా నమోదు అయిన ప్రతి రైతుకు 11 అంకెల యూనిక్ రిజిస్ట్రేషన్ నంబరు కల్పించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో పీఎం కిసాన్ లబ్ధి పొందడానికి ఈ రిజిస్ట్రేషన్ నంబరు చాలా ముఖ్యమైనది తెలిపారు. కేవలం కేవైసీ చేయించిన, రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన రైతులకే లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రైతులు ఈనెల 15వ తేదీకి ముందే, తమ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చు లేదా మీసేవా కేంద్రాలు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు :** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 కబడ్డీ జూనియర్స్ పోటీలలో నాలుగో స్థానం సాధించిన తెలంగాణ జట్టుకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పోటీలలో పాల్గొన్న జట్టు సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జట్టు జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జట్టు మేనేజర్ గోపాల్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు :** సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 164వ జయంతినీ పురస్కరించుకొని గురువారం పటాన్చెరు పట్టణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజును దేశ వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయాలను సద్వినియోగించుకోవాలి

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**పాపన్నపేట, వుదయం ప్రతినిది:** విద్యతోనే సమాజాభివృద్ధి అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. పొడ్చన్ పల్లి గ్రామంలో సోమవారం నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ వెంకయ్య (ఏసు), గంగుల రజినీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ యాదయ్య తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు వంద శాతం

- వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందించాలి
- వైద్యంతోపాటు పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలి
- త్వరలో మెడికల్ కళాశాల వద్ద 550 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం
- పారిశుధ్య కార్మికుల ముగ్గుల పోటి విజేతలకు నగదు బహుమతులు అందజేత
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సోమవారం నాడు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పలు వార్డులలో పారిశుద్ధ్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ చుట్టు శుభ్రత ఉంచుతూ నియోజకవర్గ ప్రజలకు ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్యంతో పాటు పారిశుధ్యం 100% శుభ్రత ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని ఆయన సూచించారు. ఈ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి వైద్య ఆరోగ్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల నెట్ వర్క్ సేవలను వైద్యులు మెరుగ్గాఉపయోగించుకొని ఈ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అధిక మొత్తంలో అందించాలని సూచించారు. ఒకవైపు ఆరోగ్యం మరొకవైపు పారిశుధ్యం,శుభ్రత పాటింపులో నిర్లక్ష్యం వహించరాదనిసూచించారు. త్వరలో మెడికల్ కళాశాల వద్ద 550 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభం చేస్తామని అన్నారు.డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రథమ స్థాయిలో నిలిచిన వారికి 8వేల నగదు,ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి 6వేల నగదు మూడో స్థానంలో నిలిచిన వారికి 4వేల స్థానంలో నిలిచిన వారికి 2వేల నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, జక్కరాజ్ కుమార్ డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్,రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవిశంకర్,డాక్టర్ హనుమంత రావు,డాక్టర్ రోహిత్, డాక్టర్ అజీమ్, డాక్టర్ సూర్యనారాయణ,డాక్టర్ కోటేశ్వర్ ,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల హెడ్ నర్సులు పద్మ,నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్,రూపా,రాణి, జానకి దేవి, జ్ఞానేశ్వరి, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, ఆసుపత్రి వైద్యులు, సానిటరీ పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి మూడే దరఖాస్తులు



**అందోల్, వుదయం ప్రతినిధి :** మెదక్ జిల్లా అల్లాదుర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ముచ్చటగా మూడు దరఖాస్తులు వచ్చాయి. అందులో రెండు పెన్షన్ సంబంధించి మరొకటి భూమి సమస్య గురించి వచ్చినట్లు ఎంపీడీవో మల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షకు చంద్రశేఖర్ అల్లాదుర్గం గడి పెద్దాపూర్ వైద్య అధికారులు ఏవో అగ్రికల్చర్ ఏపీఓ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి ఏపీఎం తదితరులు పాల్గొన్నారు

# యువతకు ఆదర్శం స్వామి వివేకానందుని జీవితం

## బీజెపీ రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి



**నారాయణపేట టౌన్, వుదయం ప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం అని బిజె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి అన్నా రు..సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భం గా నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకా నంద విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో యువశక్తిదే భవి ష్యత్తు అని అలాంటి యువ శక్తిని నిరంతరము మేల్కొల్పే ప్రవచనాలు ఇచ్చిన గొప్ప స్ఫూర్తి ప్రదాత స్వామి వివే కానం దాన్ని అన్నారు.స్వామి వివే కానంద ఆశయాలను ఆచరణలో పెడుతూ యువ కులు ఆయన చూపిన బాట లో పయనించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ ,పట్టణ బిజెపి అధ్యక్షు డు పోషల్ వినోద్ తదితరులు పాల్గొ న్నారు.

# జిల్లా అధ్యక్షురాలిగా కపిలవాయి కల్పన



**నాగర్ కర్నూల్ వుదయం ప్రతినిధి :** రాష్ట్ర హిందూ సభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలుగా కపిలవాయి కల్పనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఆదివారం కర్నూలు జిల్లా కేంద్రంలోని అపోహ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన హిందూ రాష్ట్ర సభ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు , జిల్లా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . అందులో భాగంగా రాష్ట్ర హిందూ సభ అధ్యక్షుడిగా రవికుమార్ ,నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షురాలిగా కపిలవాయి కల్పన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కపిలవాయి కల్పన మాట్లాడుతూ. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తెలంగాణలో రాష్ట్ర హిందూ సమాజాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సాయి లీల, తేజస్విని పాల్గొన్నారు.

# సృజనాత్మకతను పెంపొందించుకోవాలి




**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి :** దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., స్వామి వివేకానంద సూక్తులు, ఉపన్యాసాలు ప్రపంచ నలుమూలల వ్యాపించాయని చెప్పారు. యువత వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

ప్రతి యువతలో సంకల్పం, ధైర్యం, సృజనాత్మకతను పెంపొందించడానికి, సానుకూల ఆలోచనలకు ప్రేరణ ఇవ్వడానికి యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

స్వామి వివేకానంద మాటల్లో చెప్పాలంటే, యువత దేశానికి శక్తి, యువత మార్పుకు ప్రేరణ అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశ భవిష్యత్తు యువతరం వ్యక్తిత్వం, విశ్వాసం, ఆలోచనలతోనే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా యువజన సర్వీసు క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా అధికారులు డీఈఓ రమేష్ కుమార్, నర్సింగ్ రావు, చిన్న ఓబులేష్, శ్రీరాములు, అరుణ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు యంత్రాంగం సంసిద్ధం

**కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్, వుదయం ప్రతినిధి :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సెక్రటేరియట్ నుండి రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవితో కలిసి జిల్లాల కలెక్టర్లు మునిసిపల్ అధికారులతో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో సమర్థవంతంగా నిర్వర్తించేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు.

ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు జరిగేలా అధికారులు అవసరమైన ముందస్తు ఏర్పాట్లతో పాటు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలోని 65 వార్డుల్లో నేడు ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఈ నెల 16వ తేదీన ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి చెన్నూరి వెంకటయ్య సస్పెండ్

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యవహరించిన చెన్నూరి వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు విరుద్ధంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యవహరించినందుకు మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెన్నూరి వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు పార్టీకి వ్యతిరేకంగా పని చేయడం, పార్టీ నిర్ణయాలను అతిక్రమించడం, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో పార్టీ సిద్ధాంతాల ప్రకారం మండల కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం జరిగిందని తెలిపారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



మహాదేవపూర్ మండల కేంద్రంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సోమవారం నెహ్రూ యూత్ క్లబ్ నాయకుడు ఆన్కారి ప్రభాకర్ స్నేహితుల బృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు,మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ లు మాట్లాడుతూ స్వామి వివేకానంద మాటలు యువకుల హృదయంలో నేటికీ ప్రకంపనలు సృష్టిస్తున్నాయన్నారు ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయి అని ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయి అని అందుకే ఆయన జయంతి రోజైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం లేదా నేషనల్ యూత్ డే నిర్వహిస్తారని అన్నారు వివేకానందుడి ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్సవం జరుపుకుంటున్నాం అని జనవరి 12వ రోజును యువ దివస్ అని కూడా పిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కె పవన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు వార్డు మెంబర్ అశ్రర్ ఖరేషి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గడ్డం స్వామి, పడాల రాజమౌళి, మొహమ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరప్రసాద్, వామన్ రావు,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలతో యువత విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారు

**ఖానాపురం, జనవరి 12 (వుదయం ప్రతినిధి):**




ఆటల పోటీలతో యువత, విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని మండల తాహసిల్దార్ నంగునూరి రమేష్, మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మండల యువతకు విద్యార్థులకు తెలిపారు.ముఖ్యమంత్రి కప్ క్రీడలలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్టాచ్ జ్యోతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తో కలిసి తహసిల్దార్, ఎంపీడీవో ప్రారంభించి క్రీడాకారులతో కలిసి క్రీడా మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం కప్పు క్రీడల ఉత్సవాల్లో భాగంగా గ్రామస్థాయి నుంచి మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల వరకు ఆటల పోటీలు కొనసాగుతాయని తెలుపుతూ, ఇట్టి క్రీడాల పోటీలలో ఆసక్తిగల విద్యార్థులు యువత పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని మండల యువతకు విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్, ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకటప్రసాదరావు, ఎం.డి. అజహార్, శాఖమూరి ముఖేష్ చౌదరి, గుల్లపెల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, కందుల రామ, భూక్య స్రవంతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తాఫా, గ్రామ కోతుల నివారణ కమిటీ అధ్యక్షుడు డెంకల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బరిగెల వీరన్న, విద్యార్థులు, క్రీడాకారులు రెవిన్యూ, మండల, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సి.ఎమ్ రేవంత్ రెడ్డి కి ఆహ్వానం

**అలంపూర్ జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం నందు 2026 సంవత్సరం తేదీ: 19.01.2026 నుండి 23.01.2026 వరకు నిర్వహించనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవములకు, తేదీ: 14.02.2026 నుండి 18.02.2026 వరకు నిర్వహించనున్న శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవములకు, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖని ఆహ్వానిస్తూ ఆలయ ఈ.ఓ. దీప్తి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ అర్చకులు డి. కృష్ణమూర్తి శర్మ, వేద పండితులు డి. జానకిరాం శర్మ పాల్గొన్నారు.

# సంకాపురం గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**అలంపూర్ జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



అయిజ మండలంలోని సంకాపురం గ్రామంలో స్వామి వివేకానంద 164 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివేకానంద విగ్రహానికి గ్రామ సర్పంచ్ రాజీవ్ జాగీర్దార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా సర్పంచ్ రాజీవ్ జాగీర్దార్ తన స్వంత ఖర్చులతో విద్యార్థిని, విద్యార్థులకు వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రామకృష్ణ సేవా సమితి సభ్యులు వెంకట్రాములు, సత్య నారాయణ, సూర్యనారాయణ, గోపాల్, జయరాములు, దేవర గోపాల్, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతల తరలింపు లో 102 అమ్మ ఒడి వాహనాలే కీలకం

**నారాయణపేట టౌన్ జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



గర్భిణులు, బాలింతల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకొచ్చిన 102అమ్మఒడి పథకం ప్రజలకు అందుబాటులో తీసుకువస్తున్నట్లు ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ అధికారి రవికుమార్ తెలిపారు. వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడొద్దనే సదుద్దేశంతో రాష్ట్ర సర్కార్ ఈ పథకం కింద 102 వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.అవసరమైనవారు 102కు కాల్ చేస్తే వీలైనంత తొందరలో అక్కడికి చేరుకొని,దవాఖానలకు చేరవేస్తున్నాయి అన్నారు. అంతేకాకుండా వైద్య పరీక్షలు, లేదా ప్రసవం అనంతరం మళ్లీ ఇంటి వద్దకు ఉచితంగా చేర వేస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఉచితంగా తరలిస్తు మారుమూల గ్రామాలకు సైతం 102 అమ్మఒడి వాహనాలు చేర వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 50 అమ్మ ఒడి 102వాహనాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం నవంబర్ వరకు జిల్లా వ్యాప్తంగా 3,12,207 మంది మహిళలు వీటి సేవలను సద్వినియోగం చేసుకోగా మొత్తం 1,05732 ట్రిప్పులు తిరిగినట్లు ఆయన తెలిపారు. 102అమ్మఒడి సేవలపై జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ వాహనాలతో గర్భిణులు, బాలింతలకు వ్యయ ప్రయాసలు తప్పడంతోపాటు సురక్షితమైన ప్రయాణం లభిస్తున్నదని, ఆశా కార్యకర్తలు,వైద్యశాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**



మండలం కాట్రపల్లి గ్రామంలో శ్రీ స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విగ్రహ దాత ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై, అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,స్థానిక సర్పంచ్ రాపాక పద్మ, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎండీ అన్వర్,వివేకానంద యూత్ వ్యవస్థపాక అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాస్, చెన్నబోయిన విజయ్ కుమార్, కత్తి సుధాకర్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**



మండల కేంద్రానికి చెందిన ఐత భగవాన్ ,ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా,వారి చిత్రపటానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పూలమాలలను వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట..మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ రమేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి సోడపు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**ఖానాపురం, జనవరి 12 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు శ్రీ చైతన్య యూత్ అధ్యక్షుడు చింతల శ్రావణ్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఆయా యూత్ యువజన సంఘాలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొనకటి రాజు, భగత్ యూత్ అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్ రావు, నేత యువజన సంఘం అధ్యక్షుడు కన్న బోయిన చిరంజీవి, శ్రీ చైతన్య యూత్ కార్యదర్శి చేపూరి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు జంగిలి చంద్రమొగిలి, కన్వీనర్ సింగిరెడ్డి విజేందర్, సహాయ కార్యదర్శి గాలి రాజు, సభ్యులు అనుముల దామోదర్, బోడ బాలాజీ, వోడపెల్లి సునీల్, వల్లె పవన్ కళ్యాణ్, గోనె మహేష్, కదిర కరుణాకర్, నలుగురి మురళి, లొంక అశోక్, చెట్టే కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి ని కలసిన రవీందర్ నాయక్

**హనుమకొండ టౌన్, జనవరి 12 (వుదయం ప్రతినిధి) :**



హనమకొండ రామకృష్ణ కాలనీ లో సోమవారం కూడా చైర్మన్, హనమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని వరంగల్ జిల్లా సంగెం మండలం పెద్ద తండా ఉపసర్పంచ్, డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ గుగులోతు. రవీందర్ నాయక్, రాంచంద్రపురం సర్పంచ్ పులి రమేష్ గౌడ్,వార్డ్ సభ్యులు పుష్ప గుచ్చేము అ ంద చేశారు. వెంకట్రాంరెడ్డి మాట్లాడుత గ్రామఅభివృద్ధికి తన వంతు కృషి చేస్థానని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటలో ఉండాలని సూచించారు.

## మునిసిపల్ తుది ఓటర్ జాబితా విడుదల చేసిన మునిసిపల్ కమిషనర్ సి. హెచ్. సైదులు

**అలంపూర్ జనవరి 12 (వుదయం ప్రతినిధి)**




జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా మునిసిపల్ వార్డుల వారీగా తుది ఓటర్ జాబితాను సోమవారం కార్యాలయ ఆవరణలో మునిసిపల్ కమిషనర్ సైదులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పట్టణంలోని 20 వార్డులకు సంబంధించిన తుది ఓటర్ జాబితాను మునిసిపల్ కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయం లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, సీనియర్ అకౌంటెంట్ ప్రదీప్ చంద్ర, టిపిబిఓ సాత్విక్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ చెట్లను నాటిన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి



**అందోల్ జనవరి 12 (వుదయం ప్రతినిధి)**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని సీతానగర్ గ్రామంలో సోమవారం రైతు బాదేన తుకారం పొలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆయిల్ ఫామ్ చెట్లను నాటిన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఆయిల్ ఫామ్ ద్వారా రైతులకు ఎంతగానో మేలు జ రుగుతుంద న్నారు. అ ల్లాదుర్గ ం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి చెట్లను నాటి మొక్కలను పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో ఏ ఈ ఓ నవీన్ కుమార్ ,జాన్సన్,ఫీల్డ్ మేనేజర్, జైపాల్ ,సర్పంచ్ శోభ సంతోష్, రమేష్ ,వెంకటేష్ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**రాయపర్తి వుదయం ప్రతినిధి**




ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం ఊకల్, మండల కేంద్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల కింద రూ. 20 లక్షల వ్యయంతో మంజూరైన పల్లె దవాఖానను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరై అనంతరం డిఎంహెచ్వో సాంబశివరావు తో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి రెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పల్లె దవాఖానల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకే పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే చికిత్స పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, రాయపర్తి మండల అభివృద్ధికి అవసరమైన అన్ని రంగాల్లో తాము కట్టుబడి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలని లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ పథకాలు మహిళల గౌరవాన్ని కాపాడుతూ స మాజ ంలో స మాన త్వాన్ని పెంపొందించ దంలో కీలక పాత్ర పోషిస్తు న్నాయని అ న్నారు. ప్ర భుత్వ సంక్షేమ ప థ కాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా పూర్తి పారదర్శకత్వంతో అమలు జరుగుతుందని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గారే సంహేంద్ర బిక్షపతి, లాలి ,స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు, వివిధ గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ సామాజిక వర్గ ప్రజల ఆత్మగౌరవం పెంపొందే విధంగా కృషి చేస్తున్నాం

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



బీసీ సామాజిక వర్గ ప్రజల ఆత్మగౌరవం పెంపొందే విధంగా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘ నాయకుడు మహాదేవపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గడ్డం స్వామి అన్నారు సోమవారం బీసీ సంఘం నాయకులతో కలిసి మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ బీసీ సామాజిక ప్రజల ఆత్మగౌరవం పెంపొందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత నాలుగు రోజుల క్రితం స్థానికంగా ఉన్న కొందరు నాయకుల సూచనల మేరకు రామకృష్ణయ్య అనే ఒక నాయకుడు ప్రెస్ మీట్ లో మా ప్రియతమ నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వాఖ్య లు చేయడంతో రామకృష్ణయ్య కు కౌంటర్ గా బీసీ సంఘం నాయకులు గా మాట్లాడడం జరిగిందే కానీ బీసీ సామాజిక ప్రజలను చులకన చేసి మాట్లాడలేదని అన్నారు ప్రతిక్షణం బీసీ సామాజిక వర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి ఆత్మ గౌరవం పెంపొందే విధంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రెడ్డి గాండ్లకు సంబంధించి బీసీ సర్టిఫికెట్లు జారీ విషయంపై శ్రీధర్ బాబుకు ఎలాంటి సంబంధం లేదనే విషయాన్ని మరోసారి బీసీ సంఘం తరపున చెప్పడం జరుగుతుందని శ్రీధర్ బాబు పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు పడాల రాజమౌళి, అశ్రర్ ఖురేసి, మహమ్మద్, చీర్లవంచ చంద్రశేఖర్, బీసీ సంఘం నాయకులు నిన్నెల గట్టయ్య, కడార్ల నాగరాజ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఖాళీగా ఉండకుండా తమ భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా కృషి చేయాలి: డి ఎస్ పి సూర్యనారాయణ

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



యువత ఖాళీగా ఉండకుండా తమ భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా కృషి చేయాలని కాటారం డి ఎస్ పి సూర్య నారాయణ అన్నారు. సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాటారం డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు తో కలిసి విజేతలకు సంబంధించి మొదటి విజేత జట్టుకు 20వేల రూపాయల నగదు బహుమతి రెండవ విజేత జట్టుకు 10వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు,అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రక్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రికెట్ పోటీలను క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయవంతం చేసిన క్రీడాకారులు, మేనేజ్మెంట్ తో పాటు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. పోలీసు శాఖ యువత ఉన్నతికి ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యువత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే యువత దుర్వ్యసనాలకు పాల్పడకుండా రోడ్డు నియమాలను పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తెలంగాణ ప్రభుత్వం రోడ్డు మాసోత్సవాలు నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అలాగే యువత మొబైల్ కు అలవాటు పడి శారీరక మానసిక ఉల్లాసాని కోల్పోకుండా ఆటల పోటీలకు సమయం కేటాయించాలని అన్నారు.సైబర్ మోసాల పై అవగాహన కలిగి ఉండి ఆర్థికంగా నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త పడాలని అన్నారు.ప్రతీ మనిషి జీవితంలో సమయం అత్యంత విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువత ఖాళీగా ఉండకుండా తమ భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా ఏదైనా పని చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సహాయం అందించడంతో ప్రభుత్వం రివార్డ్ పొందడంతో పాటు ప్రమాదాలు జరిగి గాయపడిన వారిని రక్షించే అవకాశం ఉంటుందని అన్నారు. రహదారి భద్రత విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లకు ఫిర్యాదులు చేయడానికి వచ్చే వారు ద్విచక్ర వాహనాలపై వస్తే హెల్మెట్ తో వస్తేనే పోలీస్ స్టేషన్లోకి అనుమతించాలని పోలీసులకు సూచించారు. యువతకోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ను కోరారు. అనంతరం జిల్లా గ్రంథాలయం చైర్మెన్ కోట రాజబాబు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని క్రీడా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని స్వామీ వివేకానంద దేశ సనాతన ధర్మం,సర్వమతాల సారాంశం ఒక్కటే అని ప్రపంచానికి చాటి చెప్పారని, అలాగే క్రీడా మైదానం సర్వమతాలకు సమ్మేళనానికి చిహ్నమని క్రీడా మైదానంలో అందరూ కలిసి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తార ని అ న్నారు. యువత పెడదోవ పట్టకుండా పోలీసు శాఖ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని,మేము సైతం సమాజ అభివృద్ధిలో భాగస్వాములుతామని మేము సైతం యువతను సన్మార్గంలో నడిపించడానికి చేయుట నందిస్తామని ముందుకు వస్తున్న పోలీసు శాఖను అభినందించాలని అన్నారు. యువతకోసం కాంపిటీటివ్ పరీక్షలలో పాల్గొని ఉన్నతంగా ఎదగడానికి పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు.వాలీబాల్ క్రీడను ప్రోత్సహించడానికి ఐదు మండలాల్లోని 25 గ్రామాలలో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా వాలీబాల్ కిట్లను అందించడం అభినందనీయమని, సిఐ వెంకటేశ్వరరావు తోపాటు విదేశాలలో స్థిరపడిన వారి మిత్రుడు వినోద్ సహకారంతో వాలీబాల్ కిట్లు అందజేయడం అభినందనీయమని ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పలిమెల ఎస్సైలు పవన్ కుమార్ సాయి శశాంక్, రమేష్ తో పాటు సర్పంచ్ లు హసీనా బానో అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్, తుంగల శ్రీజ సంతోష్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, పోలీస్ సిబ్బంది క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు.

# కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు..

**వెంకటాపురం జనవరి 12(వుదయం ప్రతినిది)**





కాపేడ్ సంస్థ ఆధ్వర్యంలో కాపేడ్ గ్రౌండ్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 38 మంది మహిళలు కాపేడ్ సంస్థ డైరెక్టర్ లూర్దురాజు సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాపేడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ చాలా ముఖ్యమైనదనీ, ఇది మన యొక్క సంస్కృతి సంప్రదాయాలను వ్యక్తపరిచే ఒక గొప్ప పండుగ అని తెలియజేశారు. ఇప్పుడున్న ఆధునిక యుగంలో మహిళలు ఇంటి వద్ద ఉన్నటువంటి వారు పండుగలనుసాంప్రదాయపరంగా జరుపుకోవడం లేదని వాటి యొక్క ప్రాముఖ్యతను గుర్తించి వాటిని ఆచరించాలని తెలియజేశారు. ఈ యొక్క ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డైరెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క పోటీలో పాల్గొన్న పదిమంది మహిళలకు మొదటి ,రెండవ , మూడవ బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఈ యొక్క పోటీలో పాల్గొన్న మహిళలు అందరికీ పార్టిసిపేషన్ బహుమతిని అందజేశారు. ఈ యొక్క ముగ్గుల పోటీలలో కాఫేడ్ సంస్థ డైరెక్టర లూర్దు రాజు కోఆర్డినేటర్స్ హనుమంతు కామేషు సిబ్బంది, చారి, తదితరులు పాల్గొన్నారు.



# రోహింగ్యాలపై ఊచకోత

ద హేగ్: ముస్లింలకు చెందిన మైనార్టీ వర్గం రోహింగ్యాలపై 2017లో మయన్మార్‌లో తీవ్ర స్థాయిలో ఊచకోత జరిగింది. ఆ కేసుపై ఇవాళ అంతర్జాతీయ కోర్టు లో వాదనలు ప్రారంభం అయ్యాయి.
రోహింగ్యా మైనార్టీలను మయన్మార్ మిలిటరీ టార్గెట్ చేసి మరీ విధ్వంసం సృష్టించినట్లు గాంబియా న్యాయశాఖ మంత్రి దావద్ జాల్లో కోర్టులో ఆరోపించారు. 2019లో పశ్చిమ ఆఫ్రికాకు చెందిన గాంబియా అంతర్జాతీయ కోర్టులో తొలుత ఈ కేసును ఫైల్ చేసింది. 1948 ఊచకోత ఒప్పందాన్ని మయన్మార్ మిలిటరీ ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. కానీ మయన్మార్ మిలిటరీ మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. గాంబియా తరపున లాయర్ పాల్ ఎస్ రీచ్లర్ వాదించారు.
2017లో రాఖిని రాష్ట్రంలో రోహింగ్యా తిరుగుబాటు గ్రూపుపై దాడి జరిగిన తర్వాత మయన్మార్ మిలిటరీ భారీ చర్య చేపట్టింది. భద్రతా బలగాలు సామూహిక అత్యాచారాలకు పాల్పడ్డారు. వేల మందిని చంపారు. వేలాది ఇండ్లను కాల్చేశారు. దీంతో సుమారు 8 లక్షల మంది రోహింగ్యాలు పొరుగు దేశం బంగ్లాదేశ్‌లోకి పారిపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికీ బోర్డర్ వద్ద శరణార్థ క్యాంపుల్లో సుమారు రెండు లక్షల మంది జీవిస్తున్నారు. గత ఏడాది ట్రంప్ అకస్మాత్తుగా నిధుల్ని ఆపేయడంతో ఆ క్యాంపుల వద్ద పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. తిరుగబాటు దళాల మధ్య జరిగిన అంతర్గత ఘర్షణ వల్ల రోహింగ్యా సమస్య ఉత్పన్నమైనట్లు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆంగ్ సాన్ సూకీ అన్నారు.

# బంగ్లాదేశ్‌లో మరో హిందువు మృతి



**బంగ్లాదేశ్ :** మైనారిటీలపై దాడులతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్ లో మరో హిందువు ప్రాణాలు కోల్పోయాడు. అవామీ లీగ్ అనే హిందూ సంస్థకు చెందిన హిందూ నాయకుడు, సంగీత కారుడు అయిన ప్రోలోయ్ చాకి (60) ఆదివారం సాయంత్రం పోలీసు కస్టడీలో కన్నుమూశాడు. ప్రోలోయ్.. షేక్ హసీనా ప్రభుత్వంలో కల్చరల్ ఎఫైర్స్ విభాగంలో సెక్రటరీగా పని చేశాడు. పబ్నా ప్రాంతం, పతర్తాలాలోని తన నివాసం నుంచి గత డిసెంబర్ 16న ప్రోలోయ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
2024లో జరిగిన ఒక బాంబు పేలుడు కేసుకు సంబంధించి అతడిని అరెస్టు చేశారు. అక్కడి పోలీసుల కథనం ప్రకారం.. ప్రోలోయ్ కు మధుమేహం సహా అనేక ఆరోగ్య సమస్యలున్నాయి. ఈ క్రమంలో జైలులో ఉన్న అతడు శుక్రవారం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో మొదట స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం రాజ్ షాహి మెడికల్ హాస్పిటల్ కు తీసుకెళ్తుండగా.. ఆదివారం రాత్రి ప్రోలోయ్ మరణించాడు. కాగా.. ప్రోలోయ్ మరణంపై అతడి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే అతడు మరణించినట్లు చెప్పారు. తన తండ్రికి గుండె సమస్య ఉందని, అయినప్పటికీ తగిన చికిత్స అందించడంలో పోలీసులు విఫలమయ్యారని అతడి కొడుకు సని చాకి ఆరోపించారు.

# పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలో భారీ బాంబు పేలుడు



**పాకిస్తాన్:** పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు పోలీసు అధికారులు మరణించారు. పాకిస్తాన్ అంతర్గత మంత్రి మొహ్సిన్ నఖ్వీ బాంబు దాడిని ఖండించారు.
ఆఫ్ఘన్ సరిహద్దుకు సమీపంలోని ట్యాంక్ జిల్లాలో బాంబు పేలుడు చోటు చేసుకుంది. మరణించిన వారిలో స్థానిక పోలీసు చీఫ్ ఇషాక్ అహ్మద్ ఉన్నారు. దర్యాప్తు కొనసాగుతోందని, ఈ సంఘటన గురించి మరిన్ని వివరాలు అందించడానికి పోలీసు అధికారులు నిరాకరించారు. ఈ దాడికి ఏ సంస్థ ఇంకా బాధ్యత వహించలేదు. పాకిస్తాన్ తాలిబన్ లేదా తెహ్రిక్ఎతాలిబన్ పాకిస్తాన్ దాడికి పాల్పడి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.
ఇటీవలి నెలల్లో తెహ్రిక్ఎతాలిబన్ పాకిస్తాన్ భద్రతా సిబ్బంది, పౌరులపై దాడులను పెంచింది. తెహ్రీక్ఇతాలిబాన్ పాకిస్తాన్ తప్పనిసరిగా ఆఫ్ఘన్ తాలిబాన్ కు మిత్రదేశం, కానీ అది ఒక ప్రత్యేక సంస్థ. 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్ తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి టీటీపీ మరింత బలంగా వేళ్లూనుకుంది. పాకిస్తాన్‌పై దాడులకు, ఆఫ్ఘనిస్తాన్ తన భూభాగాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతిస్తోందని పాకిస్తాన్ ఆరోపిస్తోంది.




# బురఖా తీసిన యువతి వీడియో వైరల్

**ఇరాన్:** ఇరాన్ దేశంలో ఖమేనికి వ్యతిరేకంగా నిరసనలు తారస్థాయికి చేరాయి. ఖమేనీకి వ్యతిరేకంగా నిరసనలు చినికి చినికి గాలి వానలాగా మారాయి.
చివరికి ఆ దేశంలో పరిస్థితిని అదుపు తప్పేలా చేశాయి. ఇప్పటికే ఆ దేశంలో నిరసనల వల్ల వందల మంది చనిపోయారు. వేలమంది గాయపడ్డారు. ఇటీవల ఇరాన్ మహిళలు సిగరెట్లు వెలిగించుకొని, ఖమేనీ చిత్రపటాన్ని తగలబెట్టారు. దానికి సంబంధించిన వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయింది.
ఇప్పుడు దానికి మించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఖమేనీ కి వ్యతిరేకంగా ఓ యువతి తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసింది. తన బురఖా తొలగించుకొని.. నినాదాలు చేసింది. "మేము ఇప్పుడు స్వేచ్ఛా అనుభవిస్తున్నాం. గాలిని



ముక్కుల నిండా పీల్చుతున్నాం. ఇది మా పోరాటానికి దక్కిన గౌరవం. ఇకపై మేము ఇలానే ఉంటాం. మా స్వాభిమానాన్ని కొనసాగిస్తుంటాం. మాకు సంబంధించిన వరకు ఇకపై ఏ శక్తి కూడా అడ్డుకోలేదు. ధైర్యంగా అడుగులు వేయడం మేము నేర్చుకుంటామని" ఆ యువతి వ్యాఖ్యానించింది.
గతంలో ఇరాన్ దేశంలో మహిళలపై తీవ్ర ఆంక్షలు ఉండేవి. చట్టాల పేరు చెప్పి మహిళలను ఇబ్బంది పెట్టేవారు. బయటికి వెళ్లడానికి ఒప్పుకునేవారు కాదు. చదువు విషయంలో కూడా రకరకాల ఆటంకాలు కల్పించేవారు. అయితే ఎప్పుడైతే మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన స్వరం వినిపించడం మొదలుపెట్టారో.. అప్పటి నుంచి పరిస్థితులు మారిపోయాయి. చివరికి ఖమేనీ కుర్చీ కిందికి నీళ్లు వచ్చాయి. చివరికి అక్కడ ఖమేనీ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి వచ్చింది. అమెరికా కూడా దాడులకు పాల్పడే అవకాశం ఉండడంతో అక్కడ ఏ క్షణమైనా ఏమైనా జరగవచ్చని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దాని కంటే ముందే అక్కడ పరిస్థితులు మారిపోతున్నాయి. జనం లక్షల మంది వీధుల్లోకి వస్తున్నారు. ఖమేనీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. కొంతకాలంగా ఈ తరహా నిరసనలు అక్కడ పెరిగిపోతున్నాయి. సోషల్ మీడియాలో కూడా ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు ఎక్కువవుతున్నాయి.
ఖమేనీ అనేక రకాల చట్టాలను తీసుకొచ్చారు. అయితే ఇవన్నీ కూడా మహిళలకు వ్యతిరేకంగా ఉన్నాయి. మొదటి నుంచి కూడా మహిళలు ఖమేని కి వ్యతిరేకంగానే ఉద్యమాలు చేస్తున్నారు. ముఖ్యంగా వస్త్రధారణ విషయంలో ఖమేనీ కఠినమైన ఉత్తర్వులు జారీ చేశారు. అవి కాస్త వివాదాస్పదమయ్యాయి. అయినప్పటికీ, వాటి విషయంలో వెనక్కి తీసుకోవడానికి ఇరాన్ ప్రభుత్వం ఆసక్తి ప్రదర్శించలేదు. దీంతో అక్కడ నిరసనలు పెరిగిపోయాయి.

# మోడీ దెబ్బకు పాక్‌కు చుక్కలు



ఒకే దెబ్బకు రెండు పిట్టలు అని చిన్నప్పుడు చదువుకొని ఉంటాం కదా. అప్పుడప్పుడు ఈ నానుడి ఏదో ఒక సందర్భంలో వినే ఉంటాం కదా. ఇప్పుడు ఈ నానుడి ని మార్చుకోవాలి.
దానిని ఒకే దెబ్బకు మూడు పిట్టలు అని చదువుకోవాలి. ఈ నానుడిని అలా మార్చింది మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది అనే అక్కసుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మన మీద ఏకంగా 50 శాతం సుంకాలు విధించాడు కదా. ఇప్పుడు ఏకంగా దానిని 500 శాతానికి పెంచుతామని భయపెట్టిస్తున్నాడు. తద్వారా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. అమెరికాలో తన విధానాల పట్ల వస్తున్న వ్యతిరేకతను చల్లార్చడానికి ట్రంప్ ఇలాంటి పనికి మాలిన ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే సిరియా, క్యూబా, ఇరాన్, వెనిజులా దేశాల మీద దాడులు మొదలుపెట్టాడు ట్రంప్. చమురు వ్యాపారం మీద ఆధిపత్యం కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు.. అయితే, ప్రపంచంలోనే అతిపెద్ద కన్జ్యూమర్ మార్కెట్ అయిన భారత్ ను తన చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నాడు. ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏకపక్షంగా తోసిపుచ్చారు. అమెరికా ఎన్నిరకాలుగా ఒత్తిళ్లు తీసుకొచ్చినప్పటికీ, ఏమాత్రం తగ్గకుండా ముందడుగు వేస్తున్నారు ప్రధాన నరేంద్ర మోడీ. అమెరికా తయారుచేసిన ఎఫ్ 35 (F35), ఎఫ్ - 16(F16), ఎఫ్ 18 (F18), ఎఫ్ 21(F21) వంటి యుద్ధ విమానాలను కొనుగోలు చేసేది లేదని భారత్ స్పష్టం చేసింది. అంతేకాదు, ఈ యుద్ధ విమానాలను భారత్ వచ్చి తయారు చేస్తామని అమెరికా కంపెనీలో ఆఫర్ ఇచ్చినప్పటికీ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒప్పుకోలేదు. చివరికి ఫ్రాన్స్ దేశం రూపొందించిన రఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు చేయడానికి సిద్ధపడింది. ఇందులో ముఖ్యంగా రఫెల్ - ఎం అనే రకానికి చెందిన యుద్ధ విమానాలను భారత్ కొనుగోలు చేసింది. ఈ డీల్ విలువ వేల కోట్లు ఉంటుందని తెలుస్తోంది. రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ద్వారా భారత్ అటు అమెరికాకు, ఇటు చైనా కు ఏకకాలంలో స్పష్టమైన సమాధానం చెప్పింది. ఇప్పటికే మన ఆయుధ సామగ్రి ఎలా పనిచేస్తుందో పాకిస్తాన్ దేశానికి ఆపరేషన్ సిందూర్ ద్వారా అనుభవంలోకి వచ్చింది. వాస్తవానికి రఫెల్ డీల్ విజయవంతం కావద్దని చైనా అనుకుంది. అయితే భారత అభ్యర్థన మేరకు ఫ్రాన్స్ తమ దేశంలో కాకుండా.. భారత దేశంలో రఫెల్ యుద్ధ విమానాలను తయారు చేసింది. భవిష్యత్ కాలంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే ఫ్రాన్స్ నిపుణులు వచ్చి మరమ్మతు చేయాల్సి ఉంటుంది. ఐఎన్ఎస్ విక్రాంత్ ద్వారా రఫెల్ ను మనకు శత్రువులుగా ఉన్న దేశాల మీద ప్రయోగిస్తే.. అప్పుడుగాని భారత దేశ సామర్థ్యం ఏమిటో ప్రపంచానికి తెలుస్తుంది. రఫెల్ యుద్ధ విమానాల డీల్ నేపథ్యంలో సోషల్ మీడియాలో సారి ట్రంప్ అనే యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది.

## చైనాకు చెక్ పెట్టిన ఇండియా ఫ్రెండ్..
# డ్రాగన్ ఆట ముగిసినట్లే!



**జపాన్:** ప్రపంచ సాంకేతికత, ఆధునిక యుద్ధానికి పునాది అయిన అరుదైన భూమి లోహాలపై చైనా గుత్తాధిపత్యం కలిగి ఉంది. 2025లో చైనా విధించిన ఆంక్షల తరువాత ఇండియా స్నేహితుడు అయిన జపాన్ బీజింగ్‌కు చెక్ పెట్టింది. వాస్తవానికి ప్రపంచం ఇప్పటివరకు చైనాపై ఆధారపడిన విలువైన ఖనిజాలను వెలికితీసేందుకు జపాన్‌కు చెందిన ఒక భారీ నౌక బయలుదేరింది. దీంతో ఈ ఆటలో ఇకపై చైనా ఆట ముగిసినట్లే అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
రాయిటర్స్ నివేదికల ప్రకారం.. జపాన్ యొక్క పరీక్షా నౌక చిక్యూ, టోక్యో నుంచి దాదాపు 1,900 కిలోమీటర్ల దూరంలో ఉన్న మినామిటోరి ద్వీపం వైపు వెళుతోంది. ఈ ఓడ యొక్క లక్ష్యం చాలా సంక్లిష్టమైనది. ఎందుకంటే ఇది మినామిటోరి ద్వీపం ప్రాంతంలోని సముద్ర ఉపరితలం నుంచి 6 కిలోమీటర్లు (4 మైళ్ళు) దిగువన డైవ్ చేయబోతుంది. ఈ సముద్రపు అడుగున ఉన్న బురదలో అరుదైన మట్టి లోహాల అపార నిల్వలు ఉన్నాయని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ఇంత లోతు నుంచి నిరంతరం బురదను వెలికితీసి విశ్లేషించడం ప్రపంచంలో ఇదే మొదటిసారి అవుతుందని చెబుతున్నారు. 130 మంది సిబ్బంది, పరిశోధకుల బృందంతో కూడిన ఈ నౌక ఈ మిషన్‌ను పూర్తి చేసి ఫిబ్రవరి 14 నాటికి తిరిగి వస్తుందని సమాచారం.
ఈ రోజు మనం ఉపయోగించే స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రిక్ కార్లు, జాతీయ భద్రత కోసం మోహరించిన క్షిపణి వ్యవస్థల సృష్టిలో అరుదైన మట్టి లోహాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇప్పటివరకు జపాన్, పాశ్చాత్య దేశాలు ఈ ఖనిజాల కోసం చైనాపై ఆధారపడ్డాయి. అయితే బీజింగ్‌తో కొనసాగుతున్న దౌత్య వివాదాల మధ్య, చైనా ఈ ముఖ్యమైన ఖనిజాల ఎగుమతిపై అనేక ఆంక్షలు విధించింది. చైనా నుంచి ఈ "బ్లాక్‌మెయిలింగ్"ను నివారించడానికి, జపాన్ ఇప్పుడు సరికొత్త అన్వేషణ వైపు అడుగులు వేస్తోంది. ఈ మిషన్ విజయవంతమైతే సాంకేతిక రంగంలో సరఫరాలపై చైనా ఆధిపత్యం అంతం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.
పలు నివేదికల ప్రకారం.. జపాన్ ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా దీని కోసం సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వ మద్దతుతో నడుస్తున్న ఈ ప్రాజెక్టు అధిపతి షోయిచి ఇషి ఓడ ప్రారంభం అయినప్పుడు చాలా భావోద్వేగానికి గురయ్యాడు. సముద్ర మట్టానికి 6 కిలోమీటర్ల దిగువన వనరులను వెలికి తీయడం ఒక పెద్ద సాంకేతిక విజయం అని షోయిచి ఇషి చెప్పారు. ఈ విజయం జపాన్ వనరుల సేకరణ పద్ధతులను పూర్తిగా మారుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అలా చేస్తే స్కాలర్ షిప్‌లు కట్ చేస్తాం



బ్రిటీష్ యూనివర్సిటీల్లో ఇస్లాం రాడికలైజేషన్ పెరిగిపోతోంది. చాలా మంది ముస్లింలు ఈ అతివాద ప్రభావానికి గురవుతున్నారు. దీంతో తమ దేశానికి చెందిన ముస్లిం విద్యార్థులకు యూఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) కీలక హెచ్చరిక జారీ చేసింది.
బ్రిటన్ యూనివర్సిటీల్లో చదువుతున్న తమ దేశానికి చెందిన విద్యార్థులు ఇస్లాం రాడికలైజేషన్ కు గురై, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ లు ఆపేస్తామని హెచ్చరించింది.
ఇప్పటికే గత జూన్ లో అలాంటి కొందరు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు నిలిపివేసింది. రాడికలైజేషన్ ప్రభావం ఎక్కువగా కొన్ని బ్రిటన్ యూనివర్సిటీలను ఇప్పటికే బ్లాక్ చేసింది. వాటిల్లో చదివే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రద్దు చేసింది. కొంతకాలంగా బ్రిటన్ లో ఇస్లాం రాడికలైజేషన్ పై చర్చ జరుగుతోంది. దీనికి కారణం ముస్లిం బ్రదర్ హుడ్ అనే సున్నీ సంస్థ. ఈ సంస్థ కొన్ని బ్రిటన్ యూనివర్సిటీల్లో ముస్లిం యువతతోపాటు, మరికొందరు యువతను ఇస్లాం రాడికలైజేషన్ వైపు నడిపిస్తోంది. అంటే బ్రిటన్ ప్రజల్ని ఇస్లాం వైపు నడిపించడం, మత మార్పిడులు, ముస్లిం చట్టాల అమలు వంటి వాటి కోసం ప్రయత్నిస్తోంది. దీంతో ముస్లిం బ్రదర్ హుడ్ సంస్థను యూఏఈ తీవ్రవాద సంస్థగా పరిగణిస్తోంది. ఇదే సమయంలో బ్రిటన్ కూడా ఇలాగే చేయాలని యూఏఈ కోరుతోంది. కానీ, బ్రిటన్ దీనికి అంగీకరించడం లేదు.
అయితే, ముస్లిం బ్రదర్ హుడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న బ్రిటన్ యూనివర్సిటీల్లో చదివే తమ దేశ విద్యార్థుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని యూఏఈ నిర్ణయించింది. ఎందుకంటే ఈ రాడికలైజేషన్ ప్రభావం తమ దేశంపై కూడా పడే ఛాన్స్ ఉంది. అందుకే తమ దేశ స్టూడెంట్స్ వీటికి దూరంగా ఉండకపోతే స్కాలర్ షిప్ లు నిలిపివేస్తామని చెప్పింది. ఇటీవల యూఏఈ.. ప్రభుత్వం నుంచి స్కాలర్ షిప్ అందించే విదేశీ యూనివర్సిటీల వివరాల్ని ప్రకటించింది. అయితే, అందులో బ్రిటన్ కు చెందిన చాలా యూనివర్సిటీల్ని తొలగించింది. అమెరికా, ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీలను ఎంపిక చేసింది కానీ, బ్రిటన్ యూనివర్సిటీల్ని మాత్రం తొలగించింది.

# ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చేశాం



**మాస్కో:** అమెరికాకు చెందిన ఎఫ్16 యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు (F16 shot down) రష్యా కమాండర్ ప్రకటించారు. ఆ యుద్ధ విమానాన్ని ఉక్రెయిన్‌లో కూల్చినట్లు వెల్లడించారు. ఎస్300 ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీ ఆ యుద్ధ విమానాన్ని కూల్చినట్లు ఆయన తెలిపారు. రష్యా 1 టీవీకి చెందిన ఇంటర్వ్యూలో ఆ కమాండర్ ఈ విషయాన్ని చెప్పారు. అమెరికా సరఫరా చేసిన ఆ యుద్ధ విమానాన్ని తమ దళం కూల్చిన విమానాల్లో అరుదైనదని అన్నారు. ఎస్ 300 బ్యాటరీ నుంచి రెండు మిస్సైళ్లను వదిలామని, వాటి ధాటికి ఎఫ్16 నేలరాలినట్లు కమాండ్ తెలిపారు. తొలి క్షిపణి విమానాన్ని దెబ్బతీయగా.. రెండో క్షిపణితో దాన్ని చిత్తు చేశామన్నారు.
అయితే ఈ ఆపరేషన్ చేపట్టేందుకు తమకు చాలా సమయం పట్టిందన్నారు. ఆ విమానాన్ని ట్రాక్ చేశామని, కానీ ఆ విమానాన్ని కొట్టడం అసాధ్యం ఏమీ కాదు అని తెలిసినట్లు ఆ కమాండర్ వెల్లడించారు.అయితే ఈ అటాక్ ఎప్పుడు జరిగిందన్న తేదీని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. 2024 ఆగస్టులో ఉక్రెయిన్‌కు ఎఫ్16 యుద్ధ విమానాలు అందాయి.
ఇక ఇప్పటి వరకు ఆ యుద్ధంలో నాలుగు ఎఫ్16 యుద్ధ విమానాలు నేలకూలినట్లు తెలుస్తోంది. యురోపియన్ దేశాల అండతో ఉక్రెయిన్ ఆ యుద్ధ విమానాలు అందుతున్నాయి. 87 జెట్స్ స్థానంలో ఇప్పటి వరకు ఉక్రెయిన్‌కు 44 విమానాలు అందినట్లు తెలుస్తోంది

# ముస్లిం దేశాలకు "పెద్దన్న" కావాలని పాకిస్తాన్ ఆరాటం



పాకిస్తాన్ : పాకిస్తాన్ సైన్యానికి చీఫ్‌గా మారిన తర్వాత అసిమ్ మునీర్ ప్రవేశపెట్టిన ''డిఫెన్స్ డాక్ట్రిన్''(రక్షణ సిద్ధాంతం) కీలక లక్ష్యాలను వెల్లడిస్తోంది.
ముస్లిం దేశాలకు ''పెద్దన్న''గా వ్యవహరించాలని పాక్ తహతహలాడుతోంది. ఆయుధాల ఎగుమతి, వ్యూహాత్మక సంబంధాలు, ఒప్పందాలు, సైనిక శిక్షణా కార్యక్రమాల ద్వారా ముస్లిం దేశాలకు తానే సంరక్షకుడిని అనే భావన కలిగించాలని పాక్ ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు చెబుతున్నాయి. ప్రాంతీయ బెదిరింపులు, అస్థిరత ఎదుర్కొంటున్న ముస్లిం దేశాలకు అణ్వాయుధ రక్షణను అందించాలని పాకిస్తాన్ భావిస్తోంది. ముస్లిం ప్రపంచంలో పాకిస్తాన్ వద్ద మాత్రమే అణ్వాయుధాలు ఉన్నాయి. ఇజ్రాయిల్, ఇతర దేశాల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో మిత్రదేశాలకు వ్యూహాత్మక హామీలను అందించాలని పాక్ భావిస్తోంది. తద్వారా ఆయా దేశాల్లో తన పరపతి పెంచుకోవాలని చూస్తోంది. ఇప్పటికే సౌదీ అరేబియాపాకిస్తాన్ మధ్య వ్యూహాత్మక సైనిక ఒప్పందం జరిగింది. ఇందులో పాక్‌చైనాలు సంయుక్తంగా తయారు చేస్తున్న JF17 థండర్ యుద్ధ విమానాల ఒప్పందం ఒక్కటే సుమారు 3.7 బిలియన్ డాలర్ల విలువ ఉండొచ్చని అంచనా. ఇటీవల, పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ.. దాదాపు 8 ముస్లిం దేశాలు పాకిస్తాన్‌తో రక్షణ భాగస్వామ్యాలపై ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. పాక్ 202526 ఆర్థిక సంవత్సరంలో 8 బిలియన్ డాలర్ల విలువైన రక్షణ ఎగుమతుల ఆర్డర్లను పొందింది. రాబోయే మూడు నుంచి 5 ఏళ్లలో 20 బిలియన్ డాలర్ల ఆయుధ అమ్మకాలను లక్ష్యంగా పెట్టుకుంది.
అజర్‌బైజాన్‌కు 40 JF17 ఫైటర్ జెట్‌ల కోసం $4.6 బిలియన్ల ఒప్పందం కుదుర్చుకుంది. లిబియా, సూడాన్, బంగ్లాదేశ్‌లకు పెద్ద ఎత్తున ఆయుధాలను అమ్మే ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జోర్డాన్, ఈజిప్టులు కూడా పాకిస్తాన్ రక్షణ పరికరాలపై ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ ఒప్పందాల తర్వాత పాకిస్తాన్ ముస్లిం దేశాలలో నాటో లాంటి సైనిక కూటమిని నిర్మించడానికి ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు చెబుతున్నాయి.

# స్టార్లింక్ ఉపగ్రహాలను జామ్ చేసిన ఇరాన్




**ఇరాన్:** ఇరాన్ లో నిరసనలు మరింత ఉధృతం అవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆందోళనలతో ఇరాన్ అట్టుడుకుతోంది. ఇప్పటివరకు 250 మంది నిరసనకారులు చనిపోయారు. వేలల్లో ఆందోళకారులు అరెస్ట్ అయ్యారు. అల్లర్లు ఉధృతం అవుతున్న క్రమంలో ఆయాతుల్లా అలీ ఖమేనీ ప్రభుత్వం ఇప్పటివకే ఇంటర్నెట్ సేవలను పూర్తిగా నిలిపివేసింది. అయితే ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ను ఆందోళనకారులు వినియోగిస్తుండటంతో.. మిలిటరీగ్రేడ్ జామింగ్ పరికరాలను వినియోగించి స్టార్‌లింక్ ఇంటర్నెట్ ను సైతం బ్లాక్ చేసింది. దీంతో దాదాపు 80మిలియన్ల ప్రజలు డిజిటల్ అంధకారంలో మునిగిపోయారు.
ఇరాన్ లో ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు 18 వరోజుకు చేరాయి. ఈ క్రమంలో నిరసనలను కట్టడిచేసేందుకు మిలిటరీ గ్రేడ్ కిల్ స్విచ్ ను వినియోగించిందని తెలుస్తోంది. నిరసనలు ఉధృతం అవుతున్న క్రమంలో మొదటి ఇంటర్నెట్ బ్లాక్ చేసింది. అయితే ఎలాన్ మస్క్ స్టార్ లింక్ ను ప్లాన్ బి గా ఎంచుకున్నారు నిరసనకారులు. స్టార్ లింక్ ద్వారా మేసేజ్ లు , ఆందోళనకు సంబంధించినఫొటోలు షేర్ చేశారు. స్టార్ లింక్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్న ఖమేనీ ప్రభుత్వం.. అత్యంత శక్తివంతమైన ఎలాన్ మస్క్ స్టార్ లింక్ ను కూడా బ్లాక్ చేసింది. స్టార్ లింక్ సేవలను బ్లాక్ చేసేందుకు మిలిటరీ గ్రేడ్ జామర్లను వినియోగించడంతో ఆ పరికరాలు ఇరాన్ కు ఎక్కడినుంచి వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**అమెరికాలో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడి కాల్చివేత**

స్టార్ లింక్ అప్ లింక్, డౌన్ లింక్ ట్రాఫిక్ లో మొదట 30శాతమే అంతరాయం ఏర్పడినప్పటికీ ప్రస్తుతం 80శాతం వరకు ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. స్టార్ లింక్ ఉపగ్రహాలను జామ్ చేసేందుకు కిల్ స్విచ్ ను ఉపయోగించిందని టెక్ నిపుణులు చెబుతున్నారు. అత్యంత ఖరీదైన మిలిటరీ గ్రేడ్ జామింగ్ పరికరాలను వినియోగించి స్టార్ లింక్ ఇంటర్నెట్ ను అడ్డుకున్నట్లు చెబుతున్నారు. రష్యా లేదా చైనా దేశాల్లో ఏదో ఒకటి సరఫరా చేసి ఉండొచ్చని చెబుతున్నారు.
అయితే ఇరాన్ లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరణపై ఎలాన్ మస్క్ తో మాట్లాడాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. ఇరాన్ అల్లర్లపై పదేపదే ఖమేనీ హెచ్చరిస్తున్న ట్రంప్.. ఇరాన్ పై దాడికి దిగేందుకు ట్రంప్ సిద్ధమవుతుండగా.. ఇరాన్ లో అల్లర్లకు కొన్ని విదేశీ శక్తులు పనిచేస్తున్నాయి.. ఇరాన్ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించడం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# మేము దాడి చేయకుంటే వాళ్లు చేస్తారు: ట్రంప్



గత కొంతకాలంగా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటానంటూ డెన్మార్క్‌ను రెచ్చగొడుతున్న ట్రంప్ తాజాగా ఆ అంశంపై మరోసారి మాట్లాడారు. ఎట్టిపరిస్థితుల్లోనూ గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకోవాల్సిందేనన్నారు లేకుంటే చైనా, రష్యాలు ఆ పని చేస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. వెనిజువెలా అధ్యక్షున్ని బంధించి ఆ దేశ పాలనను హస్తగతం చేసుకున్న ట్రంప్ తన తదుపరి టార్గెట్ గ్రీన్‌లాండ్ అని ప్రకటించారు. అరుదైన ఖనిజాలు, చమురు, సహజ వాయువులు పుష్కలంగా ఉండడంతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆ ద్వీపంపై అమెరికా అధ్యక్షుడి కన్ను పడింది. దీంతో ఎలాగైనా ఆ ద్వీపాన్ని అమెరికాలో విలీనం చేస్తామని దాని రక్షణ బాధ్యత తమపై ఉందని ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అయితే దీనిపై గ్రీన్‌లాండ్ ప్రజలు నిరాసక్తి చూపిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో అమెరికాలో కలిసేది లేదని తాము స్వతంత్రంగా ఉండదలుచుకుంటున్నామని తమ దేశ పార్లమెంటులో తీర్మానం సైతం చేశారు.
అయినప్పటికీ ట్రంప్ తన తీరును మార్చుకోవడం లేదు తాజాగా గ్రీన్‌లాండ్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. "గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. లేకపోతే చైనా, రష్యా దాన్ని స్వాధీన పరచుకుంటాయి. ఎట్టిపరిస్థితుల్లో అది నేను జరగనివ్వను". అని ట్రంప్ అన్నారు. గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్‌తో ఒప్పందం చేసుకుంటాం. లేదా ఎలాగైనా స్వాధీనం చేసుకుంటాం అని పేర్కొన్నారు.
రష్యా, చైనా దేశాల సైనిక బలం ఏమిటో మీకు తెలుసు వారికి ప్రతిచోట సబ్‌మెరైన్లు, డిస్ట్రాయర్లు ఉన్నాయి. వారి సైనిక శక్తిని మీరు తట్టుకోలేరు అని డెన్మార్క్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యలనను డెన్మార్క్ ప్రధాని ఖండించారు. ఒకవేళ గ్రీన్‌లాండ్‌పై అమెరికా దాడి చేస్తే అది 80 సంవత్సరాల ట్రాన్స్ అట్లాంటిక్ ఒప్పందానికి భంగం కలిగించడమేనన్నారు.

## అదుపులోనే ఇరాన్‌లో పరిస్థితులు
### విదేశాంగ మంత్రి

**టెహ్రాన్:** ఇరాన్‌లో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి పేర్కొన్నారు. తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని, ఒకవేళ తప్పని పరిస్థితుల్లో యుద్ధానికైనా సిద్ధమేనని అన్నారు. చర్చలకైనా, యుద్ధానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. రాజధాని టెహ్రాన్‌లో విదేశీ దౌత్యవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ దేశంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. ఆందోళనకారుల నిరసనలతో తమ దేశ విషయాల్లో జోక్యం చేసుకోవడానికి ట్రంప్ యత్నిస్తున్నారని అన్నారు. మరోవైపు సోమవారంతో ఇరాన్‌లో ఇంటర్నెట్‌పై నిషేధం 84 గంటల మార్కుకు చేరుకుందని పర్యవేక్షకులు తెలిపారు.

# మిస్ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మప్ప ఆలయం దగ్గర బోరు ఏర్పాటు

**నారాయణపేట టౌన్ జనవరి 12( వుదయం ప్రతినిధి)**



నారాయణపేట మండల పరిధిలోని ఎక్లస్ పూర్ తిమ్మప్ప జాతరను పురస్కరించుకొని భీష్మారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బోరు డ్రిల్ చేసి ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి నెలలో జరుగే జాతరకు వచ్చే భక్తులకు అలాగే ఆలయ అర్చకులకు మంచినీటి సౌకర్యార్థం బోరు కావాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డిని అడిగిన వెంటనే బోర్ వేయించడానికి ముందుకు వచ్చిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో తిమ్మప్ప కొండపై బోరు వేయడానికి బోరు బండికి పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆలయ పూజారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలి

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**ఖానాపురం, జనవరి 12 (వుదయం ప్రతినిధి):**



స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ విద్యార్థులకు గ్రామస్తులకు తెలిపారు. మండల కేంద్రం లోని హై స్కూల్ ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ సర్పంచ్ విగ్రహ దాత కుమా రుడు త్రిపురనేని శీనుతో కలిసి పూలమాల వేసి ఉపాధ్యాయ విద్యార్థుల గ్రామస్తులతో కలిసి స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడు తూ స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని విద్యార్థులకు గ్రామస్తులకు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గుల్లపల్లి విజయ్, ఉపాధ్యాయుడు వేములపల్లి రామ్మోహన్రావు, గ్రామస్తులు బిక్కి చౌదరి, మండవ ప్రసాదరావు, గంగాపురం రాజు, డెంకల వెంకటేశ్వర్లు, మొయినుద్దీన్, కొరిటాల శ్రీనివాసరావు, సామా మల్లారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం

## 68వసారి రక్తదానం చేసిన రఘువీర్ యాదవ్

**నారాయణపేట జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని 68 వ సారి రక్తదానం చేసిన కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నారాయణపేట స్వామి వివేకానంద మున్సిపాల్ పార్కు ముందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం సోమవారం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ పాల్గొని 163 వ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తన జీవితంలో 68వ సారి రక్తదానం చేసి రికార్డు సృష్టించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, ఓబీసీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నారు.

# దేవాలయ భూమిని కాపాడండి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించిన పాటి గ్రామస్తులు..

**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు**



ముత్తంగి డివిజన్ పాటి గ్రామ పరిధిలో గల హనుమాన్ దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూమి కబ్జాకు గురవుతుందని.. కబ్జాకోరుల నుండి భూమిని కాపాడాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 197 లో ఒక ఎకరా 33 గుంటలు హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని.. ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వా రికార్డులోనూ హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి భూమి రక్షణకు పాటుపడాలని వారు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వ, దేవాదాయ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.. అతి త్వరలో పూర్తి సర్వే నిర్వహించి.. భూమి రక్షణకు సొంత నిధులతో ఫెన్సింగ్ సైతం వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిల పక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.

# అప్పిరెడ్డిపల్లి లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**నారాయణపేట జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచదేశాలకు చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద అని అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామంలో సోమవారంస్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకనందుడు దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని గుర్తు చేశారు.నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలిపారు.యువత ఆయన ఆశయాలను చూపిన మార్గంలో నడిచి దేశాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో నిలబెట్టే జ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ రవి, అనిల్,గ్రామ పెద్దలు మాణిక్యప్ప,గావినోళ్ళ సంజీవ్,రంగారెడ్డి, హన్మంత్, అడివెప్ప,యువకులు శంకర్, రాము, గుడిసె నర సింహ, ఆంజనేయులు, బొక్క నరసింహ, భగ వంత్,జైపాల్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద

**(వుదయం ప్రతినిధి) పాపన్న పేట, జనవరి :12**

యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద అని అభావిప రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకరి సాయిలు పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాపన్న పేటలో స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర కఠోర మేధస్సు గల యువత దేశ సంపదని వివేకనందుడు అన్నారని గుర్తు చేశారు. యువత ఆయన బాటలో నడవలన్నారు. వివేకానందుడి జయంతి నుండి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వరకు ఈ యువజన దినోత్సవాలు జరుగుతాయన్నారు.

# 100 పడకల ఆస్పత్రి కోసం ఐదో రోజూ దీక్షలు

**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కోరుతూ వర్ధన్నపేట సాధనా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ధర్మ సమాజ్ పార్టీతో పాటు బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీలు సంఘీభావం ప్రకటించాయి. ధర్మ సమాజ్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మురళీకృష్ణ, బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సునీల్ దీక్షల్లో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డప్పు కళాకారులు కూడా దీక్షా శిబిరానికి చేరుకొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ, సునీల్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే నిధులు మంజూరై రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడం గర్హనీయమని విమర్శించారు.ఇదిలా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట పర్యటన సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 పడకల ఆస్పత్రి సాధనా సమితి సభ్యులు మౌనవ్రతం పాటిస్తూ నిరసన తెలిపారు.దాదాపు గంటపాటు వర్ధన్నపేటలోనే ఉన్న ఎమ్మెల్యే తమనుకనీసంపలకరించకపోవడంపై సాధనా సమితి సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.నియోజకవర్గ కేంద్ర ప్రజలే నిరసన తెలుపుతున్నప్పటికీ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకపోవడం బాధాకరమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సాధనా సమితి సభ్యులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కాటారం మండలం గుండ్రాజ్ పల్లి, గ్రామపంచాయతీకి సంబంధించి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తప్పుడు బీసీ కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థిని వెంటనే తొలగించాలని, అలాగే రెండవ స్థానంలో నిలిచిన గోనే ముకుంద ను సర్పంచ్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి పటేల్ మాట్లాడుతూ, గుండ్రాజ్ పల్లి, గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల సమయంలో సమర్పించిన నామినేషన్ అఫిడవిట్, కుల ధ్రువీకరణ పత్రం తప్పుడు వివరాలతో కూడినవని, వాటిని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు తక్షణమే తనిఖీ చేసి, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పరిగణనలోకి తీసుకొని ఆ సర్పంచ్ అభ్యర్థిత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులకు స్పందిస్తూ,ఈ అంశంపై తప్పకుండా సమగ్ర విచారణ (ఎంక్వయిరీ) నిర్వహిస్తామని, బాధితులకు న్యాయం చేస్తామని, అలాగే అధికారులను తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రవి పటేల్ తెలిపారు. అలాగే, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించకపోతే,తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న స్వయంగా భూపాలపల్లికి వచ్చి జిల్లా కలెక్టర్ తో నేరుగా మాట్లాడతారని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పటికీ న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలకు దిగుతామని, అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి: అదనపు కలెక్టర్

**గద్వాల జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. మున్సిపల్ ఎన్నికలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పై సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఎలక్ట్రోరల్ వార్డుల వారీగా ఫైనల్ పబ్లికేషన్ ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన ప్రక్రియ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రస్తుతం 79 నియోజకవర్గాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాస నిర్మాణం, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా, సైన్స్ ఫెయిర్స్ లో ప్రతిభ చాటేలా, క్రీడా, తదితర రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోనే ఈ పాఠశాలలను ప్రారంభించేలా భవనాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ పాఠశాలల నిర్మాణంపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ఉండాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో కేటి దొడ్డి మండల కేంద్రంలో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ పూర్తయిందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించామన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఫైనల్ ఎలక్టోరల్ జాబితా పబ్లికేషన్ పూర్తిచేసి, ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీ డిఈఈ వెంకట్ రెడ్డి, ఏఈ మోహన్ రెడ్డి, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత

**జనవరి 12(వుదయం ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జుక్కల్ శివారులో గల కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 178 చెక్కులు మరియు నియోజకవర్గంలోని సీఎం ఆర్ యఫ్ చెక్కులు

1.నారాయణ ఖేడ్ మండలానికి చెందిన మొత్తం చెక్కులు 61.
2.కంగ్టి మండలనికి సంబంధించిన చెక్కులు మొత్తం 24.
3.మానూర్ మండలానికి సంబంధించిన చెక్కులు 28.
4.నగల్ గిద్ద మండలానికి సంబంధించిన చెక్కులు 24.
5. సిర్గాపూర్ మండల సంబంధించిన చెక్కులు 21 చెక్కులు.
6. కల్హేర్ మండల చెక్కులు 11.
7. శంకరంపేట్ మండలానికి సంబంధించిన చెక్కులు 34.
8. నిజాంపేట్ మండలానికి సంబంధించిన చెక్కులు 34 మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన సీఎం ఆర్ యఫ్ చెక్కులు 248 మొత్తం రూపాయలు 7329500 రూపాయలను లబ్ధిదారులకు అందజేసినరు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దుర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నూతన సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఆయా మండలల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వర్ధన్నపేట మున్సిపాలిటీ వార్డుల తుది ఓటర్ల జాబితా విడుదల

**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**




తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ నెం. 1362/టి యస్ ఈ సి –యూ యల్ బి సి/2026, తేదీ 07-01-2026 ప్రకారం వర్ధన్నపేట పట్టణంలోని 12 మున్సిపల్ వార్డులకు సంబంధించిన వార్డుల వారీగా తుది ఫొటో ఓటర్ల జాబితాను సిద్ధం చేసినట్లు వర్ధన్నపేట పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు.ఈ తుది ఓటర్ల జాబితాను వరంగల్‌లోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, వర్ధన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం, అలాగే వర్ధన్నపేట పురపాలక సంఘం కార్యాలయ నోటీస్ బోర్డులపై ప్రజల అవగాహన కోసం ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు.ప్రజలు తమ తమ పేర్లు, వివరాలను పరిశీలించుకొని అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని కమిషనర్ సూచించారు.

## క్రీడలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 22(వుదయం జిల్లా ప్రతినిధి):**



క్రీడలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని అంబటిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు అన్నారు. సోమవారం మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో అంబటిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ క్రీడలను మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు ప్రారంభించారు అదే క్రమంలో క్రీడలలో పాల్గొనే ఐదు చెట్లకు టీ షర్ట్లు, బ్యాట్లు, బాల్స్ తో పాటు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక నార్కోటిక్ డ్రగ్ టీం ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన తనిఖీలలో నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణాచేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న, మల్హార్‌రావు మండలం, తాడిచెర్ల గ్రామానికి చెందిన కుంట శివ,భూపాలపల్లి పట్టణంలోని,హనుమాన్ నగర్ కు చెందిన ఉర్సు దిలీప్ కుమార్,అను ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి 1650 గ్రాములు (1 కిలో 650 గ్రాములు) నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై ఎన్. డి. పి. ఎస్. చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించే దిశగా భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపడుతున్నదని తెలిపారు. నిషేధిత మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాకు సంబంధించి ఎవరైనా సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని టోల్ ఫ్రీ నెంబర్ 8712658111 సమాచారం అందించగలరు ఎస్పీ సూచించారు. అదే విధంగా భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని కోరారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేయాలి.

# నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ మృతికి సంతాపం

**వరంగల్, జనవరి 12 (వుదయం జిల్లా ప్రతినిధి):**



వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ(19) అనారోగ్యంతో హైదరా బాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం మృతిచెందారు. తనుశ్రీ భరత నాట్యం, కూచి పూడి, కథక్ నృత్య ప్రదర్శనలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు పలు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇనుగాల సునీల్ కుమార్, కవిత దంపతుల పెద్ద కూతురు తనుశ్రీ కొంత కాలంగా బోన్ క్యాన్సర్ బాధపడుతున్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తనుశ్రీ భౌతిక కాయకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలిపారు. వారికి మనో ధైర్యం కల్పించాలని దేవుని కోరారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

**పరకాల జనవరి 12 (వుదయం ప్రతినిధి):**



పరకాల పట్టణంలో సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సిటిజన్ ఫోరం కన్వీనర్ నాగబండి విద్యాసాగర్ పాల్గొని వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. యువత సోషల్ మీడియాకు దూరంగా ఉండి దానిని కేవలం భవిష్యత్తు నిర్మాణానికి మార్చుకోవాలని, స్వామి వివేకానందుడు మార్గంలో నడిచి ఆయన సూక్తులను యువత శ్రద్ధ అందుకే భారతదేశ భవిష్యత్తు పునరీకరణలో భాగం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఆర్పి జయంతులాల్ మడికొండ సంపత్ కుమార్ తమ్మిశెట్టి వెంకన్న గందె వెంకన్న పన్నాటి రాజేందర్ శ్రీధర్ అశోక్ నరేందర్ మహేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ, డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాల సీఈఓలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, కార్మికుల లభ్యత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించే విధంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు సమిష్టిగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, డిఆర్డీఏ బాలకృష్ణ, సహకార శాఖ అధికారి వాలియా నాయక్ మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 20 ఫిర్యాదులు

**నారాయణపేట జనవరి 12 (వుదయం ప్రతినిధి)**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ఆఫీసును అందరూ అధికారులూ అప్డేట్ చేసుకోవాలి అని కలెక్టర్ అధికారులనూ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను డిప్యూటీ కలెక్టర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి తాసిల్దార్ జంగేశ్వర్ ను సన్మానం చేసిన సర్పంచ్

**వట్టిపల్లి సోమవారం 12 (వుదయం ప్రతినిధి)**

వట్టిపల్లి తాసిల్దార్ జంగేశ్వర్ ను సన్మానం చేసిన సర్పంచ్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన పోతులబొగుడ సర్పంచ్ ముద్దపురం రాజు స్థానిక వట్టిపల్లి తహసిల్దార్ కి సోమవారం వార్డ్ మెంబర్లు బిఆర్ఎస్ నాయకులతో కలిసి సన్మానం చేయడం జరిగింది అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మీరు మేము అందరం ప్రజాసేవకులం మనందరం కలిసి ప్రజలకు సేవ చేయాలి అని తాసిల్దార్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శేఖర్ వార్డ్ మెంబర్ రాజు మాజీ విద్య కమిటీ చైర్మన్ మాదే వీరన్న నాయకులు శ్రీకాంత్, కుమార్, నర్సింలు, శ్రీశైలం, రమేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

### 10వ వార్డులో సంక్రాంతి సంబురాలు



**వుదయం, సిద్దిపేట :**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిద్దిపేట బీసీ సెల్ అధ్యక్షుడు వేముల నగేష్ ఆధ్వర్యంలో పదో వార్డులో భోగి–సంక్రాంతి–కనుమ ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో వార్డుకు చెందిన మహిళలు ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల అనంతరం ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వేముల నగేష్ మాట్లాడుతూ.. మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు ఎక్కువగా పాల్గొనడం ఆనందదాయకమని, మన సంస్కృతి, సంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు వారంతా కృషి చేయాలని కోరారు. కార్యక్రమం సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేరుగు మంజుల రాజనర్సు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి ముఖ్యఅతిథి ద్వారా ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

## ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్‌కు విశేష స్పందన



**వుదయం, సిద్దిపేట :**

ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్‌కు సిద్దిపేట పట్టణంలో విశేష స్పందన లభించింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం కైట్ ఫెస్టివల్‌తో పాటు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పత్రి బాలమణి శ్రీనివాస్ యాదవ్, ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, 13వ వార్డు నాయకులు సమన్వయంతో పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మకతను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. అలాగే చిన్నారుల కోసం ప్రత్యేకంగా కైట్స్ పంపిణీ చేయడంతో పిల్లలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ మంజుల కొడవేరు రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం వార్డు కౌన్సిలర్ విటోబా, బైండ్ల సాయిలు, హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.



## భారత్ నగర్‌లో సంక్రాంతి సందడి

### పతంగుల పంపిణీలో చేసిన బాసంగిగారి వెంకట్

**వుదయం, సిద్దిపేట :**

సంక్రాంతిని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్‌లో సోమవారం బాసంగిగారి వెంకట్ ఆధ్వర్యంలో యువతకు, చిన్న పిల్లలకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాసంగిగారి వెంకట్ మాట్లాడుతూ.. నేటి యువతరం, చిన్న పిల్లలు సెల్‌ఫోన్ల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రకటించిన ఈ సమయంలో పిల్లలకు సంప్రదాయ ఆటలు, క్రీడల పట్ల ఆసక్తి కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

### స్వామి వివేకానందుడి స్ఫూర్తితో

## దేశం కోసం పనిచేయండి

- యువతకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు
- పలువురికి స్పోర్ట్స్ కిట్స్ అందజేత




**వుదయం, కరీంనగర్ :**

స్వామి వివేకానందుడి స్ఫూర్తితో దేశం కోసం పనిచేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ యువతకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కళాభారతిలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యువజన అధికారి రాంబాబు, జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా పలువురికి 'స్పోర్ట్స్ కిట్స్' అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''వికసిత్ భారత్–2047'' విజన్ డాక్యుమెంట్ రూపంలో భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీజీ అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 4వ స్థానంలో నిలిపారు. 25 కోట్ల మందిని పేదరికం నుండి గట్టెక్కించారు. యువత అభివృద్ధి, సంక్షేమం, క్రీడల కోసం మోదీజీ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. యూపీఏ పాలనలో క్రీడా బడ్జెట్ 1640 కోట్లు మాత్రమే...మోదీ పాలనలో నేడు క్రీడల కోసం 3,794 కోట్ల రూపాయలు కేటాయించారు. మోదీ ప్రత్యేక దృష్టి పెట్టడంవల్లే ఒలింపిక్స్, కామన్ వెల్త్, ఏసియన్ గేమ్స్ లో అనేక పతకాలను సాధించగలిగాం ఉద్యోగాల విషయానికొస్తే..ఒక్క ఏడాదిలోనే 10 లక్షల మందికి అవినీతి, పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా పేరుతో యువతను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా, ఐటీ యజమానులుగా తీర్చిదిద్దుతున్నారు. గత 10 ఏళ్లలో స్టార్టప్ ఇండియా ద్వారా 1 లక్షా 59 వేల 157 మంది సొంతంగా స్టార్టప్ లు స్థాపిస్తామని కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవడమే కాకుండా ఇప్పటి వరకు 10 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా గత పదేళ్లలో 1 కోటి 70 లక్షల మందికి స్కిల్ డెవలెప్ మెంట్ కోర్సుల్లో శిక్షణ నందించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు.

## యువత సన్మార్గంలో నడవాలి

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**వుదయం,ధర్మపురి :**

స్వామి వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శనీయమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. సోమవారం ధర్మపురి పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్,పట్టణ కన్వీనర్ బండారి. రంజిత్, ఓడ్నాల.మల్లేశం,చిలువేరి. శ్యామ్ సుందర్,ఎల్లా.గౌడ్,మహిపాల్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధి అంటే రద్దు చేయడమేనా?**

ధర్మపురిలో మేం చేయని పని ఏదైనా ఉంటే మీరే వేలెత్తి చూపండి అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘాటుగా విమ ర్శించారు. ధర్మపురిలో జరిగిన అభివృద్ధిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కొప్పుల ఈశ్వర్ సోమవారం మీడియా సమావేశం మాట్లాడారు.బీఆర్ఎస్ హయాంలో ధర్మపురి రూపురేఖలు మార్చామని కొప్పుల గుర్తు చేశారు. టెంపుల్ సిటీ కోసం రూ.100 కోట్లు మంజూరు చేయించి, అందులో రూ.40 కోట్ల పనులు ప్రారంభించామని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులను ఎందుకు రద్దు చేయించారని ప్రశ్నించారు. దళిత జాతి ఆత్మగౌ రవం కోసం తెచ్చిన రూ.2 కోట్ల అంబేద్కర్ భవన నిర్మాణం ఎందుకు పూర్తి చేయడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూ రై ప్రస్తుతం నిలిచిపోయిన కమలాపూర్ రోడ్డు పనులను కార్యకర్తలతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,అయ్యోరి రాజేష్, బండారి రంజిత్,ఓడ్నాల. మల్లేశం, మహిపాల్ రెడ్డి, చిలువేరి శ్యామ్ సుందర్, పెరుమాండ్ల.ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## వైభవంగా నిర్వహిస్తాం

- అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**వుదయం, కరీంనగర్ :**

కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని లక్ష్మీ, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈనెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగింది.ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా ప్రతినిధులంతా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. గతేడాది మాదిరిగానే స్వామివారి సేవకు ముందుకు వచ్చి విరాళాలు సమర్పిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అధికారులతో వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్వామివారి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు బ్రహ్మోత్సవాల నిర్వాహణకు విరాళాలను ప్రకటించారు.

సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఏసీపి వెంకటస్వామి, ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పునరావాసం కల్పించాలి

- సర్వేకు అదనపు సిబ్బంది నియమించాలి
- ప్రజావాణిలో కలెక్టర్‌కు తాడిచెర్ల గ్రామస్తుల వినతి



**వుదయం, మల్హర్ :**

మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామం డేంజర్ జోన్‌గా అధికారికంగా గుర్తించబడినప్పటికీ, ఇప్పటివరకు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కి ప్రజావాణిలో వినతి పత్రాలు సమర్పించారు. డేంజర్ జోన్‌లో నివసిస్తున్న ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా, శాశ్వత పునరావాసం కల్పించకుండా జెన్కో అధికారులు తాత్కాలిక లీజుల మాటలు చెప్పడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని గ్రామస్తులు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎనిమిదేళ్లుగా గ్రామం డేంజర్ జోన్‌లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మరో వినతి పత్రంలో డేంజర్ జోన్‌లో ఉన్న ఇళ్లను ఖచ్చితంగా గుర్తించేందుకు అవసరమైన సర్వే ప్రక్రియ మల్హార్ తహసీల్దార్ కార్యాలయంలో సరిపడా సిబ్బంది లేకపోవడం వల్ల ఆలస్యం అవుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది కొరత కారణంగా అర్హులైన కుటుంబాల గుర్తింపు, పునరావాసం, నష్టపరిహార ప్రక్రియలు ముందుకు సాగడం లేదని తెలిపారు.

డేంజర్ జోన్‌లో నివసించడం ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యవసర అంశం కావడంతో, డేంజర్ జోన్ నుంచి ప్రతి కుటుంబానికి శాశ్వత పునరావాసం ఎలాంటి షరతులు లేకుండా పూర్తి నష్టపరిహారం మల్హార్ తహసీల్దార్ కార్యాలయానికి అదనపు సిబ్బంది కేటాయింపు డేంజర్ జోన్ ఇళ్ల సర్వేను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం వంటి అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కోరారు. ఈ విషయంపై తక్షణ నిర్ణయాలు తీసుకోకపోతే, లోకాయుక్త, హైకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) సహా తదుపరి న్యాయపరమైన చర్యలకు వెళ్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు. ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతిపత్రాలు అందించిన వారిలో కేసారపు రవి, కేసారపు సురేందర్, కోట మహేష్, తాండ్ర ఆశీర్వాదం, ఇందారపు రాజపోచయ్య, కొలుగూరి సంపత్, తాండ్ర సామెల్ మాటూరి అన్వేష్ తదితరులు ఉన్నారు.





### భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడికి

## యువజన కాంగ్రెస్ శుభాకాంక్షలు

**వుదయం, మల్హర్ :**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బట్టు కరుణాకర్‌ను యువజన కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేసారపు సురేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్‌ను కలిసి శాలువతో ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గండ్ర సత్తన్నను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తాండ్ర ఆశీర్వాదం, కోలుగురి సంపత్, ఇందారపు రాజు, తాండ్ర శామ్యూల్, మాటూరి అన్వేష్ తదితరులున్నారు.



## దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**వుదయం, కరీంనగర్ :**

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 249 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 42, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వయంభు శంభు దేవుడి కల్యాణోత్సవం

**వుదయం, కొండపాక :**

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో స్వయంభు శంబు దేవుడుగా కొలువుదీరి భక్తుల పాలిట కొంగు బంగారమైన దేవదేవుడు శివుని కళ్యాణోత్సవాలు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, కీర్తిశేషులు గొల్లపల్లి రామచంద్ర మూర్తి శర్మ సూచించిన మార్గదర్శకత్వంలో, గొల్లపల్లి రఘురామ శర్మ, కోటా శ్రీనివాస శర్మ ల వైధిక నిర్వహణలో నిర్వహిస్తున్నారు. స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్య బహుళ. దశమి మంగళవారం రోజున విఘ్నేశ్వర పూజతో వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ నెల 13న ఉదయం పుణ్యాహవాచనం, అంకురార్పణ, స్వయంభు దేవుని మూలవిరాట్ అభిషేకం, పార్వతి దేవికి అభిషేకం, అలంకరణ, సాయంత్రం శకటోత్సవం వాహనాలు (బండ్లు తిరుగుట), అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 14వ తేదీ బుధవారం రోజున స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రవారాభిషేకం, అన్నాభిషేకం, అమ్మవారికి అభిషేకం, నవగ్రహ హోమం, రుద్ర పాశుపత హోమం, సుదర్శన హోమం, చండీ హోమం, పూర్ణాహుతి జరుగుతాయన్నారు. రాత్రి 8:00 గంలకు రథమునకు దిష్టి కుంబాలు,రథం ఆలయ ప్రదక్షిణం, సాంస్కృతిక కార్యక్రమాలు తీర్థప్రసాద వితరణ, 15వ తేదీ గురువారం ఉదయం 10గంలకు స్వామి వారి ఎదుర్కోలు అనంతరం 12.54 గంలకు శుభ అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగనుందని తెలిపారు. రాత్రి 8 గంలకు రథోత్సవం ఊరేగింపు జరుగనుంది. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద వితరణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వ్యవసాయ అభివృద్ధి దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ లక్ష్యం

### ముఖ్యఅతిథిగా కంపెని జనరల్ మేనేజర్ వి.శ్రీనివాసరెడ్డి

**వుదయం, గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో సోమవారం దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో 60 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని జనరల్ మేనేజర్ వి. శ్రీనివాసరెడ్డి పాల్గొని గ్రామ పంచాయతీ సర్పంచ్ సులోచన మల్లేష్ యాదవ్ పాలకవర్గాని మొదటగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి భావంతులైన మహిళలందరికీ మహిళలకు బహుమతులు అందసేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ పాలకవర్గం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దానక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ కంపెని జిల్లా ప్రతినిది టి చక్రపాణి, సర్పంచ్ సులోచన మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.





## గంగిరెద్దుల విన్యాసాలే జీవనం

### సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న వృద్ధ దంపతులు

**వుదయం, సిద్దిపేట :**

రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, భాషపేట గ్రామానికి చెందిన మల్లేశం (70), ఆయన భార్య బాలవ్వ (50) దంపతులు గంగిరెద్దుల విన్యాసాలనే తమ జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు. గత నాలుగు రోజులుగా సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఊరు వాడా వెళ్లి గంగిరెద్దుల విన్యాసాలు ప్రదర్శిస్తున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిందని, తాతల నాటి సంప్రదాయాన్ని కాపాడాలనే తపనతోనే వృత్తిని వదలకుండా కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఇద్దరు కొడుకులు, అయిదుగురు పిల్లలు ఉండగా, అందరికీ వివాహాలు పూర్తయ్యాయి. అయితే ఒక బిడ్డకు మాటలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




## సిద్దిపేటలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

**వుదయం, సిద్దిపేట :**

సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి గారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్దిపేట, సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ శాఖ, సిద్దిపేట రవాణా శాఖ సంయుక్తంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట కోర్టు ప్రాంగణం నుంచి విక్టరీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, అధికారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహుడి హుండీ ఆదాయం లెక్కింపు

**వుదయం, ధర్మపురి :**

ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి హుండీ ఆదాయాన్ని దేవస్థానం ఆవరణలో సోమవారం లెక్కించారు. 89 రోజులకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కించగా మొత్తం 62 లక్షల87వేల 523 రూ ఆదాయం వచ్చిందని, మిశ్రమ బంగారం45 గ్రా,మిశ్రమ వెండి 4కిలోల 280 గ్రా, విదేశీ నోట్లు 42 వచ్చినవని ఈఓ సంకటాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం.రాజమౌళి,ఉప ప్రధాన అర్చకుడు నెరేళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఆల్వాల్ శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు,తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలు నిర్వహించిన మడుగు ప్రవీణ్





**జన్నారం, వుదయం :**

అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నాడు పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్.పోన్కల్ గ్రామ పంచాయతీలోని గాంధీనగర్ కాలనీకి చెందిన అనాథ నారపాక శ్రీను అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడు అనాథ కావడంతో అంతక్రియలకు ఎవరు ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న పీసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ఆ వార్డ్ మెంబర్ ఐన ముడుగు ప్రవీణ్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి తన మంచి మనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కష్ట సుఖాలలో ఎల్లప్పుడూ తమ వెంట ఉంటానని అన్నారు.

## శ్రీలంక కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఎన్నిక

**జన్నారం, వుదయం :**

శ్రీలంక కాలనీలోని సమస్యలను పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని రిటైర్డ్ ఎమ్మార్వో కప్ప కంటి రాజన్న అన్నారు. పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలంక కాలనీ డెవలప్మెంట్ నూతన కమిటీని ఆదివారం రోజున కాలనీ వాసుల సమక్షంలో ఏర్పరచుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా అజ్మీర భీమ్లాల్ నాయక్,అధ్యక్షులు గాశ్రీ కప్పకంటి రాజన్న (రిటైర్డ్ ఎమ్మార్వో),ప్రధాన కార్యదర్శి బి.శేషారాం,ఉపాధ్యక్షులు గాకందుల రమేష్,మోసిన్ షా ఖాన్, సంయుక్త కార్యదర్శి మామిడి శంకర్,సహాయ కార్యదర్శి గావేమునూరు శేఖర్,కోశాధికారి ఎర్ర ప్రవీణ్ (టీచర్),ప్రచార కార్యదర్శి జే.మహేష్,ముఖ్య సలహాదారులు గా దాముఖ కమలాకర్,ఎస్పి రెడ్డి,గాలి తిరుపతి,శ్రీమంతుల లక్ష్మి,షేక్ అక్బర్,పోతు సత్తన్న,జాడి రాజన్న,కూకటి కారు బుచ్చయ్య,రామటెంకి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా సవేరం,జాటోత్ రాజ్య,ఈ.

నరేష్,రాజన్న,లకావత్ సంతోష్,లవన్ కుమార్,నసీమ,లాకావత్ శివ,రాచకొండ రవి,జాదవ్ లక్ష్మి,గొల్లపల్లి రమేష్,సిహెచ్ ప్రవీణ్,రాగుల లత సంపత్,దూస పరశురాం,నర్సయ్య (టీచర్) లను ఎన్నుకున్నారు.

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

– వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
– ప్రణామ్ కార్యక్రమం ద్వారా వృద్ధులను ఆదుకుంటాం : సీఎం రేవంత్ రెడ్డి

**హనుమకొండ, వుదయం :**



దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు.ఇందులో భాగంగా హనుమకొండ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ముందుగా వారిని రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రణామ్ కార్యక్రమం ద్వారా వయోవృద్ధులను ఆదుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుండి 15 శాతం వరకు కోత విధించేలా బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యత లేని వారికి సమాజం పట్ల బాధ్యత ఎలా ఉంటుందంటూ ఆయన ప్రశ్నించారు.ముఖ్య అతిథి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రం హనుమకొండలో ప్రారంభం కావడం గర్వకారణమని తెలిపారు. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ శబరీష్ మాట్లాడుతూ, 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఉచిత వైద్య సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యాలు కల్పించడం ద్వారా వారు తమ సమయాన్ని సార్థకంగా గడిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రక్తదానం మరియు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం స్వామి వివేకానంద జయంతి – జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువత లక్ష్యసాధనలో స్వామి వివేకానందుని మార్గాన్ని అనుసరించాలని రెడ్ క్రాస్ చైర్మన్ పిలుపునిచ్చారు.★ ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలుఇదే సందర్భంగా ట్రాన్స్‌జెండర్‌లను సమాజంలో సమానంగా చూడాలనే ఉద్దేశంతో, మునిసిపల్ మరియు కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌లను కోఆప్షన్ సభ్యులుగా తీసుకునే నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ట్రాన్స్‌జెండర్ సంఘం తరపున అభినందించారు. ఈ నిర్ణయం ట్రాన్స్‌జెండర్ ల సామాజిక సాధికారతకు మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ సంఘం సలహాదారుడు మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు సంఘం తరపున ముఖ్యమంత్రి కి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోడా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి),ఇ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు),జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ల రమణ రెడ్డి, బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, వృద్ధులు డి. సాంబమూర్తి, కుక్కల సమ్మయ్య, కె. వీరభద్ర రెడ్డి, డా. పి.వి. శ్రీనివాస్ రావు, సిద్ధోజు విద్యా సాగర్, శ్రీపాద సుధాకర్ రావు,పి. సరళ, టి. శోభా కుమారి, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**నిజాంసాగర్, వుదయం :**





తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో మృత్యువాత పడిన ఘటన నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఘటన గురించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాగి జీఎస్సార్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ధ్యానబోయిన నగేష్ (40) ఆదివారం రాత్రి 9 గం.ల ప్రాంతంలో పని ముగించుకుని పిట్లంకు తిరుగుపయనమవ్వగా మార్గమధ్యలో వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలానిబాబా దర్గా సమీపంలో పిట్లం ` ఎల్లారెడ్డి మూల మలుపు ప్రాంతంలో రోడ్డుపై బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో ముఖానికి బలమైన గాయాలై చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలంలో గతంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. దీనికి తోడు ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడం సైతం రోడ్డు ప్రమాదానికి ఒక కారణంగా తెలుస్తుంది.

## పండగల వేళా జాగ్రత్తగా ఉండండి

- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- పట్టణ ఎస్ఐ భూమేష్




రామకృష్ణాపూర్ /జనవరి 12 (వుదయం ప్రతినిధి)సంక్రాతి పండగకి ఊరెళ్తున్న వారికి స్థానిక ఎస్ఐ లింగంపల్లి భూమేష్ పలు సూచనలు చేశారు.సంక్రాతి పండుగ సందర్భంగా సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓ ప్రకటనలో తెలిపారు.దొంగతనాల నియంత్రణకు కోసం పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అన్ని చర్యలు చేపట్టామన్నారు.అదేవిధంగా ఈ సమయంలో పట్టణ ప్రజలు సైతం పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలు అరికట్టెందుకు సహకరించలనీ అన్నారు.కాలనిలలో ఎవరైనా, కొత్తవ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు గానీ స్థానిక పోలీసు స్టేషన్ కు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.పట్టణ ప్రజలందరు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ, దొంగతనాలను నియంత్రించడంలో సహకరించగలరనీ ఎస్ఐ భూమేష్ తెలిపారు.

# యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరంఎమ్మెల్యే జీఎస్సార్

**జయశంకర్ భూపాలపల్లి ,వుదయం**



::యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో వివిధ యూత్ అసోసియేషన్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్ మరియు షటిల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులకు సూచించారు.అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా కొత్తపల్లిగోరి మండలంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని అన్నారు.యువత ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతూ,దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సేవాభావం,దేశభక్తి వంటి విలువలను స్వామి వివేకానంద యువతలో నాటారని గుర్తుచేశారు.యువత స్వామి వివేకానంద ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.సమాజ హితానికి పని చేయాలనే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు, నాయకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

## ఎన్నికల ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, వుదయం:**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే ఎన్నికల సంఘం, బాలల పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడప్రతుల అతికింపు, ఫ్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, ప్రచార సమయంలో ప్ల కార్డుల ప్రదర్శన, సభలలో, సమావేశాలలో బాలబాలికలచే పనులు చేపించినా, బాల కార్మికుల ప్రమేయం కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను అనుసరించి సజావుగా సాగేలా సహకరించాలని తెలిపారు.

# నేతకానిలందరూ ఐక్యమై హక్కులను సాధించుకోవాలి



**జన్నారం, వుదయం :**

నేతకాని కులస్తులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. సోమవారం రోజున జన్నారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం ఆవరణలో ఆ సంఘ 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను సంఘ నాయకులతో కలిసి అయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతకాని సమాజం చైతన్యవంతం కావాలని విద్యాభివృద్ధిలో అద్భుత ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, మండల అద్యక్షులు రత్నం లక్ష్మణ్,

వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్,సీనియర్ నాయకులు జూనుగురు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణం





**జన్నారం, వుదయం :**

పొనకల్ పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి వార్ల కళ్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలోని మూల విగ్రహాలకు అర్చన,అభిషేకం తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆలయ చైర్మన్ రాచ కిషన్ దంపతులు దేవాలయం ఆవరణలో నిర్వహించిన కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ కళ్యాణం కు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివార్ల కళ్యాణాన్ని కనులారా వీక్షించారు.అనంతరం భక్తులకు జక్కు సత్తయ్య భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల



**లక్షెట్టిపేట, వుదయం :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 18331 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 9565 మహిళా ఓటర్లు 8765 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. తుది ఓటర్ జాబితా మున్సిపల్ కార్యాలయం నోటీస్ బోర్డ్ లో అందుబాటులో ఉంచామని తెలిపారు.

## అచ్చంపేట్ మోడల్ స్కూల్‌లో బోరుబావి తవ్వకం



**నిజాంసాగర్, వుదయం** :: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ మోడల్ స్కూల్(హాస్టల్)లో విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యేకు విన్నవించిన వెంటనే విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు వెనువెంటనే బోరుబావి తవ్వకాన్ని చేయించారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ సహకారంతో సోమవారం బోరుబావి తవ్వకం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యేకు, డీసీసీ చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు లక్ష్మయ్యసార్, ఉప సర్పంచు రవీంధర్, ఆర్‌డబ్లుఎస్ ఏఈ సుమలత, హాస్టల్ వార్డెన్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనర్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభం

.జిల్లా ఎస్పీ నితిక పంత్.







"పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కేరమేరి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సి.సి కెమెరాలను జిల్లా ఎస్పీ నితిక పంత్ , ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ తో కలిసి కేరమేరి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు. ఈ సి.సి కెమెరాలు కేరమేరి మండల కేంద్రం, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతలపై నిఘా పర్యవేక్షణ ఉంటుంది.అనంతరం అనర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం చేశారు. ప్రజలకు 50 ద్విచక్ర వాహనాల హెల్మెట్లు, యువత కు వాలీబాల్ కిట్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ....గ్రామాల్లో భద్రతను మరింత పటిష్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాలను నివారించడంలో, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను నేరరహితంగా మార్చవచ్చని, వ్యాపారస్తులు, గ్రామస్తులు వారి వారి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా మారాలని జిల్లా ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని వివరించారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని, హెల్మెట్ వలన అనేక మంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని ఎస్పీ సూచించారు. యువత క్రీడల్లో ముందుండాలని, పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేరమేరి ఎస్సై మధుకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి ,వుదయం :**



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 46 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు రానున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబందనలు పాటించి క్షేమంగా గమ్యం చేరాలి

**నిజాంసాగర్, వుదయం :**



ప్రతీ వాహనదారులు రోడ్డు భద్రతా నిబందనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సూచించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ ఆదేశానుసారం సాంస్కృతిక సారధి కళాకారులు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నిజాంసాగర్(బంజేపల్లి) బస్టాండు ఆవరణలో సోమవారం ప్రయాణికులకు, ప్రజలకు సాంస్కృతిక కళా ప్రదర్శన ద్వారా రోడ్డు నిబందనల గురించి తెలియజేశారు. బైకు నడిపే వ్యక్తి హెల్మట్, కారు నడిపేవారు సీటు బెల్టు తప్పక ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆకుల మహేంధర్, రమేష్‌రావు, నాగరాజు, లక్ష్మీనారాయణ, రాము, పోశెట్టి, తిరుపతి, కాశీరాం, నరేష్, సవిత, శిల్ప, దివ్య, లత తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద దేశానికి స్ఫూర్తి...

కోరుట్ల జనవరి 12 (వుదయం ప్రతినిధి) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డు లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు మనకందరికీ ఆదర్శం అన్నారు నిర్వీర్యమైన భారత జాతిలో చైతన్యం నింపిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## స్వెటర్ వల్ల ర్యాషెస్..



చలి నుంచి రక్షణ పొందడానికి స్వెటర్లు ధరించడం సహజమే! అయితే కొన్నిసార్లు కొంతమందిలో దీనివల్ల చర్మంపై ర్యాషెస్ రావడం గమనిస్తుంటాం. దీన్నే 'టెక్స్‌టైల్ కాంటాక్ట్ డెర్మటైటిస్' అంటారు. అయితే ఇందుకు వివిధ కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటి? ఈ ర్యాషెస్ రాకుండా జాగ్రత్తపడాలంటే ఏం చేయాలి? తెలుసుకుందాం రండి.. స్వెటర్ వేసుకున్నప్పుడు కొంతమంది చర్మంపై దురద, ర్యాషెస్ రావడానికి ఇవి కారణమవుతాయంటున్నారు నిపుణులు. కొంతమంది టీషర్ట్, షర్ట్, కుర్తీ.. వంటివేవీ ధరించకుండా నేరుగా స్వెటర్ వేసుకుంటుంటారు. దీనివల్ల ఉన్నిలోని గరుకైన పోగులు చర్మంతో రాపిడి జరిగి దురద, మంట, ఎరుపెక్కడం.. వంటివి జరుగుతాయి. సున్నితమైన చర్మతత్వం ఉన్న వారు, ఎగ్జిమా, పొడి చర్మం ఉన్న వారు ఈ తరహా ర్యాషెస్‌కు గురయ్యే అవకాశాలు మరింత ఎక్కువంటున్నారు నిపుణులు. ఇక కొంతమందికి కొన్ని రకాల ఫ్యాబ్రిక్స్ పడవు. ఈ క్రమంలో ఉన్ని దుస్తులు, డై వేసినవి, వాటి తయారీలో వాడిన వివిధ రంగులు–రసాయనాలు వారి చర్మంపై అలర్జీలకు కారణమయ్యే అవకాశాలు ఎక్కువట! స్వెటర్స్, ఉన్ని దుస్తులు వేడిని ఎక్కువ సమయం బంధించి ఉంచగలవు. ఈ క్రమంలో చర్మంపై వచ్చే చెమటనూ అవి పీల్చుకుంటాయి. ఫలితంగా వాటిపై బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇవీ చర్మంపై అలర్జీలు, ర్యాషెస్‌కు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అలాగే కొంతమంది ఒకరి స్వెటర్‌ను మరొకరు ధరిస్తుంటారు. దీనివల్ల కూడా చర్మంపై అలర్జీ, ర్యాషెస్ వంటివి రావచ్చుట! స్వెటర్ వల్ల వచ్చే ర్యాషెస్ నుంచి విముక్తి పొందాలన్నా, అవి రాకుండా ముందు జాగ్రత్తపడాలన్నా ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. మనం ఎంచుకునే ఉన్ని దుస్తులు మృదువైన, నాణ్యమైన ఊలుతో తయారుచేసినవైతే ఈ చర్మ సమస్య రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే ఉన్ని దుస్తుల్ని చర్మానికి తగిలేలా నేరుగా వేసుకోకుండా.. లోపల సాధారణ దుస్తులు ధరించాకే వేసుకోవడం మంచిది. కొంతమంది స్వెటర్లు బిగుతుగా ఉన్నవే ఎంచుకుంటారు. కానీ వదులుగా ఉండే ఉన్ని దుస్తులు ఎంచుకోవడం వల్ల చర్మానికి గాలి తగలగడంతో పాటు వాటి వల్ల స్కిన్‌పై రాపిడి కలగకుండా జాగ్రత్తపడచ్చు. శీతాకాలంలో పొడి వాతావరణం వల్ల చర్మం పొడిబారుతుంటుంది. ఇలాంటప్పుడు పెర్‌ఫ్యూమ్స్, రసాయనాలతో కూడిన క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ రాసుకోవడం వల్ల చర్మం మరింత ఇరిటేట్ అవుతుంది. దీనిపై నుంచి స్వెటర్ ధరిస్తే సమస్య మరింత ఎక్కువవుతుంది. కాబట్టి సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసిన క్రీమ్స్, మాయిశ్చరైజర్లు వాడాలి. తద్వారా స్వెటర్ వేసుకున్నా సౌకర్యంగా ఉండచ్చు. కొత్తగా కొన్న ఉన్ని దుస్తులు, స్వెటర్లు అలాగే ధరిస్తుంటారు చాలామంది. ఇలా కొత్త ఫ్యాబ్రిక్స్ కూడా కొన్ని చర్మతత్వాలకు పడవట. అందుకే వాటిని ఒకసారి ఉతికిన తర్వాత ధరించడం మంచిదంటున్నారు నిపుణులు. ఇక కొంతమంది స్వెటర్లు, ఉన్ని దుస్తులు చలికాలం అయిపోయాక ఒకేసారి ఉతుకుదామనుకుంటారు. దీనివల్ల దుమ్ము–ధూళి, చెమట వాటిపై పేరుకుపోయి.. చర్మ అలర్జీలు, ర్యాషెస్‌కు కారణమవుతాయి. కాబట్టి వారం, పదిహేను రోజులకోసారి వీటిని ఉతకడం తప్పనిసరి. ఎవరి స్వెటర్లు, ఉన్ని దుస్తులు వారే ధరించడం వల్ల కూడా చర్మం పైన ర్యాషెస్ రాకుండా జాగ్రత్తపడచ్చు. ఇక ఉన్ని దుస్తులపై బయటికొచ్చే పోగుల్ని ఎప్పటికప్పుడు లింట్ టూల్‌తో తొలగించడం వల్ల కూడా ఫలితం ఉంటుంది అంటున్నారు నిపుణులు. సాధారణంగా స్వెటర్ వల్ల వచ్చే ర్యాష్.. ఇది ధరించినంత సేపు ఇబ్బంది పెట్టినా.. స్వెటర్ తొలగించాక కాసేపటికి ర్యాష్ తగ్గిపోయి అక్కడి చర్మం తిరిగి సాధారణ స్థితికి వస్తుంది. అదే ఇతర అలర్జీ అయితే మరింత ఇబ్బంది పెడుతుంది. కాబట్టి మీ చర్మంపై ఏర్పడింది స్వెటర్ ర్యాషా? కాదా? అనేది దీన్ని బట్టి తెలుసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఒకవేళ ర్యాష్ తగ్గకపోతే మాత్రం డాక్టర్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం ఉత్తమం అంటున్నారు.

## ఆకుపచ్చని ధ్యానం!

ఇంటిచుట్టూ మొక్కలు పెంచడం అలంకరణ కోసమే కాదు, వాటి నుంచి అంతకుమించి ఎన్నో లాభాలూ ఉన్నాయి. వాటి రంగు, ఆకృతి, ఎదిగే క్రమం మన భావోద్వేగాలపైన ప్రభావం చూపుతాయి. ఆకులూ, పువ్వులతో నిండుగా ఉన్న మొక్కల పక్కన కూర్చున్నా, పార్కుకు వెళ్లిన అనుభూతి కలుగుతుంది. ధ్యానంతో సమానమైన ప్రయోజనం సొంతమవుతుంది. ఇక్కడ ఏదో చేయడం, అమర్చడం, సాధించడం



కాదు... ఆ క్షణం ప్రకృతిలో మమేకం కావడమే ప్రధానం. అందుకే దీనికి ప్లాంట్ మెడిటేషన్ అని కూడా పేరు. ఎప్పుడూ మన చుట్టూ ఉండే మొక్కలనే కాకుండా వీలున్నప్పుడు రకరకాల మొక్కలుండే ఉద్యానవనాలకు వెళ్లి వాటి పరిమళాల్నీ, అందాల్నీ ఆస్వాదించండి. అక్కడ గడ్డిలోనూ, మట్టిలోనూ నడవండి. వేళ్లతో ఆకుల్ని తాకండి. దీర్ఘంగా శ్వాస తీసుకోండి. ప్రకృతి ఎంత గొప్పదో అర్థమవుతుంది. పువ్వులు, కొమ్మలు, చిరుగాలి... ఇవన్నీ మన ఆలోచనల్ని వర్తమానంలోకి తెస్తాయి. కొద్ది నిమిషాల తర్వాత మనకు తెలియకుండానే మనసు తేలికవుతుంది. అందుకే మొక్కలంటే పచ్చదనం, అలంకరణ మాత్రమే కాదు, ప్రశాంతత కూడా. గాలికి కదిలే ఆకుల చప్పుడు వినండి. ప్రకృతి సందేశం విన్నవాళ్లు ప్రకృతికే కాదు, తమకు తాము కూడా మరింత దగ్గరవుతారు. రోజులో ఓ 20 నిమిషాలు మొక్కల మధ్యన గడిపితే చాలు... ఒత్తిడి హార్మోన్ల ప్రభావం తగ్గుతుంది. మనసు తేలికపడుతుంది.

## తెల్లజుట్టు కనపడకుండా..!

తెల్లజుట్టు.. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఎదుర్కొంటోన్న సమస్య ఇది. అయితే నెరిసిన జుట్టు కనిపించకుండా హెయిర్ డై వేసుకోవడం, హెన్నా పెట్టుకోవడం.. వంటి చిట్కాలు పాటిస్తుంటారు కొందరు. అయితే ఈ పద్ధతి అనుసరించడానికి కాస్త సమయం పడుతుంది. మరి, తక్కువ టైంలోనే తెల్లజుట్టును



దాచేసి నల్లగా కనిపించేలా చేయాలంటే.. కొన్ని సింపుల్ చిట్కాలు ఉపకరిస్తాయంటున్నారు నిపుణులు. తెల్ల జుట్టును తక్షణమే నల్లగా మార్చుకోవాలంటే.. రూట్ టచప్ స్ప్రేలు/పౌడర్లు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని కుదుళ్ల నుంచి చివర్ల దాకా అప్లై చేసుకుంటే సరిపోతుంది. క్షణాల్లో జుట్టు నల్లబడుతుంది. జుట్టు రంగును బట్టి విభిన్న షేడ్స్‌లో లభించే ఇవి.. తలస్నానం చేసే దాకా రంగు వెలిసిపోకుండా కాపాడతాయట! మార్కెట్లో దొరికే హెయిర్ మస్కారా, కన్సీలర్ స్టిక్స్‌తో సైతం నెరిసిన జుట్టును తిరిగి నల్లగా మార్చుకోవచ్చంటున్నారు నిపుణులు. కొంతమందికి అప్పుడప్పుడే జుట్టు నెరిసిపోవడం మొదలవుతుంది. అలాంటి వారిలో ఈ మార్పు కుదుళ్ల వద్ద ఎక్కువగా గమనించచ్చు. ఇలాంటి వారు తెల్లజుట్టు కనపడకుండా ఉండడానికి ఉపకరించే కొన్ని విభిన్న హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించచ్చంటున్నారు నిపుణులు. జుట్టుకు అదనపు హంగులద్దేందుకు ప్రస్తుతం మార్కెట్లో విభిన్న రకాల హెయిర్ ఫ్లెయిర్స్ దొరుకుతున్నాయి. ఆర్టిఫిషియల్ పువ్వులు, తీగలు, ముత్యాలు.. వంటివి ఉపయోగించి తయారుచేసే ఇవి హెయిర్ బ్యాండ్ లా, ఫ్లక్కర్ మాదిరిగా, బన్ చుట్టూ, వదులైన హెయిర్‌స్టైల్ వేసుకున్నప్పుడు అక్కడక్కడా అమర్చుకునేలా.. ఇలా ఎలాగైనా వీటితో జుట్టును స్టైలింగ్ చేసుకోవచ్చు. తద్వారా అందాన్ని ఇనుమడింపజేసుకోవడంతో పాటు వీటి మాటున తెల్లజుట్టునూ దాచేయచ్చు అంటున్నారు నిపుణులు. ఐషాడో, ఐబ్రో పౌడర్‌తో కూడా నెరిసిన జుట్టును దాచేయచ్చంటున్నారు నిపుణులు. జుట్టు రంగులో కలిసిపోయే షేడ్‌ని ఎంచుకొని.. బ్రష్ సహాయంతో కుదుళ్లు, జుట్టుపై అప్లై చేసినా ఫలితం ఉంటుందంటున్నారు. జుట్టు రంగుల్ని బట్టి వివిధ షేడ్స్‌లో హెయిర్ స్ప్రేలు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించినా తక్షణమే తెల్లజుట్టును దాచేయచ్చు. తదుపరి షాంపూ చేసుకునే దాకా ఈ రంగు నిలిచి ఉంటుందంటున్నారు నిపుణులు. డ్రై షాంపూ ప్రస్తుతం పౌడర్ లేదా స్ప్రే రూపంలో లభిస్తోంది. దీన్ని ఉపయోగించినా నెరిసిన జుట్టును దాచేయచ్చట! అంతేకాదు.. ఇది జుట్టును సహజసిద్ధమైన రంగులో, ఒత్తుగా, ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుందట.

## అందుకే ఏడుస్తున్నారేమో..!

పసిపిల్లలు ఏడిస్తే చాలు.. ఆకలి వేస్తోందేమోనని.. వెంటనే పాలివ్వడం, ఆహారం తినిపించడం.. వంటివి చేస్తుంటారు చాలామంది తల్లులు. కానీ అన్ని సందర్భాలూ ఒకేలా ఉండవు. ఒక్కోసారి అసలు వాళ్లు ఎందుకు ఏడుస్తున్నారో అర్థం కాక కొత్తగా తల్లైన మహిళలు కంగారు పడుతుంటారు. ఈ క్రమంలో సాధారణంగా పిల్లలు ఏడవడానికి గల కొన్ని కారణాలు, ఏడుపు ఆపేందుకు పాటించాల్సిన చిట్కాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం రండి.. కొంతమంది పిల్లలు నిద్రొచ్చి కూడా ఏడుస్తుంటారు. ఎందుకంటే పిల్లల్ని ఎక్కడ పడితే అక్కడ పడుకోబెడితే పడుకోరు. వాళ్లు పడుకునే ప్రదేశం మెత్తగా ఉండాలి. లేదంటే అసౌకర్యంగా ఫీలై ఏడుస్తుంటారు. కాబట్టి వాళ్లు పడుకునే ప్రదేశం మెత్తగా ఉందో లేదో ముందే సరిచూసుకోవడం ముఖ్యం. లేదంటే నిద్రొచ్చినా నిద్ర పట్టకపోవడంతో ఏడుస్తుంటారు. అలాగే ఏ చిన్న శబ్దమైనా పసిపిల్లలు మధ్యలోనే లేస్తుంటారు. దీంతో నిద్ర సరిపోకపోవడం వల్ల చిరాకుకు గురై ఏడుస్తుంటారు. కాబట్టి పిల్లలు పడుకునే ప్రదేశాలు ప్రశాంతంగా, ఎలాంటి శబ్దాలు లేకుండా వారికి సౌకర్యంగా ఉండేలా చూసుకోవడం ముఖ్యం అంటున్నారు నిపుణులు. పెద్దవాళ్లే ఆకలికి తట్టుకోలేరు. ఇక పసిపిల్లల సంగతి చెప్పే పనే లేదు. కాబట్టి వాళ్లకు ఆకలి వేసినప్పుడు కూడా బాగా ఏడుస్తుంటారు. మరి వాళ్ల ఏడుపును ఆపాలన్నా, ఈ కారణం వల్ల ఏడవకుండా ఉండాలన్నా టైం ప్రకారం వాళ్లకు పాలివ్వడం, ఆహారం తినిపించడం చాలా ముఖ్యం. ఇలా సమయానుసారం వాళ్ల కడుపు నింపడం పిల్లల ఆరోగ్యానికీ చాలా మంచిది. పసిపిల్లలు దేన్నీ తట్టుకోలేరు. డైపర్ విషయంలోనూ అంతే! డైపర్ తడిసిందంటే చాలు ఇక ఏడుపు మొదలెడతారు. ఎందుకంటే ఆ తడిదనం వల్ల వాళ్లకు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. ఫలితంగా దాన్ని మార్చమని ఏడుపు రూపంలో చెబుతుంటారు. ఇది కొందరికి అర్థం కాక వాళ్లు ఏడుపు ఆపాలని



పిల్లల్ని ఎత్తుకుని అటూ ఇటూ తిప్పుతుంటారు. అయినా వాళ్లు ఏడుపు ఆపరు. కాబట్టి కేవలం ఏడ్చినప్పుడు మాత్రమే కాకుండా.. పిల్లలకు వేసిన డైపర్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ, మార్చుతూ ఉండాలి. లేదంటే ఆ తడి వల్ల వాళ్లకు ఎలర్జీ, దురద వంటివి వచ్చే అవకాశం కూడా ఉంటుంది. పసిపిల్లలు వాతావరణం మరీ వేడిగా, మరీ చల్లగా ఉన్నా ఓర్చుకోలేరు. అందుకే అన్ని రకాల వాతావరణాన్ని తట్టుకునేందుకు కావాల్సిన అన్ని సదుపాయాల్ని బేబీకి అందించాలి అని సూచిస్తున్నారు నిపుణులు.

## చలికాలంలో.. అందానికి!

మెడపై సుతారంగా.. చలికాలంలో అటు వెచ్చదనాన్ని పంచడంతో పాటు ఇటు కాలాన్ని బట్టి మారే వాతావరణం అతివల అందాన్ని కొన్నిసార్లు దెబ్బతీస్తుంది. ఈ క్రమంలో చలికాలంలో సౌందర్య పరిరక్షణ మరింత సవాలని చెప్పచ్చు. పొడి చర్మం, పాదాల పగుళ్లు, జుట్టు నిర్జీవమవడం.. వంటివి ఈ కాలంలో చాలామంది ఎదుర్కొంటుంటారు. మరి, వీటి నుంచి విముక్తి పొందాలంటే ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. చలి వల్ల పొడిబారిపోయి గరుకుగా మారిన చర్మాన్ని తిరిగి మృదువుగా మార్చుకునేందుకు చాలామంది ఆశ్రయించే పద్ధతి స్క్రబ్బింగ్. దాల్చినచెక్క, తేనె.. ఈ రెండూ కలిపిన మిశ్రమాన్ని చర్మానికి అప్లై చేసి.. కాసేపు మర్దన చేయాలి. దీనివల్ల చర్మానికి పోషణ అందడంతో పాటు మృతకణాలూ తొలగిపోతాయంటున్నారు నిపుణులు.



చర్మాన్ని మృదువుగా మార్చే పదార్థాల్లో గుమ్మడి ఒకటి. దీని గుజ్జుతో ముఖం, మెడపై సుతారంగా మర్దన చేసుకోవడం వల్ల పొడిబారిన చర్మం తిరిగి మృదువుగా మారుతుందట. ఇందులోని ఎంజైమ్స్, బీటా కెరోటిన్.. ఈ పనిని సమర్థంగా పూర్తి చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. చలికాలంలో చర్మమే కాదు.. జుట్టు కూడా తేమను కోల్పోయి నిర్జీవంగా మారిపోతుంది. అలాగని దాన్ని నిర్లక్ష్యం చేస్తే జుట్టు రాలిపోవడం, చుండ్రు.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అయితే అందుకు ఇంట్లో లభించే వెన్న చక్కటి పరిష్కారం చూపుతుందంటున్నారు నిపుణులు. ఇందుకు మనం చేయాల్సిందల్లా వెన్నను కుదుళ్లకు పట్టించి అరగంట పాటు షవర్ క్యాప్ పెట్టుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే కుదుళ్లు తేమను సంతరించుకుంటాయని చెబుతున్నారు.

## మెరిపించే షీట్ మాస్క్!

అందంగా కనిపించేందుకు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజింగ్‌తో పాటు అప్పుడప్పుడూ ఫేస్‌మాస్క్‌లు వేసుకోవడం, ఫేషియల్స్ చేయించుకోవడం వంటివి మామూలే. ఇటు ఇంట్లో అందుబాటులో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే కాదు.. అటు మార్కెట్లో లభ్యమయ్యే ఫేషియల్ క్రీమ్స్‌తోనూ ప్యాక్స్, మాస్కులు తయారుచేసుకొని ప్రయత్నిస్తుంటాం. అయితే ఉదయం పూట ఫంక్షన్‌కో లేదంటే రాత్రి జరిగే పార్టీకో వెళ్లాలనుకునే వారు ఇన్‌స్టంట్ మెరుపును పొందాలంటే.. షీట్‌మాస్క్ అందుకు చక్కటి ఎంపిక అంటున్నారు నిపుణులు. మరి, వాటిని ఎలా వాడాలో తెలుసుకుందాం రండి.. షీట్ మాస్కులంటే ముఖం ఆకృతిలో ఉన్న ఫ్యాబ్రిక్ షీట్.. దీనిపై కళ్లు, ముక్కు, పెదాల దగ్గర ఆయా ఆకృతుల్లో ముందస్తుగానే రంధ్రాలు చేసి ఉంటాయి. పేపర్, ఫ్యాబ్రిక్ వంటివి కలిపి తయారుచేసిన ఈ మాస్క్‌ని పోషకాలు నిండిన సీరంలో నానబెట్టి తర్వాత ఆరబెడతారు. మనం చూసే జెల్ లేదా పేస్ట్‌లాంటి ఫేస్‌మాస్క్‌లకి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. సాధారణంగా ఫేస్‌మాస్క్ వేసుకోవడం కాస్త శ్రమతో కూడుకున్న పని. అదే షీట్‌మాస్క్‌ని నేరుగా ముఖంపై అమర్చుకుంటే సరిపోతుంది. అయితే షీట్ పెట్టుకునే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకొని ఆపై షీట్‌ను అతికించుకోవాలి. అరగంట తర్వాత తీసేస్తే సరిపోతుందట. ఈ షీట్ మాస్కులు దక్షిణ కొరియాలో పుట్టినా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయి. ఎంతోమంది సెలబ్రిటీలు కూడా వీటిని తరచూ ఉపయోగించడం చూస్తున్నాం. చర్మానికి మేలు చేసే పదార్థాల్లో ముంచి ఆరబెట్టిన ఈ తరహా మాస్కుల వల్ల చర్మానికి తక్షణ మెరుపును అందించచ్చంటున్నారు నిపుణులు. అయితే సాధారణ మాస్కులు చాలా త్వరగా ఆరిపోతాయి. కానీ ఈ షీట్ మాస్కుల్లో ఉన్న ఫ్యాబ్రిక్ తేమను బయటకు పోకుండా కాపాడుతుందట. దీంతో ఎక్కువసేపు మాస్కుని ధరించి ఉంచుకునే వీలుంటుందని చెబుతున్నారు. షీట్ మాస్కులు ఎంత ప్రయోజనకరమైనవే అయినా.. వాటి వినియోగంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ మాస్క్ వేసుకోవడానికి ముందు చర్మాన్ని చక్కటి క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవాలి. కావాలంటే స్క్రబ్బింగ్ కూడా ముందే చేసుకోవచ్చు. తద్వారా చర్మంపై పేరుకున్న మలినాలు తొలగిపోయి.. మాస్క్‌లో ఉన్న పోషకాలు చర్మం లోకి సులభంగా ఇంకుతాయంటున్నారు. అలాగే మాస్క్‌ని తొలగించిన తర్వాత పదే పదే ముఖాన్ని తుడుచుకోవడం, నీటితో శుభ్రం చేసుకోవడం.. వంటివి చేయకూడదని చెబుతున్నారు. ఒకసారి మాస్క్ వేసి తొలగించిన తర్వాత కనీసం రెండు, మూడు రోజుల వరకు స్క్రబ్బింగ్ జోలికి వెళ్లకూడదంటున్నారు నిపుణులు.



## ఈ చిట్కాలతో..!

ఆరోగ్యం, అందం కోసం మన ఇంట్లో బామ్మలు, అమ్మమ్మలు ఎన్నో సహజసిద్ధమైన చిట్కాలు పాటించి ఉంటారు. వివిధ రకాల సమస్యల్ని దూరం చేయడంలో ఆ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందామా? ఆయిల్ పుల్లింగ్ చేయడం వల్ల వివిధ రకాల ప్రయోజనాలు చేకూరతాయన్న సంగతి తెలిసిందే. పరగడుపున కొబ్బరినూనెతో పుక్కిలించడం వల్ల శరీరంలోని వ్యర్థాలు తొలగిపోతాయని.. తద్వారా రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలామంది మహిళలు కళ్ల కింద నల్లటి వలయాలతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారు కాసేపు ఫ్రిజ్‌లో పెట్టి తీసిన టీ బ్యాగుల్ని



కళ్లపై పెట్టుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ట్యానిన్లు.. నల్లటి వలయాల్ని దూరం చేసేందుకు సహకరిస్తాయని చెబుతున్నారు నిపుణులు. కొంతమందికి ఎక్కిళ్లు వచ్చాయంటే ఓ పట్టాన తగ్గవు. ఇలాంటప్పుడు ఉపశమనం కోసం నీళ్లు తాగుతుంటాం. అయినా తగ్గకపోతే ఒక టీ స్పూన్ పంచదారను నోట్లో వేసుకొని చప్పరిస్తే పరిష్కారం ఉంటుందట! జుట్టు రాలే సమస్యను తగ్గించడంలో ఉల్లిగడ్డలు పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఉల్లిగడ్డ రసాన్ని కుదుళ్లకు పట్టించి కాసేపు అలాగే ఉంచుకోవాలి. తద్వారా జుట్టు రాలే సమస్య తగ్గడంతో పాటు చుండ్రు ఉన్నా తొలగిపోతుందని చెబుతున్నారు నిపుణులు.

## 'ఓట్స్'తో మెరిసే చర్మం!

ఓట్స్.. పోషకాహారంగా దీనికి పేరుంది. అయితే దీన్ని సౌందర్య పోషణలోనూ భాగం చేసుకోవడం వల్ల అందం ఇనుమడిస్తుందంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి.. ఓట్‌మీల్ మంచి ఫేస్‌వాష్‌గానూ పనిచేస్తుంది. గోరువెచ్చటి నీటిలో కొన్ని ఓట్స్ వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె కలిపి.. ఈ మిశ్రమంతో ముఖంపై మునివేళ్లతో గుండ్రంగా రుద్దాలి. తద్వారా చర్మ రంధ్రాల్లో పేరుకున్న దుమ్ము, ధూళి తొలగిపోయి ముఖం శుభ్రపడుతుంది. అలాగే తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల చర్మం కాంతివంతమవుతుంది అంటున్నారు నిపుణులు.

మనం రోజూ ఎన్నో పనులతో అలసిపోతుంటాం.. ఇలాంటి సమయంలో గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అయితే ఇందులో ఒక కప్పు ఓట్స్, కొన్ని చుక్కల లావెండర్ నూనె వేయాలి. ఈ మిశ్రమంతో స్నానం చేస్తే మరింత మంచి ఫలితం ఉంటుంది. ఇందులో ఉపయోగించిన ఓట్స్ చర్మాన్ని శుభ్రం చేయడంతో పాటు తేమ నిలిచి ఉండేలా చేస్తుంది. అలాగే లావెండర్ చర్మాన్ని సువాసనభరితం చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. దురద, అలర్జీ.. వంటివి క్రమంగా తగ్గుముఖం పడతాయని కూడా సూచిస్తున్నారు.



# బిజినెస్

## భవిష్యత్‌లో పూర్తిగా విద్యుత్ కార్లే

భవిష్యత్‌లో పూర్తిగా విద్యుత్ కార్లు తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నామని, ప్రస్తుతం భారత్‌లో విక్రయిస్తున్న ప్రతి నాలుగు కార్లలో ఒక విద్యుత్ కారు (ఈవీ) ఉంటోందని వోల్వో కార్ ఇండియా ఎండీ జ్యోతి మల్హోత్రా పేర్కొన్నారు. జీఎస్‌టీ 2.0 వల్ల తమ మైల్డ్ హైబ్రిడ్ ఎస్‌యూవీలు కొనుగోలుదార్లకు మరింత కార్లపై జీఎస్‌టీ 2.0 ప్రభావంపై మాట్లాడుతూ, కంపెనీ పోర్ట్‌ఫోలియో మిశ్రమంగా ఉందని, ప్రతి 4 విక్రయాల్లో ఒక ఈవీ ఉంటోందని వివరించారు. కొత్త ఈఎక్స్30 మోడల్ విజయవంతం కావడం, కాంపాక్ట్ మాడ్యులర్ ఆర్కిటెక్చర్ (సీఎంఏ) లభ్యత వంటివి ఇందుకు కారణాలుగా తెలిపారు. భవిష్యత్‌లో



చేరువయ్యాయని అన్నారు. పన్ను రేట్లలో మార్పులు తీసుకురావడంతో విలాస విభాగంలో మార్పులు వచ్చాయని, మొత్తం వాహన పరిశ్రమపై సానుకూల ప్రభావం చూపినట్లు వెల్లడించారు. ఈవీ మొత్తం విద్యుత్ కార్లకు కట్టుబడి ఉన్నామని, 2026లో మరిన్ని ఈవీ కార్లను తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎక్స్‌సీ 90, ఎక్స్‌సీ60 మోడళ్ల నెలవారీ విక్రయాల్లో రెండంకెల వృద్ధి ఉంటోందన్నారు.

## ఎన్‌టీపీసీ రూ.10,000 కోట్ల పెట్టుబడులు

చత్తీస్‌గఢ్‌లోని తలాయ్‌పల్లిలో బొగ్గు నుంచిసింథటిక్ నేచురల్‌గ్యాస్ తయారు చేసే కేంద్రాన్ని రూ.10,000 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయనున్నట్లు ఎన్‌టీపీసీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సింథటిక్ నేచురల్ గ్యాస్ ఉత్పత్తి కోసం అవసరమైన బొగ్గు బెనిఫిషియేషన్, గ్యాసిఫికేషన్ గతేడాది అక్టోబరులో ఎన్‌టీపీసీ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఎస్ఎన్‌జీ ప్లాంట్ ఏర్పాటు చేయబోయే ప్రాంతం వివరాలను కంపెనీ ప్రకటించలేదు. తమ క్యాప్టివ్ గనుల నుంచి అధిక బూడిద కలిగిన బొగ్గును ఈ ప్లాంట్ కోసం వినియోగించనున్నట్లు తెలిపింది.




వంటి ప్రక్రియలకు సాంకేతిక భాగస్వామ్యాల కోసం కంపెనీ చూస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో మిలియన్ బ్రిటిష్ థర్మల్ యూనిట్ (ఎంఎంబీటీయూ) కు దాదాపు 12 డాలర్ల ఖర్చుతో ఎస్ఎన్‌జీని ఉత్పత్తి చేయాలని ఎన్‌టీపీసీ భావిస్తోంది. ఎస్ఎన్‌జీ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ఇంజినీర్స్ ఇండియాతో తలాయ్‌పల్లిలో 150 ఎకరాల విస్తీర్ణంలో 5 లక్షల టన్నుల వార్షిక సామర్థ్యంతో ఎస్ఎన్‌జీ ప్రాజెక్టును ఏర్పాటు చేసే అవకాశం ఉంది. 2025–26 చివరి త్రైమాసికంలో ప్రాజెక్టు టెక్నాలజీ అంశాలను ఖరారు చేయనున్నారు. పలు అంతర్జాతీయ భాగస్వామ్యాల కోసం తుది దశ చర్చల్లో ఎన్‌టీపీసీ ఉంది.

## మరింత కఠినమైన క్రిప్టో నిబంధనలు



డిజిటల్ ఆస్తుల మార్కెట్‌లో చట్ట విరుద్ధ కార్యకలాపాలను తొలగించే ప్రయత్నంలో భాగంగా, భారతదేశ ఆర్థిక నిఘా విభాగం (ఎఫ్ఐయూ) క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజీల కోసం కఠినమైన కొత్త యాంటీ–మనీ లాండరింగ్ (ఏఎంఎల్), నో యువర్ కస్టమర్ (కేవైసీ) ప్రోటోకాల్‌లను ఆవిష్కరించింది. వీటిలో ఆన్‌బోర్డింగ్ ప్రక్రియ సమయంలో తప్పనిసరి లైవ్‌నెస్ డిటెక్షన్ (లైవ్ సెల్ఫీలు), భౌగోళిక ట్రాకింగ్ (జియో ట్యాగింగ్) వంటివి ఉన్నాయి. ఈ నెల 8న జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, క్రిప్టో ఎక్స్ఛేంజీలను వర్చువల్ డిజిటల్ అసెట్ (వీడీఏ) సర్వీస్ ప్రొవైడర్లుగా వర్గీకరించారు. ఇప్పుడు వీడీఏలు సాధారణ డాక్యుమెంట్ అప్‌లోడ్‌లను అనుమతించడంతో పాటు మరిన్ని పనులు చేయాల్సి ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం, వినియోగదారులు తమ ఉనికిని ధ్రువీకరించే 'లైవ్ సెల్ఫీ' తీసుకోవాలి. సాధారణంగా కళ్లు రెప్ప వేయడం లేదా తల కదలిక ద్వారా ఈ చర్య స్టాటిక్ ఫొటోలు లేదా డీప్‌ఫేక్‌ల వాడకాన్ని నిరోధించడంలో సాయపడుతుంది. వినియోగదారు ఖాతాను సృష్టించడం ప్రారంభించిన కచ్చితమైన అక్షాంశం, రేఖాంశం, తేదీ, సమయ ముద్ర; ఐపీ చిరునామాను ఎక్స్ఛేంజీలు నమోదు చేయాల్సి ఉంటుంది. 'పెన్నీ–డ్రాప్' పద్ధతి అవసరం. దీనిలో బ్యాంక్ ఖాతా యాక్టివ్‌గా ఉందని, రిజిస్ట్రంట్‌కు చెందినదని నిర్ధారించడానికి నామమాత్రపు రూపాయి లావాదేవీని ప్రాసెస్ చేస్తారు. పాన్ (శాశ్వత ఖాతా సంఖ్య)తో పాటు వినియోగదారులు పాస్‌పోర్ట్, ఆధార్ లేదా ఓటరు ఐడీ వంటి సెకండరీ ఐడీని, ఇ–మెయిల్ ఐడీ, ఫోన్ నంబరు కోసం ఓటీపీ ధ్రువీకరణను అందించాలి.

## నష్టాల్లో మార్కెట్లు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లపై బేర్ పట్టు కొనసాగుతోంది. రష్యా చమురును దిగుమతి చేసుకునే దేశాలపై అమెరికా టారిఫ్‌లు ఎలా ఉంటాయన్న దానిపై అనిశ్చితి సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. అటు కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మదుపర్ల అప్రమత్తత మార్కెట్‌ను ఒత్తిడికి గురిచేస్తోంది. దీంతో సోమవారం నాటి సెషన్‌లో సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా పతనమవగా.. నిఫ్టీ 25,600 మార్క్‌ను కోల్పోయింది. ఉదయం 9.40 గంటల సమయంలో సెన్సెక్స్ (Sensex) 419 పాయింట్లు దిగజారి 83,156 వద్ద, నిఫ్టీ (Nifty) 124 పాయింట్ల నష్టంతో 25,559 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 5 పైసలు తగ్గి 90.23గా కొనసాగుతోంది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హిందాల్కో, ఏషియన్ పెయింట్స్, శ్రీరామ్ ఫైనాన్స్ రాణిస్తున్నాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, భారత్ ఎలక్ట్రానిక్స్, అపోలో హాస్పిటల్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బజాజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. లోహ రంగం మినహా అన్నిరంగాల షేర్లు నష్టాల్లో ఉన్నాయి.

## ఔషధ కంపెనీలకు ఉపశమనం



'కొన్ని చిన్న ఉల్లంఘనల' విషయంలో ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఇకపై కోర్టులకు హాజరు కానవసరం లేదని తాజాగా సవరించిన మార్గదర్శకాలను ఉటంకిస్తూ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికి బదులు వారు షరతులకు లోబడి నగదు జరిమానా చెల్లించవచ్చు. అలాగే స్వీయ దిద్దుబాటు చర్యలు తీసుకోవచ్చు. 1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ చట్టంతో పాటు వివిధ చట్టాల్లోని చిన్న నేరాలను డీక్రిమినలైజ్ చేశారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న జన్ విశ్వాస్ చట్టం కింద ప్రవేశపెట్టిన డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ (కాంపౌండింగ్ ఆఫ్ అఫెన్సెస్) 2025 ద్వారా మార్గదర్శకాల్లో మార్పులు తెచ్చారు. ఈ చట్టం దేశంలో మందులు, కాస్మటిక్స్, వైద్య పరికరాల భద్రత, సామర్థ్యం, నాణ్యతను నిర్ధారిస్తుంది. ఈ చట్టాన్ని సక్రమంగా పాటించకపోతే విచారణకు దారి తీయవచ్చు. అయితే న్యాయ వ్యవస్థపై ఎక్కువ భారం పడకుండా చిన్న, సాంకేతిక ఉల్లంఘనలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి, నేరాలను సమ్మిళితం చేయడానికి సెక్షన్ 32బి ప్రవేశపెట్టారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కింద పని చేస్తున్న సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) 'నేరాల సమ్మేళనం' అనే కొత్త ప్రక్రియను వివరిస్తూ, డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ (నేరాల సమ్మేళనం) నిబంధనలు 2025ను రూపొందించింది.

## తగ్గిన డీమ్యాట్ ఖాతాలు

కరోనా తర్వాత స్టాక్ మార్కెట్‌ను ముంచెత్తిన కొత్త డీమ్యాట్ ఖాతాల ప్రవాహానికి 2025లో అడ్డుకట్ట పడింది. గత కొన్నేళ్లుగా రికార్డు స్థాయిలో నమోదైన ఖాతాల వృద్ధి రేటు ఇప్పుడు నెమ్మదించింది. గతేడాది కొత్త డీమ్యాట్ ఖాతాల వృద్ధి రేటు గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠానికి పడిపోయింది. మార్కెట్లో చురుగ్గా లావాదేవీలు జరిపే వారి సంఖ్య కూడా క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్ని అనిశ్చితి, కొత్త మదుపరులపై ప్రభావం చూపుతోంది. మరోవైపు బంగారం, వెండి మిలమిలా మెరుస్తూ లాభాలను పంచాయి. దీంతో మదుపరులు గోల్డ్ ఈటీఎఫ్‌లలో మదుపు చేసేందుకు ప్రాధాన్యం ఇచ్చారని యాంఫీ తాజా నివేదిక స్పష్టం చేసింది. వీటిన్నింటి ప్రభావంతో కొత్తగా ప్రారంభమయ్యే డీమ్యాట్ ఖాతాల వృద్ధి రేటు 2024తో పోలిస్తే 2025లో సగానికి పైగా పడిపోయింది. డిపాజిటరీల గణాంకాల ప్రకారం 2024లో దేశ వ్యాప్తంగా 4.60 కోట్ల కొత్త డీమ్యాట్ ఖాతాలు ప్రారంభం అయ్యాయి. 2025 లో ఈ సంఖ్య కేవలం 3.06 కోట్లకు పరిమితమైంది. డిసెంబరు 31 నాటికి మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 21.6 కోట్లకు చేరుకుంది. వాస్తవానికి కరోనా తర్వాత స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం, ఖాతా ప్రారంభ ప్రక్రియ సులభతరం కావడంతో గడిచిన అయిదేళ్లలో డీమ్యాట్ ఖాతాలు నాలుగు రెట్లు పెరిగాయి. 2020లో డీమ్యాట్ ఖాతాల సంఖ్య సుమారు 5 కోట్లే కావడం గమనార్హం. గతేడాది భారత ఈక్విటీ మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గులను చూశాయి. ముఖ్యంగా భారత్‌పై అమెరికా సుంకాలను విధించడంతో వాణిజ్య పరంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికి తోడు కంపెనీల ఆదాయాలూ ఆశించిన స్థాయిలో లేవు. గణాంకాల ప్రకారం 2025లో సెన్సెక్స్ 9.06 శాతం, నిఫ్టీ 10.5 శాతం మేరకు లాభాలు ఇచ్చాయి. చిన్న, మధ్య తరహా షేర్లలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్–100 సూచీ 5.7 శాతం పెరగ్గా, నిఫ్టీ స్మాల్‌క్యాప్–100 5.62 శాతం నష్టపోయింది. మార్కెట్‌లోని అగ్రశ్రేణి సంస్థల్లో దాదాపు 60 శాతం షేర్లు మదుపరులకు నష్టాన్నే మిగిల్చాయి. మార్కెట్లోకి వస్తున్న కొత్త ఐపీఓలే కొత్త డీమ్యాట్ ఖాతాలకు కారణం అవుతున్నాయి. ఐపీఓ కేటాయింపుల్లో షేర్లు దక్కే అవకాశాలను పెంచుకునేందుకు చాలామంది తమ కుటుంబ సభ్యుల పేరుతో కొత్తగా డీమ్యాట్‌ఖాతాలను ప్రారంభించారని నివేదికలు పేర్కొంటున్నాయి.



## ఎంఎస్ఎంఈల కిచ్చిన రుణాల్లో వృద్ధి

గత ఏడాది జనవరి–అక్టోబరు మధ్య సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థ (ఎస్ఎస్ఎంఈ)లకు పంపిణీ చేసిన రుణాల వాటా దాదాపు రెట్టింపు కావడానికి ప్రభుత్వ రంగ




బ్యాంకుల (పీఎస్‌బీల) రుణాలు సాయపడ్డాయని క్రిసిల్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే కాలంలో 17.7 శాతంగా ఉన్న ఎంఎస్ఎంఈ రుణాల వాటా ఈ ఏడాది అక్టోబరు వరకు 32.5 శాతానికి పెరిగిందని తెలిపింది. మొత్తం ఎంఎస్ఎంఈ రుణాల్లో చిన్న–పరిమాణం, హామీలేని రుణాల్లో ఒత్తిడి సంకేతాలు కనిపించాయని పేర్కొంది. అయితే ఎంఎస్ఎంఈల పోర్ట్‌ఫోలియోలో ఆస్తుల నాణ్యత సంతృప్తికరంగానే ఉందని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆర్థిక స్థిరత్వ నివేదికలోని ఫలితాలను క్రిసిల్ నివేదిక కూడా ప్రస్తావించింది. పీఎస్‌బీలు సబ్‌ప్రైమ్ ఎంఎస్ఎంఈ రుణ గ్రహీతలకు గణనీయ స్థాయిలో రుణాలు పంపిణీ చేశాయని పేర్కొంది. బ్యాంకు రుణాల్లో 12.6 శాతం అమెరికా సుంకాలకు సరిపోతున్నాయని, అందులో 43 శాతానికి పైగా వస్త్ర రంగం ద్వారానే ఉన్నాయని వెల్లడించింది. హామీ ఉన్న రిటెయిల్ రుణాల వాటా కూడా పెరిగిందని, అంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఇది 24.5 శాతం ఉండగా, గత ఏడాది 31.3 శాతానికి పెరిగిందని నివేదిక పేర్కొంది. ఇందులో సుమారు 50 శాతం గృహ రుణాలు కాగా, మూడో వంతు కంటే ఎక్కువగా పసిడి రుణాలు ఉన్నాయని తెలిపింది.

# క్రీడలు



## అర్జున్‌కు కాంస్యం

కోల్‌కతా: టాటా స్టీల్ చెస్ టోర్నీ బ్లిట్జ్ విభాగంలో తెలుగు కుర్రాడు అర్జున్ ఇరిగేశి కాంస్యం సాధించాడు. ర్యాపిడ్‌లో కాంస్యం గెలిచిన నిహాల్ సరీన్.. బ్లిట్జ్‌లో మరింత మెరుగైన ప్రదర్శనతో రజతం సాధించాడు. నిహాల్, అర్జున్ 18 రౌండ్లలో 11 పాయింట్లతో సమమైనప్పటికీ.. టైబ్రేక్‌లో మెరుగైన స్కోరుతో నిహాల్ రెండో స్థానంలో నిలిచాడు. అమెరికా క్రీడాకారుడు వెస్లీ సో (12 పాయింట్లు) టైటిల్ దక్కించుకున్నాడు. ప్రజ్ఞానంద (9.5 పాయింట్లు) 6.. దిగ్గజ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్ (8 పాయింట్లు) 8 స్థానాలతో సరిపెట్టుకున్నారు. ఉత్కంఠగా సాగిన మహిళల పోరులో కరిస్సా యిప్ (10.5 పాయింట్లు) టైటిల్ గెలవగా.. వంతిక ఆగర్వాల్ (10.5 పాయింట్లు) రజతం సాధించింది. వైశాలి (9.5 పాయింట్లు), దివ్య దేశ్‌ముఖ్ (8.5 పాయింట్లు) వరుసగా 5, 8 స్థానాల్లో నిలిచారు.

## టీమ్ఇండియాకు షాక్ తప్పదా..

టీమ్ఇండియా, న్యూజిలాండ్.. వడోదర వేదికగా ఆదివారం మొదటి వన్డేలో తలపడిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ మధ్యలో వాషింగ్టన్ సుందర్ వెన్నునొప్పితో ఇబ్బంది పడ్డాడు. అతడు ఈ మ్యాచ్‌లో కేవలం 5 ఓవర్లపాటే బౌలింగ్ వేశాడు. అతడి బదులు ధ్రువ్ జురేల్ ఫీల్డింగ్ చేశాడు. బ్యాటింగ్ సమయంలో మాత్రం వాషింగ్టన్ క్రీజులోకి వచ్చాడు. అయితే అతడు తర్వాతి మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడా.. సిరీస్‌కే దూరమవుతాడా.. అనే విషయంలో స్పష్టత లేదు. ప్రాక్టీస్ సందర్భంగా గాయపడిన రిషభ్ పంత్ ఇప్పటికే సిరీస్‌కు దూరమయ్యాడు. సుందర్ ఈ మ్యాచ్‌లో ఏడు



బంతులు ఎదుర్కొని ఏడు పరుగులతో అజేయంగా నిలిచాడు. అయితే వికెట్ల మధ్య పరుగు తీసే క్రమంలో ఇబ్బందిగా కనిపించాడు. కేఎల్ రాహుల్ (29★; 21 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్ ఆడి టీమ్ఇండియా విజయం సాధించడంలో తనవంతు పాత్ర పోషించాడు ప్రస్తుతం భారత్ ఈ సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో ఉంది. వాషింగ్టన్ సుందర్ గాయం గురించి కేఎల్ రాహుల్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. 'సుందర్ గాయం తీవ్రత గురించి నాకు తెలియదు. మ్యాచ్ సందర్భంగా అతడు మాత్రం బంతిని బాగానే కొట్టాడు. అతడు పరిగెత్తలేకపోతున్నాడని నాకు తెలియదు. మొదటి ఇన్నింగ్స్‌లో సుందర్ కాస్త ఇబ్బందికి గురయ్యాడని మాత్రం తెలుసు' అని అన్నాడు.

'అతడు బ్యాటింగ్‌కు వచ్చే సమయానికి చేయాల్సిన పరుగులు పెద్దగా లేవు. బంతికో పరుగు తీస్తే సరిపోతుంది. పెద్దగా రిస్కులు తీసుకోవాల్సిన అవసరం లేకపోయింది. అతడి మీద ఒత్తిడి కూడా పెద్దగా లేదు. స్ట్రైక్ రొటేట్ చేస్తూ.. వాషింగ్టన్ సుందర్ తన పనిని తాను చక్కగా నిర్వర్తించాడు' అని కేఎల్ రాహుల్ వివరించాడు. వాషింగ్టన్ సుందర్ గాయం గురించి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడాడు. 'వాషింగ్టన్ సుందర్ సైడ్ స్ట్రెయిన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. అతడు మ్యాచ్ అనంతరం స్కానింగ్‌కు వెళతాడు' అని గిల్ వివరించాడు.

అయితే వాషింగ్టన్ సుందర్ గాయంపై బీసీసీఐ అధికారికంగా అప్‌డేట్ ఇవ్వలేదు. అలాగే సిరీస్‌కు అతడు దూరమయ్యాడా? అతడు స్థానంలో ఎవరు వస్తారు? అనే విషయంలో అధికారిక ప్రకటన జారీ చేయలేదు. టీ20 వరల్డ్ కప్ జట్టులోనూ వాషింగ్టన్ సుందర్ భాగమైన విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 మధ్య జరగనుంది.

## కళ్లన్నీ పడిక్కల్, సర్ఫరాజ్‌లపైనే

బెంగళూరు: జోరుమీదున్న బ్యాటర్లు సర్ఫరాజ్ ఖాన్, దేవదత్ పడిక్కల్ విజయ్ హజారే ట్రోఫీ క్వార్టర్స్‌లోనూ ఫామ్‌ను కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నారు. దేశవాళీలో మేటి జట్లు ముంబయి, కర్ణాటక మధ్య సోమవారం జరిగే క్వార్టర్స్ లో కళ్లన్నీ వీళ్లపైనే నిలుస్తాయనడంలో సందేహం లేదు. కర్ణాటకకు పడిక్కల్.. ముంబయికి సర్ఫరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో 640 పరుగులతో పడిక్కల్ టోర్నీ టాప్‌స్కోరర్‌గా ఉన్నాడు. అతడు జోరు కొనసాగిస్తే.. సెలక్టర్లు భారత జట్టులో చోటివ్వక తప్పదు. సర్ఫరాజ్



కూడా అదిరే బ్యాటింగ్‌తో సెలక్షన్ కమిటీ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ముస్తాక్ అలీ టీ20 టోర్నీలోనూ అదరగొట్టిన అతడు.. విజయ్ హజారేలో ఇప్పటివరకు 5 ఇన్నింగ్స్‌ల్లో 75.75 సగటుతో 303 పరుగులు చేశాడు. సోమవారం మరో క్వార్టర్స్‌లో ఉత్తర్‌ప్రదేశ్‌ను సౌరాష్ట్ర ఢీకొంటుంది. ఈ రెండు మ్యాచ్‌లతో పాటు మంగళవారం పంజాబ్–మధ్యప్రదేశ్, ఢిల్లీ–విదర్భ మధ్య జరిగే క్వార్టర్స్‌కు కూడా బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆతిథ్యమివ్వనుంది.

## 'జాతీయ భాషను నమ్ముతాను'.. మాజీ కోచ్ వ్యాఖ్యలపై దుమారం

భారత్– న్యూజిలాండ్ తొలి వన్డే కామెంట్రీ సందర్భంగా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బౌలింగ్ విషయంలో వాషింగ్టన్ సుందర్‌కు కేఎల్ రాహుల్ తమిళంలో సూచనలు ఇవ్వడంపై స్పందిస్తూ.. తాను 'జాతీయ భాష'కే ఎక్కువ ప్రాధాన్యమిస్తానని వ్యాఖ్యానించాడు. ఇది కాస్తా నెట్టింట విమర్శలకు దారితీసింది. టీమ్ఇండియా బౌలింగ్ సమయంలో వరుణ్ ఆరోన్, సంజయ్ బంగర్ హిందీ కామెంట్రీ చేశాడు. ఆ సమయంలో స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ బంతులు వేగంగా విసరడంపై కేఎల్ రాహుల్ వారించాడు. 'మీడియం పేసర్ స్థాయి వేగంతో బంతిని ఎందుకు వేస్తున్నావ్? స్పిన్నర్ మాదిరి వేగం తగ్గించు' అని తొలుత హిందీలో చెప్పాడు. ఫలితం లేకపోవడంతో.. ఆ తర్వాత తమిళంలో సూచనలు ఇచ్చాడు. వెంటనే సుందర్ బౌలింగ్ వేగం తగ్గింది. ఇదే విషయాన్ని వరుణ్ ఆరోన్ ప్రస్తావిస్తూ.. వాషింగ్టన్ సుందర్‌కు తమిళంలో ఎక్కువగా అర్థం అవుతుందనే నా వాదనను అంగీకరిస్తారా? అని సంజయ్ బంగర్‌ను ప్రశ్నించారు. దానికి ఆయన.. ''నేను జాతీయ భాషనే ఎక్కువగా నమ్ముతా'' అని సమాధానం ఇచ్చాడు. సంజయ్ వ్యాఖ్యలపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఆయన తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మన దేశానికి జాతీయ భాష లేదనే విషయాన్ని ఎవరైనా ఆయనకు చెప్పండంటూ ఒకరు పోస్ట్ చేశారు. సంజయ్ క్షమాపణలు చెప్పాలంటూ మరొకరు డిమాండ్ చేశారు. క్రికెట్‌లో రాజకీయాలు ఎందుకంటూ ఇంకొకరు ప్రశ్నించారు.



## చెన్నై, తిరువనంతపురంలో మ్యాచ్‌లు ఆడండి..

భద్రత కారణాల దృష్ట్యా తాము భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ మ్యాచులు ఆడలేమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (BCB).. ఐసీసీ (ICC) దృష్టికి తీసుకెళ్లింది. తమ మ్యాచులను శ్రీలంకకు తరలించాలని విజ్ఞప్తి చేస్తోంది. దీనిపై ఐసీసీ స్పందిస్తోంది. ఐపీఎల్ ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ బీసీసీఐ ఆదేశంతో బంగ్లా క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీవ్ చేయడంతో బంగ్లాదేశ్ ఈ మ్యాచ్‌ల తరలింపు అంశాన్ని తెరమీదకు తెచ్చిన విషయం తెలిసిందే. అయితే బీసీబీ అభ్యర్థనను ఐసీసీ సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ తన గ్రూప్ మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబయి వేదికగా ఆడాల్సిఉంది. అయితే వాటిని చెన్నై, తిరువనంతపురంలో ఆడాలని ఐసీసీ, బీసీబీకి సూచించినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా ఈ విషయాన్ని ఐసీసీ ధ్రువీకరించాల్సి ఉంది. కానీ ఈ ప్రతిపాదనలను బీసీబీ తిరస్కరించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఏ నిర్ణయమైనా తమ ప్రభుత్వ అనుమతితోనే తీసుకోనున్నట్లు ఆ బోర్డు చెబుతోంది. 'ఈ వరల్డ్ కప్ విషయమై మేం మా సొంతంగా ఏ నిర్ణయాలూ తీసుకోం. మా ప్రభుత్వంతో చర్చించిన తర్వాతే ఏ విషయమూ వెల్లడిస్తాం' అని బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లామ్ ఇటీవల ప్రకటించాడు.



ఆ ఓటీటీలో

# మన శంకర వరప్రసాద్ గారు



మెగాస్టార్ చిరంజీవి నయన తార జంటగా నటించిన లేటెస్ట్ మూవీ మన శంకర్ వరప్రసాద్ గారు ఈ సినిమా సంక్రాంతి కానుకగా ఇవాళ రిలీజ్ అయింది. నిన్న రాత్రి ప్రీమియర్లు పడిపోయాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా రావడంతో పాజిటివ్ వైబ్రేషన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. దానికి తగ్గట్టుగానే కథ జనాలకు బాగా నచ్చిందట. ఈ నేపథ్యంలోనే ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. మొన్న రిలీజ్ అయిన ప్రభాస్ సినిమా ది రాజా సాబ్ కంటే చాలా బెటర్ అంటున్నారు సినిమా చూసినవాళ్లు. దీంతో మన శంకర వర ప్రసాద్ గారు సినిమా చూసేందుకు జనాలు ఎగబడుతున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన ఓటీటి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**మన శంకర వర ప్రసాద్ ఓటీటీ అప్డేట్ ఇదే?**

మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్రలో కనిపించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జీ 5 సొంతం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు పాజిటివ్ వైబ్రేషన్స్ ఉన్న నేపథ్యంలో భారీ ధరకు సొంతం చేసుకుందట జీ5. ఈ సినిమా ఇవాళ రిలీజ్ కాగా ఫిబ్రవరి చివరి వారంలో ఓటీటీలోకి రాబోతున్నట్లు చెబుతున్నారు. అంటే ఈ సినిమా ఓటీటిలోకి రావాలంటే ఆరు వారాల సమయం పడుతుంది.




# 'రాజాసాబ్' కు భారీ ధర



రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన తాజా సినిమా ది రాజాసాబ్. ఈ సినిమా జనవరి 8వ తేదీ నుంచి థియేటర్లలో సందడి చేస్తోంది. అయితే, ఈ సినిమాపై మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, కలెక్షన్స్ వస్తోన్నట్లు టాక్ నడుస్తోంది. దీనికి తగ్గట్టుగానే, ఈ సినిమాకు మొదటి రోజున రూ.100కు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఇక మూడో రోజున ది రాజాసాబ్ సినిమా రూ.183 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాలో అదనంగా సీన్లు యాడ్ చేయడంతో ఈ సినిమాకు కలెక్షన్స్ వస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.

**ది రాజాసాబ్ ఓటీటీ అప్డేట్**

ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ సినిమా ఓటీటీ అప్డేట్ వచ్చేసింది. ఈ సినిమా జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. ఏకంగా రూ.160 కోట్లకు ఈ సినిమాను జియో హాట్ స్టార్ కొనుగోలు చేసిందట. ఇక ఈ సినిమా ఫిబ్రవరి మొదటి వారంలో ఓటీటీలో స్ట్రీమింగ్ కానుందట. ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ సినిమాలో రిద్ధి కుమార్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు.

# ఆమిర్‌ను బయటకు లాగేసిన సెక్యూరిటీ గార్డ్స్



వీర్ దాస్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్'. ఇమ్రాన్‌ఖాన్, ఆమిర్‌ఖాన్, మోనా సింగ్, షరీబ్ హష్మి తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జనవరి 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆమిర్‌ఖాన్ ఈ మూవీకి నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సునీల్‌గ్రోవర్ చేసిన వీడియో నవ్వులు పంచుతోంది. ఆమిర్‌ఖాన్ గెటప్‌లో ఉన్న సునీల్ తనదైన సంభాషణలతో నవ్వులు పంచారు. చివరిలో నిజమైన ఆమిర్ రాగా, సెక్యూరిటీ సిబ్బంది సాయంతో ఆయన్ను బయటకు పంపించేయడం కితకితలు పెడుతోంది.



# 'జన నాయగన్'ను మేం అడ్డుకున్నామా?



'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని విజయ్ అభిమానులపై నటుడు, నిర్మాత దేవ్ రామ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు బుక్ మై షోలో నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారని సినిమాను దెబ్బ తీసే హక్కు ఎవరికీ లేదన్నారు. నెగెటివ్ రివ్యూలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన కొందరు విజయ్ ఫ్యాన్స్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు.

"థియేటర్ల వద్ద ఉద్దేశపూర్వకంగా 'పరాశక్తి'కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. మీ సినిమా (జననాయగన్)కు పోటీగా మేం విడుదల చేసినందుకే ఇలా చేస్తున్నారా?. ఈ కారణంగా మా సినిమాను దెబ్బతీసే హక్కు మీకు లేదు. మేం ముందుగా విడుదల తేదీని ప్రకటించాం. మేం మీ సినిమాను అడ్డుకోవడానికి ప్రయత్నించ లేదు కదా.. మరెందుకు ఇలా చేస్తున్నారు. 'జననాయగన్'కు వచ్చినట్లే మాకు కూడా సెన్సార్ సమస్యలు వచ్చాయి. విడుదలకు 18 గంటల ముందు వరకు మేం కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. సీబీఎఫ్‌సీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లాం. నెగెటివ్ రివ్యూలు, పాత వీడియోలు ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేయాలని చూడడం, థియేటర్‌లో రాజకీయ నినాదాలు చేయడం. బుక్ మై షోలో రేటింగ్ తగ్గించడం.. ఇలాంటి పనులు చేసే వారికి పోటీ అని చెప్పే హక్కు లేదు. గతేడాది విడుదలైన ఓ పెద్ద సినిమాకు కూడా ఇలానే చేశారు. ఇది ఇండస్ట్రీకి మంచిది కాదు. పరాశక్తి చాలా గొప్ప సినిమా" అని తన ఎక్స్ పోస్ట్‌లో దేవ్ రామ్‌నాథ్ రాసుకొచ్చారు.

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన 'జన నాయగన్' చిత్రబృందం**

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# 'చీకటిలో'.. శోభిత సినిమా ట్రైలర్ చూశారా?

అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ పెళ్లి తర్వాత చేస్తున్న ఫస్ట్ ప్రాజెక్ట్ చీకటిలో. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో రిలీజవుతోంది. సోమవారం (జనవరి 12న) ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో శోభిత క్రైమ్ యాంకర్ సంధ్యగా కనిపించింది. మొదట జర్నలిస్ట్‌గా పనిచేసినా.. తర్వాత జాబ్ నచ్చలేదని మానేసి పాడ్‌కాస్ట్ ప్రారంభించింది. ఆ పాడ్‌కాస్ట్‌కు చీకటిలో అన్న టైటిల్ ఖరారు చేసింది.

**క్రైమ్ యాంకర్‌గా శోభిత**

సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అందులో మాట్లాడింది. ఎంత పెద్ద క్రిమినల్ అయినా ఏదో ఒక తప్పు చేస్తాడు అంటూ ఓ సీరియల్ కిల్లర్ గురించి ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టింది. దీంతో సదరు సీరియల్ కిల్లర్.. చిమ్మ చీకటిలో ఇంకో ప్రాణం గాల్లో కలిసిపోతుందని ముందుగానే వార్నింగ్ ఇస్తాడు. మరి అతడిని హీరోయిన్ పట్టుకుంటుందా? అదే సమయంలో అతడి బారి నుంచి తనను తాను రక్షించుకుంటుందా? అన్న విశేషాలు సినిమా చూసి తెలుసుకోవాల్సిందే!

**సినిమా**

చీకటిలో మూవీలో శోభితతో పాటు విశ్వదేవ్ రాచకొండ, చైతన్య విశాలక్ష్మి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించగా శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ సినిమా జనవరి 23న నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.



# స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్‌తో బోల్డ్ బ్యూటీ డేటింగ్

బాలీవుడ్ హాట్ బ్యూటీ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్స్ తోనే కాదు, నటిగా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు, హిందీ సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపిస్తూ తన అందం, డ్యాన్స్ తో ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. ఇటీవల 'హరి హర వీరమల్లు' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న నోరా, ఆ విజయం తర్వాత వరుస అవకాశాలతో బిజీగా మారింది. ఐటమ్ సాంగ్స్ తో పాటు నటిగా కూడా రాణిస్తూ చేతినిండా సంపాదిస్తోంది. సినిమాలే కాదు, సోషల్ మీడియాలోనూ నోరా ఫతేహి ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. తాజాగా ఆమె చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. నోరా తన ప్రియుడితో కలిసి ఉన్నట్లు కనిపించే కొన్ని ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం సంచలనంగా మారింది. ఇటీవల ఆఫ్ కాన్ మ్యాచ్‌ను వీక్షించేందుకు మొరాకో వెళ్లిన నోరా, అక్కడి జెర్సీ ధరించి సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మొరాకన్ స్టార్ ఫుట్‌బాలర్ అచ్రఫ్ హకిమితో కలిసి కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అంతేకాదు, నోరా పోస్ట్ కు అచ్రఫ్ లైక్ చేయడం కూడా గమనార్హంగా మారింది.

# సినీ తారల అసలు పేర్లు !




## మమ్ముట్టి



మమ్ముట్టి మలయాళ చిత్రసీమలో పెద్ద హీరో. 'స్వాతి కిరణం'లో నటిస్తున్నప్పడు 1991లో ఇంగ్లీషులో ఇంటర్వ్యూ చేయబోతే ' తెలుంగులో అడగండి' అన్నారు. తెలుగులో నాలుగు సినిమాల్లో నటించారు ఆయన పేరు మహమ్మద్ కుట్టి పనపరమ్ బిల్ ఇస్మాయిల్. 791951న చండిరూర్ లో పుట్టి ఎల్ ఎల్ బి చేసి 1976 నుంచి రెండేళ్లు లాయరుగా మాంజెరిలో ప్రాక్టీస్ చేసారు. 'సాంద్యక్కు విరంజి పూవు' లో లాయరుగా నటిస్తే 1983లో సూపర్ హిట్. ఈ సినిమాతోనే ప్రధాన పాత్ర మొదలు.అప్పటి వరకు చిన్నవి, సహాయ పాత్రలు చేసారు. ఎలాగైనా సినిమా నటుడు కావాలని సేతు మాధవన్ దర్శకత్వంలో 1971లో యక్స్ట్రా ఆర్టిస్టుగాను, 'పారితోషికం ఇవ్వం, బస్ చార్జిలిస్తా ' అంటే బోట్స్ మేన్ గా ఒక డైలాగ్ తో 1973లో 'కాలచక్రమ్ 'లో కె. నారాయణన్ దర్శకత్వంలో నటించారు.

అయిదు దశాబ్దాలుగా ఇప్పటికి 400 చిత్రాలు తెలుగు, తమిళ,కన్నడ,హిందీ, ఇంగ్లీషు భాషల్లో నటిస్తూనే వున్నారు. 3 అవార్డులు జాతీయ స్థాయిలో, 10 కేరళ రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు వచ్చాయి.

## దేవిక



సోగ కళ్ల సొగసరిగా తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో తొలుత కథా నాయికగా తరువాత కేరక్టర్ నటిగా గుర్తింపు పొందిన నటి దేవిక అసలు పేరు ప్రమీలా దేవి. చిత్తూరులో 2541940న జన్మించింది. నాట్యం నేర్పించడానికి అమ్మమ్మ మద్రాసు తీసుకెళ్లింది. 1955లో దర్శకుడు పి. పుల్లయ్య ఎన్.టి.ఆర్. అంజలీదేవి నటించే 'రేచుక్క'లో ప్రమీల గా పరిచయం చేస్తూ యువరాణి లలితా దేవి పాత్రలో నటింపజేశారు. గ్లాస్ స్టూడియో నిర్మించి సినిమాలు తీసిన తెలుగు సినిమా పితామహుడుగా గుర్తింపు పొందిన రఘుపతి వెంకయ్య నాయుడు మనవరాలైనా ఈ సినిమా తరువాత గ్యాప్ వచ్చింది. తమిళ రంగస్థల నటుడు సహస్ర నామమ్ కి చెందిన సంస్థలో చేరి నాటకాలు వేసింది. తమిళ చిత్ర నిర్మాత ఎ.ఎం.వేణు ప్రమీలా దేవిలో ప్రమీల తొలగించి దేవి పక్కన 'క' చేర్చి దేవికగా ముక్తా శ్రీనివాసన్ దర్శకత్వంలో ' ముదలాలి' సినిమాతో పరిచయమని ప్రకటించారు. 1957లో విడుదలై ఘన విజయం సాధించి సినిమా ఆఫర్లు పెరిగి దేవిక పేరు ఆమెకు సెంటిమెంటయింది. ఎన్.టి.ఆర్, కాంతారావు, జగ్గయ్య, హరనాథ్, శోభన్ బాబులతో నాయికగా నటించింది. తమిళ దర్శకుడు దేవదాస్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. సుమారు 112 సినిమాల్లో 5 భాషల్లో నటించిన దేవిక 152002న మృతి చెందింది.

## నాని



నాని అసలు పేరు ఘంటా నవీన్ బాబు. 2421984న హైదరాబాద్ లో పుట్టారు. మణి రత్నం సినిమాలతో ప్రేరణ చెంది దర్శకుడు కావాలనుకుని బాపు 'రాధా గోపాలం'తో దర్శకత్వ శాఖలో ప్రవేశించారు. రచనలో కూడా ప్రవేశం వుంది. 'నాన్ స్టాప్ నాని' కి ఆర్ జె గా పని చేసారు. దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ 'అష్టా చెమ్మ'లో నటుడుగా అవకాశం ఇస్తే మంచి పేరు వచ్చింది. ఈగ, ఎటో వెళ్లి పోయింది మనసు, పిల్ల జమిందార్, అలా మొదలైంది, సరిపోదా శనివారం, రైడ్, భలే భలే మొగాడివోయ్ ఇలా చాలా సినిమాలతో నేచురల్ ఆర్టిస్ట్ గా పేరు వచ్చింది. డి ఫర్ దోపిడీ తో 2013లో నిర్మాత అయి లాభాలు రావడంతో వాల్ పోస్టర్ సినిమా నిర్మాణ సంస్థను 2018లో ప్రారంభించి డి ఫర్ దోపిడీ, ఆవ్, హిట్ : ది ఫస్ట్ కేస్, హిట్ : ది సెకండ్ కేస్ ఇలా కొన్ని సినిమాలు నిర్మించారు. రెండు నంది అవార్డులు ఏటో వెళ్ళిపోయింది మనసుకు ఉత్తమ నటుడు, జెంటిల్ మెన్ కు స్పెషల్ జ్యూరీ అవార్డు వచ్చాయి. 3 సినిమాల్లో ద్విపాత్రాభినయం చేసారు.

వి.ఎస్.ఆర్.కేశవరావు
సెల్: 9989235320



ఇంకా వున్నారు !

## శశి కపూర్



శశి కపూర్ అసలు పేరు బుల్బీర్ రాజ్ కపూర్. తండ్రి పృథ్వీరాజ్ కపూర్ తో వెడుతూ ఆయనతో బాటు నాటకాల్లో నటించారు. సినీ బాల నటుడుగా చేస్తూన్నప్పుడు బుల్బీర్ రాజ్ అనే మరో బాల నటుడు వుండడంతో శశిరాజ్ గా కొనసాగి, తరువాత శశి కపూర్ అయ్యారు. అన్న రాజ్ కపూర్ తీసిన ఆగ్, ఆవారా లో బాల నటుడు. యశ్ చోప్రా 1961లో తీసిన 'ధర్మ పుత్ర 'లో ప్రధాన పాత్ర. పది ఇంగ్లీషు సినిమాలతో కలిపి 165 చిత్రాల్లో నటించారు. న్యూ ఢిల్లీ టైమ్స్, బాంబే టాకీస్, కభీ కభీ, ఆమ్నే సామ్నే, అభినేత్రి,, సవాల్, దీవార్, త్రిశూల్ చెప్పుకోదగ్గవి. 1998లో ఘర్ బజార్ చివరి సినిమా. సహాయ దర్శకుడుగా 5, దర్శకుడుగా 2 చిత్రాలు చేసారు. 5 సినిమాలు నిర్మిం చారు.ఓ సినిమాలో పాట పాడారు.

4122017న మృతి చెందారు. 3 జాతీయ స్థాయిలో అవార్డులు, దాదా ఫాల్కె అవార్డు లభించింది.

## మధుబాల



హిందీ నటి మధు బాలని వీనస్ ఆఫ్ ఇండియన్ సినిమా అని ప్రస్తుతించేవారు. 1421933న ఢిల్లీలో పుట్టిన తరువాత ముంతాజ్ జహీన్ బేగం దేహ్లావి అని పేరు పెట్టారు. అందాల నటిగా గుర్తింపు పొందిన ఈమె అప్పట్లో అధిక పారితోషికం అందుకునేది. నటి నిర్మాత దేవికా రాణి మధుబాల అని పేరు పెట్టింది.బాల నటిగా బసంత్, పూజారి తదితర చిత్రాల్లో నటించింది. 14వ ఏట రాజ్ కపూర్ తో నీల్ కమల్ లో నటించింది. 1949లో మహల్ సినిమా ఒక్క రాత్రిలో పెద్ద పేరు తెచ్చింది.హన్స్తే ఆంసూ 'ఎ' సర్టిఫికెట్ చిత్రం. మొఘల్ ఎ అజాం, హౌరా బ్రిడ్జ్, కాలా పానీ, బర్సాత్ కె రాత్ పేరు తెచ్చాయి. గాయకుడు కిశోర్ కుమార్ ని పెళ్లాడింది. 70 చిత్రాల్లో నటించి గుండెలో రంధ్రం కారణంగా తన 36వ ఏట 2321969న మృతి చెందింది.

# కూతురి తొలి బర్త్‌డేను గ్రాండ్‌గా సెలబ్రేట్

బుల్లితెర జంట, బిగ్‌బాస్ ఫేమ్ మెరీనా అబ్రహం రోహిత్ సాహ్ని గతేడాది పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఎనిమిదేళ్ల దాంపత్యానికి గుర్తుగా పండంటి పాపాయి జన్మించింది. తనకు టియారా అని నామకరణం చేశారు. తాజాగా తమ కూతురి మొదటి పుట్టినరోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. అందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

**జీవితం పరిపూర్ణం**

ఈ సందర్భంగా టియారా రాకతో తమ జీవితాల్లో వచ్చిన మార్పులు చెప్తూ భావోద్వేగానికి లోనయ్యారు. మెరీనా మాట్లాడుతూ.. తొలిసారి నిన్ను నా చేతుల్లోకి తీసుకున్నప్పుడు నా ప్రపంచమే మారిపోయింది. నన్ను మరింత స్ట్రాంగ్‌గా, అలాగే సాఫ్ట్‌గా, పరిపూర్ణంగా మార్చేశావు. మా జీవితాలను ఎంతో అద్భుతంగా మార్చావు. నా ప్రపంచమే నువ్వయిపోయావు అని పేర్కొంది.

**లవ్యూ టియారా: రోహిత్**

'టియారా.. నువ్వు ఈ ప్రపంచంలోకి వచ్చాక నిన్ను చూసిన మొదటిరోజు ఇంకా నా కళ్ల ముందే ఉంది. భగవంతుడు ఎంతో అందమైన బహుమతిని నీ రూపంలో ఇచ్చాడు. మమ్మల్ని నీ పేరెంట్స్‌గా ఎంచుకున్నందుకు థాంక్యూ.. వి లవ్యూ టియారా' అని రోహిత్ ఎమోషనలయ్యాడు.



# 4 గిన్నిస్ లు

మొదటి పేజీ తరువాయి..

10వేల కిలోమీటర్ల మేర వేగంగా చేపడుతున్నారని సీఎం అన్నారు. అమరావతి నుంచి బెంగళూరుకు ఓ స్ట్రైట్ రోడ్డును వేయాలని నిర్ణయించామని తెలిపారు. దీనికి అమరావతి బెంగుళూరు రోడ్డుగా పేరు పెట్టాలని కోరుతున్నామన్నారు. బృందంగా పనిచేసి విజయం సాధించిన అందరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

బెంగళూరువిజయవాడ ఎకనామిక్ కారిడార్ పనుల్లో భాగంగా.. సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి సమీపంలో కేవలం 6 రోజుల్లోనే 156 లేన్ కిలో మీటర్ల రహదారి నిర్మాణాన్ని జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ చేపట్టింది. బెంగళూరు కడప విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనుల్లో భాగంగా నాలుగు గిన్నిస్ రికార్డులు సొంతం చేసుకుంది. జనవరి 6న 24 గంటల్లోనే 28.8 కిలో మీటర్ల మేర రహదారిని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మించింది. రహదారుల నిర్మాణాన్ని ఐఐటీ బాంబే విద్యాసంస్థ పర్యవేక్షించింది

# అమెరికా అదుపులో భారతీయ నేవీ అధికారి

మొదటి పేజీ తరువాయి..

నేవీ ఆఫీసర్. వచ్చే నెల ఆయన వివాహం జరగాల్సి ఉంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చౌహాన్ ను రష్యా సంస్థ తొలిసారి సముద్రంపై విధులకు పంపింది. అది కూడా వెనెజువెలాకు. జనవరి ఏడున చివరిసారి చౌహాన్‌తో మాట్లాడామని ఆయన కుటుంబం వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా దళాలు నౌకను సీజ్ చేశాయి. ''మా కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడండి'' అని రక్షిత్ తల్లి రీతాదేవి ప్రధాని మోదీని అభ్యర్థించారు. ఫిబ్రవరి 19న తన కొడుకు వివాహాన్ని నిశ్చయించామని చెప్పారు. ''రక్షిత్ 2025లో రష్యా సంస్థలో మర్చంట్ నేవీ ఆఫీసర్‌గా చేరాడు. కొన్నిరోజుల క్రితం చివరిసారి మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందన్నాడు. వెనెజువెలాలో అమెరికా మిలిటరీ చర్య కారణంగా వెంటనే ఆ దేశం నుంచి తిరిగిరావాలని రష్యా సంస్థ సూచించినట్లు చెప్పాడు. ఇంతలో తమ కుమారుడు ఉన్న షిప్ సీజ్ అయిందని జనవరి 10న మాకు తెలిసింది'' అని చౌహాన్ తండ్రి వెల్లడించారు. ఈ పరిణామాలపై ఇప్పటికే విదేశాంగ శాఖ స్పందించింది. అందులో ఉన్న భారతీయుల వివరాలను నిర్ధరిస్తున్నట్లు చెప్పారు. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఉక్రెయిన్, జార్జియా, రష్యన్ పౌరులు ఉన్నట్లు సమాచారం.

# అసత్య ఆరోపణలు ఖండిస్తూ శాంతియుత నిరసన

**అదనపు కలెక్టర్ కదిరవన్ పలని కి మెమోరాండం అందజేత**



**హైదరాబాద్:** ఇటీవల మహిళా ఐఏఎస్ పై ఎన్.టి వి లో. ప్రసారమైన వార్త ను తీవ్రంగా ఖండిస్తూ ఎన్ టివి యాజమాన్యం బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పి సంబంధిత రిపోర్టర్ ను తక్షణమే తొలగించాలని జిల్లా అధికారులు, ఉద్యోగులు అలాగే టీజీవో, టీఎన్జీవో సంఘల నాయకులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు , రెవిన్యూ శాఖ అధికారులు, అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీవీ పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో రెవిన్యూ అధికారులు, టీజీవో, టీఎన్జీవో, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తాసిల్దార్ల సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలిపారు.

ఇటువంటి నిరాధారణ ఆరోపణలు భవిష్యత్తులో ఇకపై జరగకుండా చూడాలని ముక్తకంఠంతో ఖండిస్తూ మెమోరాండాన్ని అదనపు కలెక్టర్ కదిరవన్ పలని కి అందజేశారు.

ఈ శాంతియుత నిరసనలో టీజీవో జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియన్ అధ్యక్షులు రామకృష్ణ, తాసిల్దార్ సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, కార్యదర్శులు ఆశన్న, విక్రమ్ కుమార్, జిల్లా అధికారులు సురేందర్, పవన్ కుమార్, కోటాజి, ప్రవీణ్ కుమార్, ఇలియాస్ అహ్మద్, రోహిణి, వందన, డాక్టర్ వెంకటి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీ ద్వారా వెళ్లే భారతీయులకు ట్రాన్సిట్ వీసా అక్కరలేదు

మొదటి పేజీ తరువాయి..

వీసా లేకుండా ఏ జర్మన్ నగరంలో ప్రవేశించకూడదు. ఉమ్మడి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రకటన చేసినందుకు ఛాన్సలర్ మెర్జ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల మధ్య సంబంధాలను ఈ చర్య మరింత బలోపేతం చేస్తుందని ఆయన అభివర్ణించారు. నేడు మనం రూపొందించిన ఉన్నత విద్యపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక, విద్యారంగంలో మన భాగస్వామ్యానికి కొత్త దిశానిర్దేశం చేస్తుంది. జర్మన్ విశ్వవిద్యాలయాలు భారతదేశంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయాలని నేను ఆహ్వానిస్తున్నాను. భారత పౌరులకు వీసా రహిత ట్రాన్సిట్‌ను ప్రకటించినందుకు ఛాన్సలర్ మెర్జ్‌కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, అని మోదీ అన్నారు. ఛాన్సలర్ మెర్జ్ పర్యటన భారతదేశంజర్మనీ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం, భారతదేశంజర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యపు 25వ వార్షికోత్సవంతో ఏకకాలంలో జరుగుతోంది. మెర్జ్ పర్యటన మొదటి రోజున, నాయకులు విద్యతో సహా కీలక రంగాలలో సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై చర్చించడంతో పాటుగా రష్యాఉక్రెయిన్ సంఘర్షణ, గాజాలోని పరిస్థితి వంటి అత్యవసర ప్రపంచ సమస్యలను ప్రస్తావించారు. మెర్జ్ పర్యటన కొనసాగుతున్న ఉన్నతస్థాయి రాజకీయ సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్తుందని, ఇరు దేశాలకు, విస్తృత ప్రపంచ సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఒక భవిష్యత్ భాగస్వామ్యం కోసం భారతదేశం, జర్మనీల ఉమ్మడి దార్శనికతను పునరుద్ఘాటిస్తుందని భావిస్తున్నారు.





స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గోల్కొండ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి ఉమామహేంద్ర, జాంబాబు డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఊతం ఊరట

మొదటి పేజీ తరువాయి..



ట్రాన్స్ జెండర్ల విషయంలో కూడా సమాజం వివక్ష చూపించడం, కుటుంబ నిర్లక్ష్యానికి గురయ్యే వారికి వివిధ శాఖల్లో ప్రభుత్వం ఉద్యోగం కల్పించడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తోందన్నారు. వారికి సమాజంలో సముచిత గౌరవం ఇవ్వడానికి, వారి హక్కుల గురించి వారే మాట్లాడే విధంగా మున్సిపల్ కార్పొరేషన్లలో కోఆప్షన్ సభ్యులుగా ఒక ట్రాన్స్ జెండర్‌ను నామినేట్ చేయాలని సూచన చేశామని చెప్పారు.మైనారిటీలకు వివిధ జిల్లా పరిషత్‌లలో మున్సిపాలిటీల్లో కోఆప్షన్ తీసుకున్నట్టే ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రాతినిథ్యం ఇవ్వగలిగితే ప్రభుత్వం తమ పట్ల మానవత్వంతో చూస్తుందనీ, అండగా నిలుస్తుందన్న విశ్వాసం వారికి కలుగుతుందన్నారు. కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేసే అంశంపై మంత్రివర్గ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులు వారి రక్తాన్ని చమటగా మార్చి పిల్లలకు ఆస్తులు, విద్యను అందిస్తే, వయసు మీద పడినప్పుడు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వమే ఒక కుటుంబ పెద్దగా మారి ప్రణామ్ పేరుతో డేకేర్ సెంటర్లను ప్రారంభిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు ఎవరైనా తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, దానిపై ఫిర్యాదు అందితే ఉద్యోగస్తుల జీతాల్లోంచి 10 నుంచి 15 శాతం మేరకు కోత విధించి ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా చట్టంలో మార్పు తేవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పేదలకు వంద శాతం వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సమగ్రమైన హెల్త్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు. తెలంగాణ సమాజం సామాజిక న్యాయం, సమాన అవకాశాలను కోరుకుంటోందన్న సీఎం.. అందులో భాగంగానే వందేళ్లుగా జరగని కుల గణనను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను పూర్తి చేసినట్లు వివరించారు. దేశంలో 2026 లో చేపడుతున్న జనాభా లెక్కల్లో తెలంగాణ మాడల్‌ను ప్రమాణికంగా తీసుకుని కులగణన చేపడుతోందని చెబుతూ ఆ విషయాన్ని తెలంగాణ గర్వంగా చెప్పుకోగలదని వివరించారు. రెండేళ్లలో సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని చెప్పనని సీఎం అన్నారు. కానీ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందన్నారు.ఇంకా చేయాల్సింది చాలా ఉందని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, పేద ప్రజలకు అండగా నిలిచే తొలి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే తన సంకల్పం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు ముఖ్యమంత్రి రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే త్రిచక్ర వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్లు, ల్యాప్‌టాప్‌లు, వినికిడి యంత్రాలు, మొబైల్ ఫోన్లు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు.

# త్వరగా ఐ. రెసిడెన్షియల్ స్కూళ్లు

మొదటి పేజీ తరువాయి..

టులోకి రావాలని ఆదేశించారు. స్థానికంగా భూమి ఇతర సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే లేదా సిసిఎల్ఏ, చీఫ్ సెక్రటరీ తో కలెక్టర్లు మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. బిల్డింగ్స్ నిర్మాణంలో ఎప్పటికప్పుడు క్వాలిటీ చెక్ కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నిర్మాణం జరిగే ప్రాంతానికే క్వాలిటీ చెక్ బృందం వెళ్లాలని ఆదేశించారు. పనుల ప్రగతిపై వారానికి ఒకసారి చీఫ్ సెక్రటరీ కలెక్టర్ల నుంచి నివేదిక తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# వందే భారత్ స్లీపర్ ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి..



అలాగే, ఆర్‌ఏసీకి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే (60 రోజుల ముందు నుంచి) అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. డిజిటల్ రూపంలోనే టికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా టికెట్లను క్యాన్సిల్ చేసినప్పుడు 24 గంటల్లో రిఫండ్ చేస్తారు.

# అమెరికాతో వాణిజ్య చర్చలు నేడే

మొదటి పేజీ తరువాయి..

కార్యాలయంలో దక్షిణాసియా, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా కూడా ఉన్న గోర్, వచ్చే ఏడాది నాటికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశాన్ని సందర్శించే అవకాశం ఉందని కూడా తెలిపారు.

అమెరికాకు భారతదేశం అంత ముఖ్యమైన దేశం మరొకటి లేదని గోర్ అన్నారు. ట్రంప్ రెండవసారి పదవి చేపట్టిన కాలంలో రెండు దేశాల మధ్య చిక్కుపడిన సంబంధాలపై ఎక్కువ దృష్టిపెట్టకుండా, ప్రధానమంత్రి మోడీతో ట్రంప్ స్నేహం నిజమైనదని, భారత్ అమెరికా సంబంధాలు అత్యున్నత స్థాయిలో ముడిపడ్డాయని గోర్ అన్నారు.

అదనంగా మాట్లాడుతూ, "నిజమైన స్నేహితులు విభేదించవచ్చు, కానీ వారు ఎప్పుడూ తమ విభేదాలను పరిష్కరించుకుంటారు. ఇది న్యాయమైన వాణిజ్యమని, ఈ ఏడాది, పరస్పర గౌరవం, భాగస్వామ్య భద్రతతో వ్యవహరించే కాలం అని తమ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన వ్యాఖ్యలను ఆయన పట్టి చూపారు.

ట్రంప్ రెండవసారి పదవి చేపట్టిన కాలంలో, కాశ్మీర్ వివాదం నుండి ఆపరేషన్ సిందూర్ వరకు వివిధ అంశాలపై ఆయన భారతదేశానికి వ్యతిరేకమైన వైఖరులను తీసుకోవడంతో, భారతదేశంఅమెరికా సంబంధాలు ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటి నుండి అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. అంతేకాదు, ఆయన ప్రపంచంలోనే అత్యధికమైన 50శాతం సుంకాలను విధించడమే కాక, రష్యా యుద్ధ యంత్రాంగాన్ని పెంచిపోషిస్తోందంటూ, కేవలం భారత్‌పై మాత్రమే నిందలు వేశారు. ఒకవైపు భారత్‌తో సంబంధాలు క్షీణించగా, పాకిస్తాన్‌తో తన సంబంధాలను ఆయన బలోపేతం చేసుకున్నాడు.

అయితే, గోర్ ఈ ఉద్రిక్తతలను తగ్గించి చూపే ప్రయత్నం చేస్తూ, వాణిజ్యం ముఖ్యమైనదే అయినప్పటికీ, భద్రత, ఉగ్రవాద నిరోధం వంటి కీలక రంగాలలో కూడా తాము సన్నిహితంగా కలిసి పనిచేయడం కొనసాగిస్తామని అన్నారు.

భారతదేశంఅమెరికా సంబంధాల గురించి విస్తృతంగా మాట్లాడుతూ, గోర్ , ఈ అద్భుతమైన దేశానికి నేను ప్రగాఢమైన గౌరవంతో, మన రెండు గొప్ప దేశాల మధ్య భాగస్వామ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలనే స్పష్టమైన లక్ష్యంతో వచ్చాను.

రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని నూతన ఎత్తులకు తీసుకువెళ్లడం కోసమే తన నియామకం జరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. ఇది ప్రపంచంలోనే పురాతన ప్రజాస్వామ్యానికి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి సంగమ స్థానం అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఆయనతో నేను చివరిసారిగా విందులో పాల్గొన్నప్పుడు, అధ్యక్షుడు ట్రంప్ తన గత భారతదేశ పర్యటన గురించి, భారతదేశ గొప్ప ప్రధానమంత్రితో తనకున్న గొప్ప స్నేహం గురించి గుర్తు చేసుకున్నారు అన్నారు. అధ్యక్షుడు త్వరలోనే, బహుశా వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో పర్యటనకు వస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షుడు ట్రంప్‌కు తెల్లవారుజామున 2 గంటలకు ఫోన్ చేసే అలవాటు ఉంది, న్యూఢిల్లీతో సమయ వ్యత్యాసం దృష్ట్యా, అది తగిన సమయం కావచ్చు అని ఆయన అన్నారు.

భారతదేశంతో వ్యూహాత్మక సంబంధ ప్రాముఖ్యతను నొక్కి చెప్తూ, తాను ఒక ప్రతిష్టాత్మక ఎజెండాను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు.




Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.